మంగళవారం
31•12•2019
కరీంనగర్
• వెల. రూ. 6.50
• సంపుటి 9 • సంచిక 186

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

• పేజీలు : 14 + 16

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD




## కేసీఆర్ జలకేతనం



# కలగన్న తెలంగాణ ఇదే

## ఇప్పుడు కండ్లముందు కనిపిస్తున్నది

### ఈరోజు హృదయపూర్వక సంతోషం కలిగింది

### గొప్ప సాఫల్యత సాధించిన భావనకు లోనయ్యా

**సముద్రాన్ని తలపించేలా ఎస్సారార్**

**తిలకించి, పులకించిన ముఖ్యమంత్రి కేసీఆర్**

**గంగమ్మకు సీఎం జలహారతి.. పూజలు**

- కాళేశ్వరం పూర్తయితే సజీవంగా మానేరు నది
- ఎస్సారెస్పీతో సంబంధం లేకుండా రెండు పంటలకు నీళ్లు
- సిరిసిల్ల ప్రాంతం మరో పాపికొండలు కాబోతున్నది
- మానేరుపై 29, మూలవాగుపై 10 చెక్‌డ్యామ్‌లు కడుతాం
- 1,230 కోట్లతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి పాలనా అనుమతులు
- కరీంనగర్ జిల్లాకు కరువు పీడ తొలిగిపోయింది
- కాంగ్రెస్, బీజేపీ నాయకులకు భౌగోళిక పరిస్థితులపై అవగాహన లేదు.. సాంకేతిక పరిజ్ఞానం సున్న
- తీగలగుట్టపల్లి వద్ద మీడియాతో సీఎం కేసీఆర్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

తాను కలలుగన్న తెలంగాణ ఇప్పుడు కండ్లముందు కనిపిస్తున్నదని, హృదయపూర్వక సంతోషం కలిగిందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు చెప్పారు. మిడ్ మానేరు ప్రాజెక్టుపై నిలబడి పూజచేస్తున్నప్పుడు గొప్ప సాఫల్యత సాధించిన భావనకు గురయ్యానన్నారు. సోమవారం శ్రీరాజరాజేశ్వర (మధ్య మానేరు) జలాశయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సతీసమేతంగా సందర్శించారు. ముందుగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి వద్ద మానేరుపై నిర్మించిన బ్రిడ్జిపై కొద్దిసేపు ఆగారు. సముద్రాన్ని తలపిస్తున్నట్టు ఉన్న ఎస్సారార్ బ్యాక్‌వాటర్‌ను చూసి భావోద్వేగానికి గురయ్యారు. శభాష్‌పల్లి వంతెనపై తన కాన్వాయ్‌ని నిలిపిన సమయంలో ప్రాజెక్టు నీళ్లను తనివితీరా చూశారు. బ్రిడ్జికి ఇరువైపులా కనుచూపు మేర నీరు కనిపించడంతో ఉప్పొంగిపోయారు. ఈ సమయంలో తన వద్దకు వచ్చిన ఎమ్మెల్యేలనుద్దేశించి.. 'నేను కలలుగన్న తెలంగాణ కండ్లముందు కనిపిస్తున్నది' అంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వేములవాడకు వెళ్లి రాజరాజేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అక్కడినుంచి మిడ్‌మానేరు డ్యామ్ వద్దకు చేరుకుని కాళేశ్వరం జలాలకు పూజలుచేశారు. రిజర్వాయర్ నీటిలో పూలు వదిలి, హారతి ఇచ్చారు. అనంతరం తీగలగుట్టపల్లికి చేరుకుని మంత్రులు ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం జలాలతో 365 రోజులూ మానేరు నది సజీవంగా ఉంటుందని, ఎస్సారెస్పీతో సంబంధం లేకుండానే ఇక్కడ రెండుపంటలు పండుతాయని చెప్పారు. కరీంనగర్‌కు కరువు పీడ తొలిగిపోయిందన్నారు. జిల్లాలో మానేరుపై 29, మూలవాగుపై 10 చెక్‌డ్యామ్‌లు నిర్మించడానికి రూ.530 కోట్లు మంజూరుచేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడిన ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

**కండ్లముందు 110 టీఎంసీలు**

సిరిసిల్ల మరో పాపికొండలను మించినది కాబోతున్నది. అద్భుత పర్యాటకప్రాంతంగా తీర్చిదిద్దుతాం. మిడ్‌మానేరు విజయవంతంగా పూర్తయిన సందర్భంలో సుమారు 50, 60 టీఎంసీలు కాళేశ్వరం కింద ఎస్సారెస్పీతో సంబంధం లేకుండా ఎత్తిపోసుకున్నం. ఫలితంగా ఎంఎండీ, ఎల్ఎండీ ఫుల్‌గా ఉన్నాయి. దీని ద్వారా ఎస్సారెస్పీతో సంబంధం లేకుండా దిగువన కొత్త ఆయకట్టు, గౌరవెల్లి ఆయకట్టు కలుపుకొని రెండు పంటలు పండుతాయి. ఈ రెండు

మిగతా 2వ పేజీలో



సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా మానేరు వంతెన పైనుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయంలో గోదావరి జలాలకు హారతినిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో ఎంపీ సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### కమిట్‌మెంట్ ఉన్నది మాకే

**ఈ జిల్లాలో** పొడవైన మానేరు నది ఉన్నది. అప్పర్‌మానేరు నుంచే లెక్క తీసుకుంటే అప్పర్‌మానేరు, మిడ్‌మానేరు, లోయర్‌మానేరు నుంచి మంథని వద్ద గోదావరిలో కలిసేవరకు 181 కిలోమీటర్లు ఈ నది ఉన్నది. గతంలో ఎవ్వరూ పట్టించుకోలేదు. ఈటల రాజేందర్ లాస్టటర్మ్‌లో నాతో మాట్లాడి మూడు చెక్‌డ్యామ్‌లు కూడా కట్టారు. అంతకుమించి ఎవ్వరూ పట్టించుకోలేదు. ఇది రాష్ట్రంలో పొటెన్షియల్ జిల్లా. అద్భుతమైన పరిస్థితి ఈ జిల్లాలో రావాలి. అవకాశం ఎక్కువ. బాధ్యత లేనోడు.. తెలిసినోడు, తెలియనోడు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతుంటరు. కానీ రాష్ట్రంపై ఏ పార్టీకీ లేనంత కమిట్‌మెంట్ మాకు ఉన్నది. మేం ఉద్యమకారులం. కష్టపడ్డం.. రాష్ట్రాన్ని సాధించినం. ఎక్కడా ఎవడూ దిక్కులేనినాడు మేం జెండాలేపి, కొట్లాడి రాష్ట్రాన్ని తెచ్చినం. కాబట్టి మాకు కమిట్‌మెంట్ ఎక్కువ ఉంటది.

### తెలంగాణ ఏ ఇంచు అయినా మాదే

తెలంగాణను ఎక్స్‌రేలాగా ప్రతి ఇంచును పరిశీలిస్తాం. అంత అవగాహనతో పోతాం. మాకో కమిట్‌మెంట్ ఉంది. పనులుచేసే దగ్గర కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నడా.. టీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నాడా.. అని చూడలేదు. తెలంగాణ ఏ ఇంచు అయినా మాదే. రాజకీయ వివక్షలేకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఊరుకు నీళ్లు ఇస్తున్నాం. మిషన్ కాకతీయ ద్వారా ప్రతి చెరువు పనులు చేపట్టాం. చెక్‌డ్యాంలు కూడా నియోజకవర్గాలు అనే తేడా లేకుండా మంజూరుచేశాం.

- ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

### ఎస్సారార్ జలాశయం.. రాష్ట్రానికి నీటి ఖజానా

చిత్రమాలిక
టాబ్లాయిడ్ సెంటర్‌స్ప్రెడ్‌లో



**రక్షణదళాల అధిపతిగా**

## బిపిన్ రావత్

తొలిసారిగా ఆర్మీ చీఫ్‌కు దేశ అత్యున్నత సైనిక హోదా

ఖరారుచేసిన కేంద్ర ప్రభుత్వం

నేడు సైన్యాధిపతిగా పదవీ విరమణ

5

## నేవీలో సోషల్ మీడియాపై నిషేధం

వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వాడొద్దంటూ ఆదేశాలు

నౌకాదళ స్థావరాలు, నౌకలు, డాక్‌యార్డుల్లో స్మార్ట్‌ఫోన్లపైనా ఆంక్షలు

ఇటీవల గూఢచర్యం ఆరోపణలపై ఏడుగురు నావికులు అరెస్టయిన నేపథ్యంలో కీలక నిర్ణయం

5

## పాన్-ఆధార్ లింక్ గడువు పెంపు

2020 మార్చి 31 వరకు..

| చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.) | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 92.00 | రిటైల్ లైవ్ | 114.00 |
| డ్రెస్డ్ | 165.00 | స్కిన్‌లెస్ | 188.00 |

| గుడ్ల ధరలు (వందకు) (రూ.) | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 460.00 | రంగారెడ్డి | 460.00 |
| మెదక్ | 460.00 | కరీంనగర్ | 463.00 |
| వరంగల్ | 463.00 | డజన్ ధర | 69.00 |

# గులాబీ సమరోత్సాహం

### మున్సిపల్ ఎన్నికల్లో ఊపుమీదున్న టీఆర్ఎస్ ▪ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సన్నాహక సమావేశాలు

**దేశంలో** ఎక్కడా లేనివిధంగా వందల సంఖ్యలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాం. 55 ఏండ్లలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా సంక్షేమపథకాలను అమలు చేస్తున్నందుకు రాష్ట్రంలోని 120 మున్సిపాలిటీల ప్రజలంతా టీఆర్ఎస్‌వైపే ఉన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్రస్థాయిలో అన్ని పంచాయతీలు, జిల్లా పరిషత్ ఎన్నికల్లో సంపూర్ణ విజయాన్ని సాధించాం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా 120 మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగురడం ఖాయం. సంక్షేమపథకాల అమలు, అభివృద్ధిలోనూ మనమే టాప్‌లో ఉన్నాం. ఓట్లడిగే హక్కు మనకే ఉన్నది.

- సిరిసిల్ల టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

ఎన్నికలేవైనా విజయాలను చిరునామాగా మార్చుకున్న టీఆర్ఎస్ మరోసారి ఉత్సాహంగా బరిలోకి దిగుతున్నది. వారం రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 120 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవనున్న నేపథ్యంలో పార్టీ అగ్రనాయకత్వం రంగంలోకి దిగింది. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకోవడం కోసం పార్టీ శ్రేణులను సిద్ధం చేసేందుకు సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నది. ఒక్క స్థానం కూడా కోల్పోకుండా పక్కాగా ప్రణాళిక రచిస్తున్నది. ఇందుకోసం మున్సిపాలిటీలవారీగా కార్యకర్తలతో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రులు, అగ్ర నేతలు సమావేశమవుతున్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణ కార్యకర్తల సమావేశానికి మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై గులాబీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రతివర్గానికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేరువయ్యాయని, ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వానికి మద్దతు తెలుపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రతి ఓటరును కలిసి కారు గుర్తుకే ఎందుకు ఓటు వేయాలో వివరించాలని సూచించారు. గోదారి జలాలతో తెలంగాణ కోటి ఎకరాల

మిగతా 6వ పేజీలో

## చట్టప్రకారమే షెడ్యూల్



- రాష్ట్రప్రభుత్వ అనుమతితోనే మున్సిపోల్స్ షెడ్యూల్ విడుదల
- కొత్తచట్టం ప్రకారం కొత్తపద్ధతి ప్రారంభించాం
- రిజర్వేషన్లు, ఓటర్ల జాబితాపై ఆందోళన అవసరం లేదు
- టీపోల్ నుంచి నామినేషన్లు తీసుకుని ఆన్‌లైన్‌లో ఫైల్‌చేయొచ్చు
- ఒరిజినల్ పత్రాలు మాత్రం ఆర్వోకు ఇవ్వాల్సిందే: రాష్ట్ర ఎన్నికలసంఘం కమిషనర్ నాగిరెడ్డి

3

### రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్లు

**జనవరి 5న ప్రకటన**

**మున్సిపాలిటీలు,** కార్పొరేషన్ల ఎన్నికలకు రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారుచేసి జనవరి 5న ప్రకటిస్తామని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ టీకే శ్రీదేవి ప్రకటించారు. 2011 జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీలకు.. 2019 ఓటరు జాబితా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు ఉంటాయన్నారు. మహిళలకు 50శాతం లాటరీ ద్వారా కేటాయిస్తామని చెప్పారు.

### మున్సిపల్ ఓటర్లు 53.37 లక్షలు

ఓటరు జాబితా ముసాయిదా విడుదల

పురుషులు 26,72.021, మహిళలు 26,64,885

3

## సుస్థిర అభివృద్ధిలో తెలంగాణ సత్తా




- గత ఏడాదితో పోలిస్తే ఆరుస్థానాలు పైకి
- 65కు పైగా పాయింట్లతో ఎగబాకిన రాష్ట్రం
- అగ్రభాగాన కేరళ.. అధమస్థానంలో బీహార్

**ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ:**

సుస్థిర అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకతను మరోసారి నిలబెట్టుకున్నది. అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో ఏకంగా ఆరు స్థానాలు ఎగబాకింది. గత ఏడాది తొమ్మిదో స్థానంలో ఉండగా, ఈ ఏడాది మూడో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో గుజరాత్ వంటి రాష్ట్రాలను వెనక్కినెట్టింది. 'సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్'(సుస్థిర అభివృద్ధి,లక్ష్యాలు) పై నిర్వహించిన సర్వే ఫలితాలను సోమవారం ఢిల్లీలో నీతిఆయోగ్ విడుదల చేసింది. గత ఏడాది నిర్వహించిన నీతిఆయోగ్ ఎస్డీజీ సర్వేలో 61 మార్కులతో తొమ్మిదోస్థానంలో ఉన్న తెలంగాణ ఈ సారి 65కుపైగా మార్కులు సాధించి టాప్-3లో నిలిచింది. నీతిఆయోగ్ 2019 ఏడాదికి నిర్వహించిన ఎస్డీజీ ఇండెక్స్‌లో పలురాష్ట్రాలు అగ్రస్థానంలో నిలిచాయి. 2030 నాటికి యునైటెడ్ నేషన్స్ ఎస్డీజీ లక్ష్యాలను సాధించడానికి దేశం అంకితభావంతో పనిచేస్తున్నదని నీతిఆయోగ్ సీఈవో అమితాబ్‌కాంత్ వెల్లడించారు. ఆరోగ్యరంగంలో దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన ఫలితాలను సాధించాయని నీతి ఆయోగ్ వైస్‌చైర్మన్ రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు.

**కేరళ, హిమాచల్ ర్యాంకులు తారుమారు**

యునైటెడ్ నేషన్స్-2030 లక్ష్యాలకు అనుగుణంగా నీతిఆయోగ్ గత ఏడాది నుంచి 'సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్'(ఎస్డీజీ) ఇండెక్స్ సర్వే నిర్వహిస్తున్నది. ప్రధానంగా రక్షిత

మిగతా 6వ పేజీలో

## మన పూర్ణ మరో ఘనత



- విజయవంతంగా అంటార్కిటికాలోని విన్సన్ మసిఫ్ పర్వతం అధిరోహణ
- ఇప్పటికే ఆరుఖండాల్లో ఆరు ఎత్తయిన పర్వతాలు ఎక్కిన పూర్ణ
- సీఎం కేసీఆర్ ప్రోత్సాహం వల్లే ఈ విజయాలని వ్యాఖ్య

3



### నేడు అర్ధరాత్రి వరకు మెట్రో సేవలు

అందుబాటులో ఎంఎంటీఎస్ రైళ్లు కూడా

న్యూ ఇయర్ వేడుకలకు ప్రయాణ సౌకర్యాలు

6



### నేడు సీఎస్ పదవీ విరమణ

బీఆర్కే భవన్‌లో వీడ్కోలు సమావేశం

23 నెలలు బాధ్యతలు నిర్వర్తించిన జోషి

3



సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా మానేరు వంతెనపై నుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయంలో గోదావరి జలాలకు హారతినిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, శోభ దంపతులు. చిత్రంలో వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ తదితరులు కూడా ఉన్నారు.



మానేరు వంతెనపై నుంచి ఎస్సారార్ జలాశయంలో గోదావరి జలాలపై పూలు చల్లుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో సీఎం కేసీఆర్ దంపతులు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ కూడా ఉన్నారు.



వేములవాడ రాజన్న ఆలయంలో పూజలు చేస్తున్న సీఎం కేసీఆర్ దంపతులు. చిత్రంలో మంత్రి కేటీఆర్ సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు, కుమార్తె అలేఖ్య, మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులు ఉన్నారు.



# కలగన్న తెలంగాణ ఇదే



వేములవాడ రాజన్న ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకుంటున్న సీఎం కేసీఆర్. చిత్రంలో దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



గేట్ల వద్ద నిల్చుని శ్రీరాజరాజేశ్వర జలాశయం పరిసరాలను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు దంపతులు. చిత్రంలో రాజ్యసభసభ్యుడు సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి...

డ్యాంలలో 50 టీఎంసీలు, కాళేశ్వరం బరాజ్‌లలో 60 టీఎంసీలు కలుపుకొని.. 110 టీఎంసీల నీళ్లు ఉంటయి. వినియోగించలేని, డెడ్‌స్టోరేజీ కింద 20 టీఎంసీలు మినహాయించినా 90 టీఎంసీలు వాడుకోవచ్చు. అదనంగా 12 నెలలు ప్రాణహిత, గోదావరిలో డిసెంబర్‌లో 17 టీఎంసీలు, జనవరిలో 10 టీఎంసీలు వస్తాయి.

## శాశ్వతంగా కరువు పీడ తొలిగింది

ఈ ప్రాంతానికిశా శ్వతంగా కరువు పీడ తొలిగిపోయింది. వర్షంచుక్క పడకున్నా రైతాంగం మొగులుకు మొఖం చూడకుండా నిశ్చింతగా.. అద్భుతంగా రెండుపంటలు పండించుకునే అవకాశం లభించింది. ఈ విషయాన్ని 2001 ఏప్రిల్‌లో కరీంనగర్ ఎస్సార్ కాలేజీలో జరిగిన తొలి సింహగర్జన సభలోనే చెప్పాను. వరంగల్, కరీంనగర్, కొంతమేర నిజామాబాద్, దిగువన ఖమ్మం జిల్లాల్లో పెద్ద కరువు ఉంటది. గోదావరి ఒరుసుకొని పారే జిల్లాల్లో కరువు ఉండటం అహేతుకం. కాళేశ్వరం జలాల మొదటి లబ్ధిదారులుగా ఈ జిల్లాలు ఉంటయి. సస్యశామలం అవుతయి. తెలంగాణ సాకారమైతే గోదావరి డెల్టాల కంటే అద్భుతంగా ఈ జిల్లాలు ఉంటాయని ఆ రోజు చెప్పిన.

## 1230 చెక్‌డ్యాంలకు అనుమతులు

రాష్ట్రాన్ని అనేక విషయాల్లో, ప్రత్యేకంగా సాగునీటిరంగం విషయంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎక్స్‌రే కండ్లతో చూసింది. చాలా జిల్లాల్లో ఆ జిల్లాల సోకాల్డ్ సీనియర్ నాయకులకు, గొప్పోళ్లమని డంబాలు కొట్టే నాయకులకు తెలియదు. రాష్ట్రవ్యాప్తంగా ఉండే వాగులు, వంకలు, ఉపనదులపై 1230 చెక్‌డ్యామ్‌లు నిర్మించడానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఇందులో సింహభాగం కరీంనగర్ జిల్లాకే వచ్చినయి. రెండేండ్లలో చెక్‌డ్యామ్‌లు నిర్మించాలనే టైమ్‌బౌండ్ కార్యక్రమం ఇది.

## నాలుగు జీవధారలతో పాలుగారే జిల్లా

కరీంనగర్ జిల్లాకు నీళ్లు వచ్చినయి. నీళ్లు చూసిన తర్వాత చిన్ననీటిపారుదల సీఈని పిలిచి సమీక్షించాను. అర్జంటుగా రెండు వాగులపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి టెండర్లు పిలువమని చెప్పాను. మానేరుపై 29, మూలవాగుపై 10 చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలుస్తారు. జూన్‌లో ఈ చెక్‌డ్యామ్‌లు నిండాలి. గోదావరి సజీవంగా ఉంటది.. కాకతీయ కాల్వ తొమ్మిదినెలలు సజీవంగా ఉంటది.. వరదకాల్వ కూడ సజీవంగా ఉంటది. మానేరువాగు కూడా సజీవ జలధార అయితది. ఈ నాలుగు జీవధారలతోని పాత కరీంనగర్ జిల్లా అద్భుతమైన, పాలుగారే జిల్లా లాగ ఉంటది. దానిని వచ్చే జూన్ తర్వాత చూడబోతున్నం. లోయర్‌మానేరు మధ్యమధ్యలో ఖాళీ అయి, నిండుతుంది. మిడ్‌మానేరు ఎప్పుడూ అలానే ఉంటుంది. దీనికి మూడో టీఎంసీ కూడ వస్తుంది. ఇది పూర్తయితే మిడ్‌మానేరు ఒక నీటి ఖజానాలాగ ఉంటది. మిడ్‌మానేరు నీళ్లు వస్తా ఉంటయి, పోతా ఉంటయి కానీ ఖాళీచేయం. ఎక్కడ ఎమర్జన్సీ ఉన్నా ఈ నీటిని సరఫరాచేస్తరు. ఎస్సారెస్పీ, ఎల్‌ఎండీ, సిద్దిపేటలో ఐదు టీఎంసీలు తక్కువ పడ్డా ఇక్కడి నుంచే వాడుకుంటాం. అన్ని రకాల సందర్భాల్లో తాగునీటికి, సాగునీటికి గొప్పగా అదుకుంటది. ఎల్లంపల్లి ప్రాజెక్టు అనేకవాటికి నీటిని సరఫరా చేస్తుంటది. ఇక్కడినుంచి 75 టీఎంసీల కేటాయింపులు ఉన్నయి. ఇప్పుడున్న ఎన్టీపీసీ ప్రాజెక్టులే కాకుండా మరో నాలుగువేల మెగావాట్ల ఎన్టీపీసీ ప్రాజెక్టులు వస్తున్నయి. వాటికి ఇంకా ఎక్కువ నీళ్లు అవసరం. రామగుండంల ఎఫ్‌సీఐకి ఇంకా ఎక్కువ నీళ్లు అవసరం. ఎల్లంపల్లి నుంచే హైదరాబాద్‌కు ఏటా పది టీఎంసీలు సరఫరాచేస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు మిషన్ భగీరథ కింద నీళ్లు ఎల్లంపల్లి నుంచే ఇస్తున్నం. ఎల్లంపల్లి నుంచి మూడో టీఎంసీ తరలింపు పనులు మార్చి, ఏప్రిల్‌కల్లా అయిపోతయి. ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, మల్లన్నసాగర్ చాలా కీలకపాత్ర పోషించబోతున్నయి.

## 75-80 లక్షల ఎకరాల పంట..

కాళేశ్వరం ప్రాజెక్టు కింద రెండు పంటలు కలిపి 75-80 లక్షల ఎకరాలు పండుతాయి. భూగర్భ జలాల పెరుగదలతో మరో 15-20 లక్షల ఎకరాలు పండుతాయి. తెలంగాణ రైతాంగం రూ.40 వేల కోట్లు వెచ్చించి బోర్లు వేశారు. దేశంలో ఎక్కడాలేనంత స్థాయిలో 24 లక్షల అధికారిక పంప్‌సెట్లు, మరో రెండు మూడు లక్షల అనధికారిక పంపుసెట్లు ఇక్కడ ఉంటాయి.

### జీవితంలో గొప్ప సాఫల్యం..

ఈరోజు నాకు హృదయపూర్వక సంతోషం కలిగింది. మిడ్‌మానేరు ప్రాజెక్టుపై నిలబడి పూజచేస్తున్నప్పుడు చాలా ఆనందమేసింది. జీవితంలో గొప్ప సఫలత్వం సాధించిన భావన కలిగింది. ఇంత పెద్ద గోదావరి.. సూమారు 46 మంచి వాగులు ఉండి కూడా ఈ జిల్లా కరువు కాటకాలకు నిలయమైంది. దుబాయి, బొంబాయికి ప్రజలు వలస పోయారు. 700 నుంచి 900 అడుగులకు బోర్లువేసే పరిస్థితి. కరంట్ కోతలు నిత్యకృత్యం. కరంట్ బాధ తాళలేక జమ్మికుంటలో భిక్షపతి అనే పిల్లోడు చనిపోయిండు. సిరిసిల్లలో చేనేత కార్మికులు చనిపోయిండ్రు. 'చావులు పురిష్కారం కాదు.. చావకండి' అని అప్పటి జిల్లా కలెక్టర్ గోడలపై రాయించారు. వాటిని ఒకరోజు చూసి.. 60, 70 ఏండ్ల స్వాతంత్య్రం తర్వాత ఈ నినాదాలనా మనం చూసేదని కండ్ల నీళ్లు తీసుకుంట పోయినం.

## పాపికొండలను తలదన్నేలా సిరిసిల్ల కొండలు

కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే లండన్ నగరంలో థేమ్స్ నది ఎలా సజీవంగా ఉంటదో మానేరు కూడా అలానే ఉంటది. గతంలో నేను వచ్చినప్పుడు 'లండన్ నగరంలా మారుస్తా' అంటే కొందరు ఏదేదో మాట్లాడారు. వాళ్లకు అర్థంలేదు, తాత్పర్యంలేదు. కాళేశ్వరం పూర్తయితే అద్భుతంగా ఉంటదని చెప్పిన. జూన్ తర్వాత అద్భుతం కనపడుతది. ఆ సన్నాసులకు కూడా కనపడుతది. కరీంనగర్, సిరిసిల్ల పట్టణాలు అద్భుత పర్యాటక ప్రాంతాలుగా తయారవుతయి. వేములవాడ పుణ్యక్షేత్రం, సిరిసిల్ల కొండలు, మిడ్‌మానేరు అందాలు.. వీటన్నింటినీ పర్యాటకశాఖకు అప్పగిస్తం. పాపికొండల నడుమ గోదావరి ఏ విధంగా కనపడుతదో సిరిసిల్ల దగ్గర ఆ విధంగా కనపడుతది. తేమశాతం పెరిగితే సిరిసిల్లకొండలు పాపికొండలను తలదన్నే కొండలవుతాయి. చాలా గొప్పగా ఉంది. నేను కండ్లారా చూశాను. చూడాలనే ఆ మార్గంగుండా వచ్చిన. కేసీఆర్‌గా ఏ తెలంగాణను కలగన్నానో ఆ తెలంగాణ కనపడుతున్నది. రెండేండ్లుపోతే పచ్చదనం పరిఢవిల్లుతది.

## కరీంనగర్ జిల్లాలో 46 వాగులు

కరీంనగర్ జిల్లాలో 46 వాగులు ఉన్నయి. చొప్పదండి నియోజకవర్గంలో మోతేవాగు, సజ్జలవాగు, ధర్మపురిలో పెద్దవాగు, కోనేటివాగు, ఎల్లమ్మగడ్డవాగు, చిలుకవాగు, మానేరువాగు, కాల్వలవాగు, హుజురాబాద్ నియోజకవర్గంలో శంభునిపల్లివాగు, శనిగరంవాగు, పెద్దవాగు, అనంతారంవాగు, జగిత్యాలలో పెద్దవాగు, సద్దెలవాగు, కరీంనగర్ నియోజకవర్గంలో ఇరుకుళ్లవాగు, నగునూరువాగు, పెద్దపల్లిలో మానేరువాగు, కోరుట్లలో కేశవపట్నం వాగు, బిక్కవాగు ఉన్నయి. మానకొండూరులో మానేరువాగు, మోడి తుమ్మెదవాగు, పిల్లగుండ్లవాగు, పిల్లివాగు, పెద్దవాగు అక్కడ ఉన్నయి. మంథనిలో ఆరేవాగు, బొక్కలవాగు, బొగ్గులవాగు ఉన్నయి. పెద్దపల్లిలో హుస్సేన్‌మియావాగు, నక్కలవాగు ఉన్నయి. రామగుండంలో లోతువాగు ఉన్నది. సిరిసిల్లలో మానేరువాగు, మూలవాగు, చిట్టివాగులున్నయి. వేములవాడలో కోరుట్లవాగు, నక్కవాగులున్నయి. పిచ్చి మాటలు, చిల్లర మాటలు మాట్లాడేవారికి ఈ వాగులు ఉన్నట్లు కూడా తెలియదు.

## సీపేజ్ ఉంటేనే డ్యాం సేఫ్

కాంగ్రెస్, బీజేపీ నాయకులకు భౌగోళిక పరిస్థితులపై అవగాహన లేదు. సాంకేతిక పరిజ్ఞానం సున్న. విషయపరిజ్ఞానం అంతకన్న తెలువదు. తెలిసి పరిజ్ఞానంతో మాట్లాడినా సంతోషపడవచ్చు. కానీ వారికి తెలుసుకుందామనే ఆలోచనలేదు. మిడ్‌మానేరు నింపుతున్నం. దానికో పద్ధతి, ప్రొటోకాల్ ఉంటయి. మిడ్‌మానేరులో మొదట మూడు టీఎంసీలు తెచ్చి ఎనిమిది నెలలు పరిశీలించాం. ఆ తర్వాత ఐదే టీఎంసీలు తెచ్చినం. వీటిని దాదాపు సంవత్సరం అపినం. ఆ తర్వాత 15 టీఎంసీల లెవల్‌కు తీసుకపోయినం. ఒక దగ్గర కొద్దిగా ఎక్కువ సీపేజ్ వచ్చింది. నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ, ఎల్‌ఎండీ దగ్గర కూడా సీపేజ్ ఉంటది. సీపేజ్ ఉంటేనే డ్యాం సేఫ్‌గా ఉంటది. అది వీళ్లకు (కాంగ్రెస్, బీజేపీ నాయకులు) తెలువదు. సింగూరు దగ్గర సీపేజీయే లేదు. అక్కడ ప్రెజర్ ఈజ్ ఆఫ్ వాల్స్ అని మనమే బోర్లువేశాం. ప్రతి డ్యాం కట్ట కింద సీపేజ్ కెనాల్ కనపడుతది. అదికూడా తెలియకుండా.. ఏదో తప్పు జరిగినట్లు, కొంపలు అంటుకున్నట్లు మాట్లాడుతున్నారు. పిటీ ఏందంటే.. అరిచినవాళ్లు కాంగ్రెస్‌వాళ్లు. అది కట్టింది కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యే. జైళ్ల వెయ్యాలంటే కాంగ్రెసాయననే వెయ్యాలి. ఆ సోయి కూడా వారికిలేదు. డ్యాం, బరాజ్, రిజర్వాయర్ల మీద లోడ్ వేసినప్పుడు వైబ్రేషన్స్, ప్రత్యేక సౌండ్స్ వస్తయి. వాటన్నంటినీ మెజర్ చేస్తరు. ఉండాల్సినదానికంటే ఎక్కువ ఉన్నదంటే సరిచేస్తరు. అన్ని ప్రాజెక్టుల్లో ఇవి సహజమే. ప్రాజెక్టులపై ఎన్ని కేసులు వెయ్యాల్నో అన్ని కేసులు వేశారు. ఇంకా వేస్తునే ఉన్నరు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రతిరోజు కేసు వేస్తూనే ఉన్నరు. ఇది బాధ కలిగిస్తుంది. ఈ చిల్లర రాజకీయాలు, ఆటంకాలు సృష్టించినా చిత్తశుద్ధితో మా ప్రయత్నం మేము చేసుకుంటా పోయినం. నీటిపారుదలరంగంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా.. ఎవరు ఏమిచేసినా పురోగమిస్తూనే ఉంటం. రూ.1230 కోట్లతో 46 వాగుల మీద 210 చెక్ డ్యాంలు నిర్మిస్తం.

## నీటిపారుదలశాఖ అధికారులతో జిల్లా ఎమ్మెల్యేల సమావేశం

పెద్దపల్లి నియోజకవర్గం అంతా టెయిల్‌ఎండ్ వరకు నీళ్లు పొయ్యేటట్లు చేసినం. కాల్వశ్రీరాంపూర్‌కు, ఓదెలకు నీళ్లు రావట్లేదని నాకు చెప్పుతుండేది. ఇప్పుడు ఆ ప్రాంతాలన్నిటికీ నీళ్లుపోతున్నాయి సార్ అని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సంతోషంగా చెప్పారు. రామగుండం ఎమ్మెల్యే చందర్ కూడా మా దగ్గర కొంతప్రాంతానికి నీళ్లురాట్లేవు అని చెప్పిండ్రు. కొద్దిటైంలోపలనే అక్కడికికూడా నీళ్లువస్తయి. రామగుండం, కాల్వశ్రీరాంపూర్‌లలో టెయిల్‌ఎండ్స్ కూడా కవర్ చేస్తున్నం. ఇక్కడినుంచి నీళ్లు సూర్యాపేటకు కూడా పోతుండటం సంతోషకర విషయం. నేను సూర్యాపేట పోయినప్పుడు అక్కడివాళ్లు 'సార్.. మార్చిదాకా నీళ్లు ఇవ్వాలి' అని అడిగితే 'ఇంకో పదిరోజులు కూడా ఇస్తరు. ప్రాజెక్టులు కట్టుకున్నదే మనకోసంకదా..' అని నేను చెప్తే ఎంతో సంతోషపడ్డరు. మహబూబాబాద్, డోర్నకల్ టెయిల్‌ఎండ్స్‌లో గత 30 ఏండ్ల నుంచి నిండని చెరువులు ఇప్పుడు నింపుకొంటున్నం. అదే ప్రాసెస్‌లో ఇక్కడా చెక్‌డ్యాంలు నిర్మించుకునేందుకు, టెయిల్‌ఎండ్స్ బ్యాలెన్స్ వర్క్‌లు అతి తొందరగా చేసుకునేందుకు కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలకు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో వారంలోపే హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించబోతున్నాం. బడ్జెట్‌లోపే ఇది పూర్తిచేస్తే పనులకు నాలుగైదొందల కోట్ల బడ్జెట్ పెట్టుకునే అవకాశం ఉంటది.

### 140 కిలోమీటర్లు సజీవ గోదావరి

కరీంనగర్ జిల్లాకు లక్ష్మి, సరస్వతి, పార్వతి బరాజ్‌లు, వీటికి కలిసిన శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్.. అన్నీ కలిపి 140 కిలోమీటర్ల గోదావరి 365 రోజులూ సజీవంగా ఉంటుంది. కరీంనగర్ జిల్లాకు ఇది అద్భుత జీవధార. ఈ రోజు నేను వస్తుంటే జిల్లెళ్ల, నేరెళ్ల తదితర గ్రామాల్లో రైతాంగం అద్భుతంగా భూగర్భ జలాలు పెరుగుతున్నయని చెప్పారు. గోదావరి నది మొత్తం కలిపితే.. 250 కిలోమీటర్లు అవుతుంది. పాత కరీంనగర్ వరకే ప్రత్యేకంగా 140 కిలోమీటర్ల సజీవ, శాశ్వత జలధార ఉంటది. కరీంనగర్ జిల్లాలో కాకతీయకాల్వ మెట్‌పల్లి సమీపంలోని దమ్మన్నపేట వద్ద మొదలై.. వరంగల్ జిల్లా హసన్‌పర్తి చేరుకునే దాక 200 కిలోమీటర్లు పారుతుంది. ఈ 200 కిలోమీటర్ల పొడవునా రెండుపంటలు పండుతయి. సుమారు తొమ్మిదినెలలు ఈ కాల్వ పారుతూనే ఉంటది. ఇది ఒక సజీవ జలధార. 160 కిలోమీటర్ల నిడివి వరదకాల్వ 365 రోజులూ నిండే ఉంటది. ఎస్సారెస్పీ పునర్జీవ పథకం కింద వరదకాల్వ ఎప్పుడూ నింపే ఉంటుంది కాబట్టి దాన్ని అద్భుతంగా వినియోగిస్తం.

### గొప్ప సంతోషంతో తిరిగి వెళుతున్నా

కరీంనగర్ జిల్లా ప్రజలు గొప్పవాళ్లు. 2001 సింహగర్జన నుంచి నేటివరకు తెలంగాణ ఆత్మగౌరవ బావుటా ఎగురవేయడంలో ఎప్పుడూ ప్రథమ పంక్తిలో ఉన్న జిల్లా. ఈ జిల్లాలో ఇంత అద్భుతమైన నీటి సదుపాయం కలుగటం చాలా సంతృప్తి కల్గిస్తున్న విషయం. అందుకే దీన్ని స్వయంగా చూడాలని వచ్చాను. చాలా గొప్ప సంతోషంతో తిరిగి వెళుతున్నా. చెక్‌డ్యాంల నిర్మాణంలో స్థానిక మీడియా సహకారం ఉండాలి. ప్రజలను ఎడ్యుకేట్ చేసి చెక్‌డ్యాంలతో కలిగే లాభాలను మీ వార్తల ద్వారా ప్రజలకు వివరించాలని కోరుతున్నా.



కరీంనగర్ శివారు తీగలగుట్టపల్లిలోని కేసీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో మంత్రులు ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, రాజ్యసభసభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, సుంకె రవిశంకర్, కోరుకంటి చందర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, భానుప్రసాద్‌రావు, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ ఉన్నారు.

**ముహూర్తం**

సూర్యోదయం: 6.48 గంటలకు

సూర్యాస్తమయం: 5.44 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం పంచమి సాయంత్రం 4.02 వరకు, తదుపరి షష్ఠి, నక్షత్రం: శతభిషం అర్ధరాత్రి 1.28 వరకు, తదుపరి పూర్వాభాద్ర, అమృతఘుడియలు: సాయంత్రం 5.27 నుంచి రాత్రి 7.15 వరకు, రాహుకాలం: మధ్యాహ్నం 3.00 నుంచి సాయంత్రం 4.22 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 9.00 నుంచి 9.43 వరకు, తిరిగి మధ్యాహ్నం 2.05 నుంచి 2.49 వరకు, వర్జ్యం: ఉదయం 6.48 నుంచి 8.34 వరకు.

# రాష్ట్రానికే జలభాండాగారం

- ఎస్సారార్ జలాలను తిలకించి పులకించిన ముఖ్యమంత్రి
- మూడుచోట్లఆగి తనివితీరా చూసిన కేసీఆర్
- కలలుగన్న తెలంగాణ కండ్లముందు కన్పిస్తున్నది
- గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం



వేములవాడ రాజన్న ఆలయ ఆవరణలో మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, టీఎస్ఐఐసీ గ్యాదరి బాలమల్లు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు

**కరీంనగర్ ప్రధాన ప్రతినిధి/రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** 'నేను కలలు కన్న తెలంగాణ కండ్లముందు కన్పిస్తున్నది. ఈరోజు హృదయపూర్వకమైన సంతోషం కలిగింది. శ్రీరాజరాజేశ్వర ప్రాజెక్టు వద్ద మిడ్‌మానేరు పూజ చేస్తున్నప్పుడు చాలా ఆనందం వేసింది. జీవితంలో గొప్పసాఫల్యత సాధించినట్టుగా అనిపించింది. స్వయంగా చూడాలనిపించి వచ్చాను. చూశాను.. గొప్ప సంతోషంతో తిరిగిపోతున్నా' అంటూ నిండుకుండలా మారిన ఎస్సారార్ జలశయాన్ని తిలకించి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పులకించిపోయారు. మెట్టప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసిన అపరభగీరథుడు సీఎం కేసీఆర్‌కు సోమవారం కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సరిహద్దు నుంచి మొదలుకొని సిరిసిల్ల, వేములవాడ, బోయినిపల్లి మండలం మాన్వాడ శ్రీరాజరాజేశ్వర జలాశయం వరకూ జేజేలు పలికారు. సిరిసిల్లలో నేతన్నలు బతుకమ్మ చీరెలను ప్రదర్శించి ముఖ్యమంత్రికి తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గం ద్వారా వచ్చిన కేసీఆర్.. ముందుగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి వద్ద మానేరుపై నిర్మించిన బ్రిడ్జిపై కొద్దిసేపు ఆగారు. అక్కడ ఎస్సారార్ బ్యాక్‌వాటర్‌ను చూసి ఆనందంతో పులకించిపోయారు. కరువు నేలకు గోదావరి తల్లి కదలివచ్చినట్టుగా కనిపిస్తున్నదంటూ టీఆర్ఎస్ శ్రేణులతో తన ఆనందాన్ని పంచుకున్నారు. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం వేములవాడలో రాజరాజేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభస్వాగతం పలికారు. సతీమణి శోభ, తనయుడు, మంత్రి కేటీఆర్, కోడలు శైలిమ, ఎంపీ సంతోష్‌కుమార్, మనుమడు హిమాన్షు, మనుమరాలు అలేఖ్యతో కలిసి సీఎం కేసీఆర్ రాజన్నను దర్శించుకున్నారు. కోడెనుకట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎస్సారార్ ప్రాజెక్టుకు వెళ్తూ మార్గమధ్యంలో శభాష్‌పల్లి వంతెనపై తన కాన్వాయ్‌ని నిలిపి.. బ్రిడ్జికి ఇరువైపులా కనుచూపు మేర నీళ్లను చూసి ఉప్పొంగిపోయారు. అదే సమయంలో తనవద్దకు వచ్చిన ఎమ్మెల్యేలతో 'నేను కలలుగన్న తెలంగాణ కండ్ల ముందు కనిపిస్తుంది' అంటూ సంతోషం వ్యక్తంచేశారు. భవిష్యత్‌లో మధ్యమానేరు రాష్ట్రానికి జలభాండాగారంగా మారుతుందన్నారు. అక్కడినుంచి నేరుగా ఎస్సారార్ ప్రాజెక్టు గేట్ల వద్దకు వెళ్లిన సీఎం.. సంద్రాన్ని తలపిస్తున్న గోదావరి జలాలను చూస్తూ ఉండిపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో.. ఇదిగో అకుపచ్చ తెలంగాణ ఇలా సాధ్యమవుతుందంటూ చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కష్టపడిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ.. పూజలు నిర్వహించారు. అనంతరం జలహారతి ఇచ్చారు. ప్రాజెక్టు చుట్టూ ఉన్న కొండలు, ఇతర అందాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టును గొప్ప పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. భవిష్యత్‌లో పాపికొండలను తలదన్నే పర్యాటకకేంద్రంగా మారుతుందని, ఇందుకు కావాల్సిన పనులను చేయాలని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేల కుటుంబాలతో కలిసి రాజన్న దర్శనం చేసుకున్న సీఎం కేసీఆర్ అందరితో కలివిడిగా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎం పర్యటన ఆద్యంతం ఎంతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. ప్రాజెక్టుకు జలహారతి నిర్వహించిన అనంతరం కరీంనగర్‌కు చేరుకున్నారు.

## శృంగేరి పీఠాధిపతి అనుమతితో అభివృద్ధి

సీఎం కేసీఆర్.. స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్, ప్రధానఅర్చకులతోపాటు వీటీడీఏ వైస్ చైర్మన్ ముద్దసాని పురుషోత్తంరెడ్డి కలిసి రాజన్న ఆలయ అభివృద్ధిపై చర్చించారు. శృంగేరి పీఠాధిపతి అనుమతితో ప్రధాన ఆలయం మినహా ఇతర అన్నిఆలయాలను ఆగమశాస్త్రం ప్రకారం అభివృద్ధి చేద్దామని చెప్పారు. ధర్మగుండంను యథావిధిగా ఉంచి.. భక్తుల సౌకర్యార్థం మరో పుష్కరిణి నిర్మిద్దామని వెల్లడించారు. అనంతరం గుడిచెరువు స్థలాన్ని పరిశీలించారు. యాదాద్రి పనులు దగ్గరపడుతున్నాయని.. ఇక రాజన్న ఆలయం అభివృద్ధిపై దృష్టి సారిస్తానని తెలిపారు.

# సంకల్పంతోనే సాధ్యం!

## పట్టుదలతోనే కొత్త ఏడాది లక్ష్యాల సాధన

### స్ఫూర్తి కలిగే ఘటనలతో ప్రేరణ పొందాలి.. మానసికంగా సిద్ధంగా ఉంటేనే ముందడుగు

**(సిద్ధార్థ్ జీసగోని)**
**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

జనవరి 1 నుంచి మందు ముడితే ఒట్టు! డిసెంబర్ 31 రాత్రి తాగేదే చివరి సిగరెట్! ఇకపై రోజూ వ్యాయామం చేస్తా.. బరువు తగ్గి చూపిస్తా! ఖర్చుల్లో పొదుపు పాటిస్తా.. ఏటా జనవరి 1న అనేకమంది నుంచి వినే మాటలు ఇవే. ఇలాంటి తీర్మానాలకు వేదిక కొత్త ఏడాది తొలిరోజు. మార్పు కోరుకునేవారికి నూతన సంవత్సర ఉత్సాహం ఇంధనంలా పనిచేస్తుందని, లక్ష్యాలను చేరుకొనేందుకు ఊపునిస్తుందని మానసిక నిపుణులు చెప్తున్నారు. జర్నల్ ఆఫ్ క్లినికల్ సైకాలజీ అధ్యయనం ప్రకారం.. కొత్త ఏడాది లక్ష్యాలు ఏర్పరుచుకున్నవారిలో



48 శాతమే విజయవంతమవుతున్నారు. సగానికిపైగా విఫలమవుతున్నారు. బంగారు భవిష్యత్ కోసం లక్ష్యాలను నిర్దేశించుకుంటే సరిపోదని, వాటిని చేరేందుకు బద్ధకాన్ని వీడి, సంకల్ప బలంతో కృషిచేస్తే గమ్యాకి చేరుతామని మానసిక నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.

### మానసిక సన్నద్ధత

జీవితంతో ఉన్నపళంగా కొత్త మార్పునకు శ్రీకారం చుట్టడం కష్టమే అయినా, మానసికంగా సిద్ధమైతే ఏదైనా సాధ్యమే. గతేడాది నిర్దేశించుకొన్న లక్ష్యాలను ఎందుకు చేరుకోలేకపోయామనే విషయాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. మార్పును ఆహ్వానించడాన్ని గొప్పగా భావించి ఉత్సాహంగా ముందుకెళ్లాలి. సరైన కార్యాచరణ రూపొందించుకొని సానుకూల దృక్పథంతో ముందుకుసాగాలి.



### ఆచరణ తప్పితే అప్రమత్తం కావాలి


లక్ష్యాల సాధనలో వైఫల్యాలకు నిర్లక్ష్యమే ప్రధాన కారణం. కారణాలు ఏవైనా లక్ష్యసాధన నుంచి పక్కకు తప్పుకొంటున్నామన్న ఆలోచన రాగానే అప్రమత్తంకావాలి. మరింత శ్రద్ధతో కష్టపడితే గాడిలో పడతాం. ఎదురయ్యే ఇబ్బందులను సమర్థంగా ఎదుర్కొంటూ పట్టుదలతో ముందుకెళ్లాలి. ఉదాహరణకు ఏదైనా కారణంతో స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌కు ఒక్కరోజు వెళ్లలేకపోతే బాధపడకూడదు. మరుసటిరోజు నుంచి అలా జరగకుండా చూసుకోవాలి. ఈ సూత్రాన్ని పాటించగలిగితే అనుకున్న లక్ష్యాలను సకాలంలో చేరడం ఎవరికైనా సాధ్యమే.

### అత్యధికులు నిర్దేశించుకునే లక్ష్యాలు ఇవే..

- వ్యాయామం చేయడం
- బరువు తగ్గడం
- మద్యం మానేయడం
- ధూమపానానికి స్వస్తిపలుకడం
- పరభాషపై పట్టు సాధించడం
- డబ్బును ఆదాచేయడం
- పుస్తకాలు చదువడం
- సమయం వృథా కాకుండా చూసుకోవడం
- ప్రయాణాలు చేయడం
- కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం



### లక్ష్యాలను విభజించాలి



కుటుంబసభ్యులు, స్నేహితుల కోసమో లక్ష్యాలను నిర్దేశించుకోవద్దు. ఏ లక్ష్యమైనా భవిష్యత్‌కు బంగారుబాటలు వేసేదిగా ఉండాలి. అప్పుడే మనలో స్ఫూర్తిని రగిలించి చేరుకొనేందుకు మనస్సు ఉవ్విళ్లూరుతుంది. పెద్ద లక్ష్యాన్ని చిన్నవిగా విభజించుకోవాలి. కాలపరిమితితో ఒక్కో లక్ష్యాన్ని చేరుకొంటూ అనుకొన్న సమయంలో పూర్తి లక్ష్యాన్ని చేరుకోవచ్చు. సాధ్యమైనన్ని తక్కువ లక్ష్యాలు ఏర్పరుచుకోవటం మంచిదని, వీలైతే అధిక ప్రాధాన్యం ఉన్న ఒకే లక్ష్యాన్ని నిర్దేశించుకుని పూర్తి స్థాయిలో సాధించేందుకు కృషిచేయడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

### ఇతరులకు చెప్పడమూ ముఖ్యమే

నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే వాటిగురించి నచ్చినవారికి చెప్పడం ముఖ్యం. అలా చేయడంవల్ల మన లక్ష్యాల గురించివారు తరుచూ గుర్తుచేస్తారు. దీంతో వాటిని సాధించాలనే తపన పెరుగుతుంది. ఒకే రకం లక్ష్యాలున్నవారు తరుచూ కలుస్తూ ఉండాలని, ఆ లక్ష్యాలను చేరుకునే క్రమం గురించి పరస్పరం చర్చించడం స్ఫూర్తిని పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి మిత్రులు లేకపోతే సోషల్‌మీడియా ద్వారా ఏర్పరుచుకుని అభిప్రాయాలు పంచుకోవాలి నిర్దేశించుకొన్న లక్ష్యాలు ఎప్పుడూ కండ్ల ముందు ఉండాలి. గోడలపై రాసుకోవటం, మొబైల్‌లో వాల్‌పేపర్‌గా పెట్టుకోవడం, ప్రతిరోజూ రిమైండర్లు ఏర్పాటుచేసుకోవటం, మెయిల్‌లో భద్రపరుచుకోవటం చేయవచ్చు. లేకపోతే బిజీలైఫ్‌లో లక్ష్యాలను మర్చిపోయే అవకాశం లేకపోలేదు.

---

## ఫాస్ట్‌ట్రాక్ కోర్టులకు 504 పోస్టులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మహిళలపై లైంగికదాడులు, చిన్నారులపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో) కేసుల సత్వర విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల నిర్వహణకు 504 పోస్టులను మంజూరుచేస్తూ ఆర్థికశాఖ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. హోంశాఖ సమర్పించిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఒక్కో ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు 14 పోస్టులను కేటాయించింది. 504 పోస్టుల్లో జిల్లా జడ్జి పోస్టులు మాత్రమే రెగ్యులర్ కాగా.. హెడ్ క్లర్కులుగా రిటైర్డ్ జుడిషియల్ ఉద్యోగులను తీసుకుంటున్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పరిమితకాలానికి ప్రభుత్వం నియమిస్తున్నది. నిబంధనల ప్రకారం వారికి రెమ్యునరేషన్ చెల్లిస్తారు. మిగతావి కాంట్రాక్టు పద్ధతిలో భర్తీచేస్తారు. 36 చొప్పున జిల్లా జడ్జి ఉద్యోగాలతోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, హెడ్ క్లర్కులు, స్టెనో గ్రాఫర్ గ్రేడ్-3, సీనియర్ అసిస్టెంట్లు, డ్రైవర్లు, 72 చొప్పున జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, 144 అటెండర్ పోస్టులు ఉన్నాయి.

## బోధనాదవాఖానలకు ఎస్పీఎఫ్ భద్రత

### 164 పోస్టులు మంజూరు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వైద్యులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎస్పీఎఫ్ భద్రతను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 164 పోస్టులను మంజూరు చేస్తూ సోమవారం ఉత్తర్వులిచ్చింది. ఎనిమిది ప్రభుత్వ బోధన వైద్యశాలల్లో 128 మందిని, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ హాస్పిటళ్లలో 36 మందితో భద్రత ఏర్పాటుచేస్తున్నట్టుతెలిపింది.

# చట్ట ప్రకారమే షెడ్యూల్

- రాష్ట్రప్రభుత్వ అనుమతితోనే మున్సిపోల్స్ షెడ్యూల్ విడుదల
- రిజర్వేషన్లు, ఓటర్ల జాబితాపై ఆందోళన అవసరం లేదు
- టీపోల్ నుంచి నామినేషన్లు తీసుకుని ఆన్‌లైన్‌లో ఫైల్‌చేయొచ్చు
- రాష్ట్ర ఎన్నికలసంఘం కమిషనర్ నాగిరెడ్డి వెల్లడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నాగిరెడ్డి. చిత్రంలో సీడీఎంఏ డైరెక్టర్ టీకే శ్రీదేవి, ఎస్‌ఈసీ కార్యదర్శి అశోక్‌కుమార్ కూడా ఉన్నారు.

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికల షెడ్యూల్‌ను కొత్తచట్టంలో పేర్కొన్నవిధంగా రాష్ట్రప్రభుత్వ అనుమతితోనే విడుదలచేశామని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. ముందస్తుగా షెడ్యూల్ ఇవ్వడంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. ఓటర్లను, పార్టీలను ఎన్నికలకు సిద్ధం చేసినట్టేనని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సోమవారం ఓటరు జాబితా ముసాయిదాను విడుదలచేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొత్తచట్టం ప్రకారం ఎస్ఈసీ ఈసారి కొత్త పద్ధతిని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఓటరు జాబితా, రిజర్వేషన్ల ఖరారు, పోలింగ్ కేంద్రాల జాబితాపై ఎలాంటి అభ్యంతరాలున్నా పరిష్కరిస్తామని స్పష్టంచేశారు.

### 6 వరకు ఓటు నమోదుకు అవకాశం

అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సోమవారం ఓటరు జాబితా ముసాయిదాను విడుదలచేశామని, వార్డులవారీగా జాబితా అందుబాటులో ఉన్నదని ఎస్ఈసీ నాగిరెడ్డి వెల్లడించారు. ఎస్ఈసీ వెబ్‌సైట్‌లో ఓటరు జాబితా ఉంటుందని.. రాజకీయపక్షాలు, ఓటర్లు వివరాలను చూసుకోవచ్చని తెలిపారు. అభ్యంతరాలపై జనవరి 2 వరకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. అసెంబ్లీ ఓటరు జాబితాను అనుసరిస్తూ మున్సిపల్ ఓటరు జాబితా ముసాయిదాను సిద్ధంచేసినట్టు వివరించారు. నోటిఫికేషన్‌కు ముందురోజు (జనవరి 6) వరకు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జనవరి 4న వార్డులవారీగా తుదిజాబితా విడుదల చేస్తామని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితా కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. అదేరోజు అన్ని రాజకీయపక్షాలకు తుదిఓటరు జాబితాను ఇస్తామని తెలిపారు. తుదిజాబితా ప్రకారమే ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారుచేస్తుందని వివరించారు.

### అనుమానాలు అవసరం లేదు

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారంచేస్తున్నారని నాగిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. షెడ్యూల్ అనేది చట్టప్రకారమే ఉంటుందని, ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నామనడంలో అర్థంలేదన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా ఉంటుందని, ఎవరికీ అనుమానాలు అవసరం లేదని స్పష్టంచేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి టీపోల్ సాఫ్ట్‌వేర్‌తోపాటు రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ప్రతిఅంశాన్ని పొందుపర్చామని నాగిరెడ్డి వివరించారు. ఓటరుజాబితా పట్టుకుని తిరుగాల్సిన అవసరం లేదని, ముసాయిదా విడుదలచేశాక వివరాలన్నింటినీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. వచ్చేనెల 15 నుంచి పోలింగ్‌కేంద్రాల సంఖ్య కూడా ఉంటుందని చెప్పారు. వార్డులవారీగా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచామని, ప్రతిఒక్కరూ ఓటరు స్లిప్పులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. నామినేషన్ల పత్రాలను టీపోల్ సాఫ్ట్‌వేర్ నుంచి తీసుకోవచ్చని, నింపిన నామినేషన్లను తిరిగి అదే సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేసుకోవచ్చని.. సంబంధిత రిటర్నింగ్ అధికారులు పరిశీలించి తప్పులుంటే ముందుగానే సమాచారమిస్తారని వివరించారు. తప్పులను సవరించుకుని ఒరిజినల్ నామినేషన్ల పత్రాలను మాత్రం రిటర్నింగ్ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.

### పోస్టల్ బ్యాలెట్‌కు ఆన్‌లైన్ సేవలు..

ఎన్నికల విధుల్లో ఉండే 35-40వేల మంది సిబ్బంది ఓటుహక్కును వినియోగించుకొనేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికల విధుల్లో ఉండేవారు వెబ్‌సైట్ నుంచి పోస్టల్ బ్యాలెట్ తీసుకుని, ఆర్వోలకు ఇవ్వాలని సూచించారు. ఆన్‌లైన్‌లో కూడా అప్‌లోడ్ చేయవచ్చన్నారు. వచ్చేనెల 13వరకు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని నాగిరెడ్డి సూచించారు. సమావేశంలో సీడీఎంఏ డైరెక్టర్ టీకే శ్రీదేవి, ఎస్ఈసీ కార్యదర్శి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల్లో ప్రతి విషయాన్ని పరిశీలించండి

మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిఅంశాన్ని నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నాగిరెడ్డి సూచించారు. సోమవారం గోల్కొండ హోటల్‌లో మున్సిపల్ ఎన్నికల కోసం నియమించిన పరిశీలకులు, వ్యయ పరిశీలకులతో ఆయన సమావేశమై ఎన్నికల్లో తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. వ్యయ పరిశీలకులు.. అభ్యర్థులు, రాజకీయపార్టీల ఖర్చుల విషయంలో కఠినంగా ఉండాలన్నారు.

### మున్సిపల్ ఓటర్లు 53.37 లక్షలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మున్సిపల్ ఎన్నికలకు ఓటరు జాబితా ముసాయిదా సోమవారం విడుదలైంది. 2019 అసెంబ్లీ ఓటరు జాబితా ఆధారంగా ఈ జాబితా ఇచ్చారు. దీని ప్రకారం 120 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లలో 53,37,260 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 26,72.021, మహిళలు 26,64,885, ఇతరులు 354 మంది ఉన్నారు. ప్రస్తుతం ఓటరు జాబితా సిద్ధమవుతున్నది. జనవరి 2 వరకు అభ్యంతరాలు స్వీకరించి 4న తుది జాబితా విడుదల చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 53.37 లక్షల మంది ఓటర్లకు అదనంగా రెండు లక్షల వరకు పెరిగారని అంచనా వేస్తున్నారు. ఓటరు జాబితా ముసాయిదా ప్రకారం నిజామాబాద్ కార్పొరేషన్‌లో 3,06,544 మంది ఓటర్లున్నారు. రామగుండం కార్పొరేషన్‌లో 1,74,240, కరీంనగర్ కార్పొరేషన్‌లో 2,72,194, బోడుప్పల్‌లో 73,597, పీర్జాదిగూడలో 60,965, నిజాంపేట్‌లో 1,08,877, జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో 72,995, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో 59,088, బడంగ్‌పేటలో 96,788, మీర్‌పేట్ కార్పొరేషన్‌లో 83,569 మంది ఓటర్లు ఉన్నారు.



విన్సన్ మసిఫ్ పర్వతాన్ని అధిరోహించిన మాలావత్ పూర్ణ

## మన పూర్ణ మరో ఘనత

- తెలంగాణ ఖ్యాతిని ఖండాతరాలకు విస్తరించిన తెలంగాణ బిడ్డ
- తదుపరి టార్గెట్ ఉత్తర అమెరికాలోని దెనాలి పర్వతం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** అతి చిన్నవయసులో ప్రపంచంలోనే ఎత్తయిన శిఖరం ఎవరెస్ట్‌ను అధిరోహించి రికార్డు సృష్టించిన తెలంగాణ బిడ్డ మాలావత్ పూర్ణ మరో ఘనత సాధించింది. ఎత్తయిన పర్వతాల్లో ఒకటైన విన్సస్ మాసిఫ్ పర్వతాన్ని తాజాగా అధిరోహించి.. తెలంగాణ ఖ్యాతిని ఖండాతరాలకు విస్తరించింది. అంటార్కిటికాలో 16,050 అడుగుల ఎత్తులో ఉన్న ఈ పర్వత శిఖరాన్ని ఈ నెల 26న అధిరోహించి చరిత్ర సృష్టించింది. ఏడుఖండాల్లో ఉన్న ఏడు ఎత్తైన పర్వతాలను అధిరోహించాలన్న లక్ష్యం పెట్టుకున్న పూర్ణ.. ఇప్పటివరకు ఆరు ఖండాల్లోని ఆరు ఎత్తయిన పర్వతాలపై తెలంగాణ కీర్తి పతాకను ఎగురవేయటం విశేషం. 2014నుంచి పూర్ణ అధిరోహించిన పర్వతాల్లో ఎవరెస్ట్ (ఆసియా), కిలిమాంజారో (ఆఫ్రికా), ఎల్బ్రస్ (యూరప్), అకోన్కాగ్వా (దక్షిణ అమెరికా), కార్ట్స్‌నెజ్ (ఓషనియా) ఉన్నాయి. తాజాగా వీటికి విన్సన్ మాసిఫ్ (అంటార్కికా) తోడైంది. ప్రముఖ పర్వతారోహకుడు శేఖర్ బాబు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నారు. తన లక్ష్యంలో భాగంగా ప్రపంచంలోని మరో ఎత్తయిన పర్వతం దెనాలి (ఉత్తర అమెరికా)ని అధిరోహించేందుకు త్వరలోనే ప్రయత్నాన్ని ప్రారంభిస్తానని పూర్ణ తెలిపింది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అందిస్తున్న ప్రోత్సాహంవల్లే ప్రపంచవ్యాప్తంగా ఎత్తైన శిఖరాలను అధిరోహించే అవకాశం కలిగిందని చెప్పింది. సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపింది. పూర్ణ తల్లిదండ్రులు నిజామాబాద్ జిల్లా పాకాలలో వ్యవసాయ కూలీలు. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ప్రభుత్వపరంగా అందుతున్న ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించగలుగుతున్నానని పూర్ణ పేర్కొన్నది. పూర్ణ ప్రస్తుతం కామారెడ్డి సంక్షేమ గురుకుల మహిళాడిగ్రీ కళాశాలలో చదువుకుంటున్నది.

## దేవికారాణిపై మనీలాండరింగ్ కేసు?

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఈఎస్ఐ స్కాంలో దేవికారాణిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మనీలాండరింగ్ కేసునమోదు చేసి ఆమెను కస్టడీకి కోరనున్నది. రూ.200 కోట్ల స్కాంలో ఆమెను ప్రశ్నించనున్నది. ఆమె కొన్ని కంపెనీలను ఏర్పాటుచేసి భారీ మొత్తంలో అక్రమాలకు పాల్పడినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఇప్పటికే రూ. 7 కోట్ల విలువైన బంగారు ఆభరణాలకు కొనుగోలు చేసిన దేవికారాణి వాటికి సంబంధించిన వివరాలు ఏసీబీకి చెప్పలేదు. భారీమొత్తంలో నిధులు సేకరించి విదేశాలకు హవాలా మార్గంలో డబ్బు వెనక్కు తీసుకెళ్లినట్టు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై విచారణ చేపట్టిన అక్రమాలను వెలుగులోకి తెస్తామని అధికారులు చెబుతున్నారు.

# రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్లు

- జనవరి 5న మున్సిపల్ రిజర్వేషన్ల ప్రకటన
- మహిళలకు 50శాతం లాటరీ ద్వారా కేటాయిస్తాం
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ టీకే శ్రీదేవి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికలకు రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారుచేస్తామని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ టీకే శ్రీదేవి ప్రకటించారు. సోమవారం కమిషన్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ (సీడీఎంఏ), రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయాల్లో వేర్వేరుగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల ప్రక్రియను వెల్లడించారు. మున్సిపాలిటీల వార్డులకు కలెక్టర్లు ఖరారుచేస్తారని, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ మేయర్ల పదవులకు సీడీఎంఏలో రిజర్వేషన్లను చేస్తామని వెల్లడించారు. జనవరి 4న సాయంత్రంలోపు రిజర్వేషన్లు పూర్తిచేసి, మరుసటి రోజు వెల్లడిస్తామని చెప్పారు. రాష్ట్రం యూనిట్‌గా మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల రిజర్వేషన్లు చేస్తామన్నారు. ఓటరు తుదిజాబితా ముసాయిదా విడుదలచేశామని, ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు కూడా పూర్తిచేశామని తెలిపారు. జనవరి 4న తుదిజాబితాను పరిగణనలోకి తీసుకొని రిజర్వేషన్లు పూర్తిచేస్తామని వెల్లడించారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీలకు, 2019 ఓటరు జాబితా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు చేస్తామని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో బీసీలకు ఎక్కువగా రిజర్వేషన్లు వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్లను కచ్చితంగా.. పకడ్బందీగా అమలుచేస్తామని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ టీకే శ్రీదేవి ప్రకటించారు. జనవరి 5న మహిళా రిజర్వేషన్లకు రాజకీయ పార్టీలు, మీడియా సమక్షంలోనే లాటరీ నిర్వహిస్తామని శ్రీదేవి వెల్లడించారు.

### అన్నింటికీ ఒకేసారి రిజర్వేషన్లు

రాష్ట్రంలో మొత్తం 128 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లు ఉండగా, ప్రస్తుతం 120 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతున్నాయని టీకే శ్రీదేవి తెలిపారు. రిజర్వేషన్లను మాత్రం అన్నింటికీ కలిపి ఒకేసారి ఖరారుచేస్తామని, గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ వరంగల్, ఖమ్మంతోపాటు అన్నింటికీ రిజర్వేషన్లను చేస్తామని చెప్పారు. ఈ రిజర్వేషన్లు కొత్తచట్టం ప్రకారం రెండుపర్యాయాలు వర్తిస్తాయని వెల్లడించారు. 128 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లలో ఇప్పటివరకు 1.35 కోట్ల మంది ఓటర్లున్నారని, 128 మున్సిపాలిటీల్లో 41,28,583 మంది, 13 కార్పొరేషన్లలో 94,38,168 మంది ఓటర్లున్నారని వివరించారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 53.37 లక్షల మంది ఓటర్లున్నట్టు ముసాయిదాలో గుర్తించామన్నారు. పురపాలికల్లో ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకటించామని, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కారిస్తామన్నారు. రిజర్వేషన్లను 50 శాతానికి మించకుండా చేస్తామని స్పష్టంచేశారు. షెడ్యూల్ వచ్చిన నాటి నుంచే కోడ్ అమల్లో ఉన్నదని చెప్పారు. ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉన్నవారు కూడా మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసేందుకు అర్హులని శ్రీదేవి ప్రకటించారు.




## నేడు సీఎస్ పదవీ విరమణ

- బీఆర్కే భవన్‌లో వీడ్కోలు సభ



**హైదరాబాద్,నమస్తే తెలంగాణ:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శైలేంద్ర కుమార్‌జోషి మంగళవారం పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో ప్రభుత్వం కొత్త సీఎస్‌ను నియమించనున్నది. సీఎస్‌గా ఎస్కే జోషి 23 నెలలు బాధ్యతలు నిర్వర్తించారు. సుదీర్ఘకాలం సాగునీటిపారుదలశాఖలో కొనసాగారు. సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటికీ ఇష్టమైన సాగునీటిపారుదల శాఖకు అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. జోషి హయాంలోనే కీలకమైన కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైనింగ్, నిర్మాణం పూర్తయ్యింది. సీఎం కేసీఆర్ నిర్ణయాలకు అనుగుణంగా పాలసీలు రూపొందించి, ఆయా ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయించడంతో కీలకపాత్ర పోషించారు. ఎస్కే జోషికి వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు బీఆర్కే భవన్‌లో ఏర్పాటుచేస్తున్నారు.

### అమెరికాలో రోడ్డు ప్రమాదం..

# హైదరాబాద్ యువతి మృతి

- బ్రెయిన్‌డెడ్ అయినట్టు ధ్రువీకరించిన వైద్యులు
- నేరేడ్‌మెట్ రేణుకానగర్‌లో విషాదఛాయలు
- నాలుగురోజుల్లో నగరానికి మృతదేహం



చరితారెడ్డి (ఫైల్)



ప్రమాదానికి గురైన కారు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/నేరేడ్‌మెట్:** అమెరికాలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ రేణుకానగర్‌కు చెందిన యువతి చరితారెడ్డి (25) మృతిచెందారు. అమెరికాలోని మిషిగన్‌లో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో చరితారెడ్డి బ్రెయిన్‌డెడ్ అయినట్టు అక్కడి వైద్యులు వెల్లడించారు. చరితారెడ్డి రెండేండ్ల క్రితమే తన అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. ఈ మేరకు ఆమె అవయవాలను దవాఖానకు ఇచ్చారు. ఈ ఘటనను కుటుంబసభ్యులు సోమవారం రాత్రి ధ్రువీకరించారు. విషయం తెలియడంతో మృతురాలి బాబాయ్ ప్రవీణ్‌రెడ్డి హుటాహుటిన అమెరికా వెళ్లారు. ప్రమాద ఘటనపై చరితారెడ్డి బాబాయ్ ప్రవీణ్ 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన సమాచారం ప్రకారం.. చరితారెడ్డి నాలుగేండ్ల క్రితమే అమెరికాలోని మిషిగన్‌కు వెళ్లారు. అక్కడే ఎంఎస్ పూర్తిచేశారు. ఎంఎస్ తర్వాత డెలాయిట్‌లో ఉద్యోగం రావడంతో అక్కడే స్థిరపడ్డారు. శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. వారాంతం వెకేషన్ కోసం చరితారెడ్డి మరో ముగ్గురు స్నేహితులతో కలిసి కారులో మిచిగాన్ నుంచి సిటీ బయటి ప్రాంతానికి వెళ్తున్నారు. మిషిగాన్‌లోని క్రాకెర్రి టౌన్‌షిప్ వద్ద డ్రైవర్ మారేందుకు కారు ఆపారు. పార్కింగ్ లైట్లు కూడా వేశారు. కారు వెనుక సీటులో చరితారెడ్డితోపాటు మరో స్నేహితురాలు, ముందు సీటులో ఇద్దరు కూర్చున్నారు. అదే సమయంలో వెనుక నుంచి కారులో మద్యం మత్తులో 140 కిలోమీటర్ల వేగంతో వచ్చి వీరి కారును ఢీకొట్టాడు. కారు వెనుక సీటులో కూర్చున్న చరితారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె స్నేహితులు దవాఖానకు తీసుకెళ్లారు. బ్రెయిన్‌డెడ్ అయినట్టు వైద్యులు చెప్పారు. అన్ని ప్రక్రియలు పూర్తిచేసేందుకు మరో రెండురోజుల సమయం పడుతుందని, మరో నాలుగురోజుల్లో మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్టు ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. చరితారెడ్డి మృతితో తండ్రి ఇంద్రారెడ్డి, తల్లి శోభ, సోదరుడు కన్నీటి పర్యంతమవుతున్నారు. కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఓటర్ల జాబితాల, ప్రత్యేక సమగ్ర సవరణ-2019
భారత ఎన్నికల సంఘం
మీరు డిసెంబర్ 31, 2019కు
18 సం॥లు నిండినట్లైతే ఓటరు గుర్తింపు కార్డు పొంది
ఓటరుగా గర్వించండి-ఓటు హక్కును వినియోగించుకోండి
త్వరపడండి
చాలా సులభమైన పద్ధతుల ద్వారా మీ పేరు నమోదు చేసుకోవచ్చు
- మీ వివరాలు www.nvsp.in లేదా www.ceotelangana.nic.in వెబ్‌సైట్‌లలో లేదా NVote యాప్ లో చూసుకోవచ్చు.
- ఆన్‌లైన్ ద్వారా మీరు కొత్త ఓటరుగా నమోదుకు/ పేరు జాబితాలో లేకుంటే / పేరు పరిశీలించుటకు / వివరాలను సరిచేయుటకు www.nvsp.in లో • పాస్‌పోర్టు • ఆధార్ కార్డు • రేషన్ కార్డు • డ్రైవింగ్ లైసెన్స్ లేక ఇతర ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేసుకోవచ్చు.
- సహాయ సూచనలకు బూత్ స్థాయి అధికారి లేదా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లేదా మీ దగ్గరిలో ఉన్న మీ-సేవా కేంద్రం / కామన్ సర్వీస్ సెంటర్‌ల్లో సంప్రదించవచ్చు.

క్లైములు, ఫిర్యాదులు, సవరణలకు ఫారములు
ధరఖాస్తుదారులు వివరాలు చేర్చుటకు, తీసివేయుటకు, సవరణలకు & ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతకు మారినట్లైతే దిగువ ఫారములు నింపండి

| | |
|---|---|
| ఫారం 7 | పేరు చేర్చుటకు/ తొలగించుటకు / అభ్యంతరాలు తెలియజేయుటకు |
| ఫారం 8 | నమోదులో ప్రత్యేక సవరణలకు |
| ఫారం 8ఎ | మీ పేరు అదే నియోజక వర్గంలో ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతకు మారినట్లైతే |
| ఫారం 8 బి | తొలగించుటకు |



టోల్ ఫ్రీ: ఇతర ఎన్నికల సమాచారంకు ఉ.9.00 - రాత్రి.9.00 వరకు అన్ని పనిదినాల్లో
1950
ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ



నాకు తెలిసి ఇలా జరుగటం ఇదే మొదటిసారి. ఒక ముఖ్యమంత్రి ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించటం! దాని ఫలితంగానే ఇప్పుడు యూపీలోని పరిస్థితులు. పోలీసులు కూడా ముఖ్యమంత్రి ప్రకటనకు అనుగుణంగానే ప్రవర్తిస్తున్నారు.

**ప్రియాంకా గాంధీ, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి**

2015లో ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌ను ఓ విప్లవకారుడిగా నమ్మారు. ఓ ఫిడెల్ క్యాస్ట్రో, చే గువేరా అనుకున్నారు. కానీ ఇప్పుడు ఆయన అబద్ధాలతో ప్రజలు విసిగిపోయారు. గత నాలుగున్నరేండ్లుగా నిద్రపోయి, ఇప్పుడు లేచి పనిచేస్తానంటున్నాడు.

**ప్రకాశ్ జవదేకర్, కేంద్ర మంత్రి**



**చరిత్రలో నేడు**



1911

రెండోసారి నోబెల్ బహుమతిని పొందిన భౌతిక శాస్త్రవేత్త మేరీ క్యూరీ.

1924

ఇటలీలో ప్రతిపక్షాల పత్రికలను మూసేయాలని ఆదేశించిన ముస్సోలినీ.





1946

రెండో ప్రపంచయుద్ధం ముగిసిందని అధికారికంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రూమన్.

ఒక దౌత్యవేత్త ఏదైనా ప్రకటన చేసేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి మాట్లాడుతారు. మన భారత సర్వసైన్యాధిపతి రాజకీయ విషయాలను మాట్లాడేముందు ఆలోచించి బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన అవసరం ఉన్నది. కానీ ఈ మధ్యకాలంలో దేశంలో జరుగుతున్న విద్యార్థి ఆందోళనలు, హింసపై సైన్యాధిపతి బీపీ రావత్ మాట్లాడిన తీరు వివాదాస్పదం అవుతున్నది. 15 లక్షల సైనిక బలగాలకు అధిపతిగా ఆర్మీ చీఫ్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

**ది హిందూ**

ప్రపంచమంతటా ఆందోళనలు, నిరసనోద్యమాలతో 2019 సంవత్సరం ముగిసింది. చిలీ నుంచి హాంకాంగ్ దాకా లక్షలాది ప్రజలు వీధుల్లోకి వచ్చి అన్యాయాలు, ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించారు. లెబనాన్‌లో ఆర్థిక, పాలనా వైఫల్యాలకు వ్యతిరేకంగా ప్రజలు రోడ్డెక్కారు. దేశంలోనూ జాతీయ పౌర పట్టిక, పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌర పట్టిక విషయాలపై విద్యార్థి లోకం, ప్రజలు నిరసనోద్యమాలు చేస్తున్నారు. మొత్తంగా చూస్తే విశ్వమంతటా యువతరం నిరసన గళాలతో ఈ సంవత్సరం హోరెత్తింది.

**ది టైమ్స్ ఆఫ్ ఇండియా**



# మోదం, ఖేదం!

ప్రధాని మోదీ పరిపాలనలో 2019 సంవత్సరం మరిచిపోలేనిదిగా మిగిలిపోతుంది. వాజపేయి తర్వాతి తరానికి చెందిన మోదీ అత్యంత కఠినమైన నాయకుడనే పేరు ఇప్పటికే ఉన్నది. మొదటి పర్యాయంతో పోలిస్తే రెండవసారి అధికారానికి వచ్చిన తర్వాతనే అసలైన 'మోదీ తరహా పాలన' మొదలైందనవచ్చు. సార్వత్రిక ఎన్నికలు జరుగడానికి ముందే పుల్వామా ఘటన దేశ రాజకీయాలపై అత్యంత ప్రభావాన్ని చూపింది. పుల్వామా దుర్ఘటన పర్యవసానంగా మోదీ బాల్‌కోట్‌పై వైమానిక దాడులు జరుపడం, ఇందుకు పాకిస్థాన్ ప్రతిదాడి జరుపడం, యుద్ధవిమాన పైలట్ వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ శత్రుదేశంలో పడి చిక్కిపోవడం, అతడి విడుదల కోసం దేశ ప్రజలు పరితపించడం మొదలైనవన్నీ దేశవ్యాప్తంగా ప్రజల్లో భావోద్వేగాలను పెంచాయి. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ నిర్ణయాల తర్వాత మోదీ ప్రతిష్ఠను మళ్ళా పెంచడంలో ఈ పుల్వామా, తదనంతర ఘటనలు తోడ్పడినాయనవచ్చు. దేశవ్యాప్తంగా ఉద్వేగాలు పెల్లుబికిన నేపథ్యంలో అధికారం చేపట్టిన మోదీ ఆ తర్వాత అదే ఊపును కొనసాగించారు. దేశచరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలను తీసుకున్నారు. జమ్ముకశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దుచేసి రెండు కేంద్రపాలితాలు విభజించడం అసాధారణ చర్య. దీనిపై దేశ రాజకీయ వర్గాలలోనే కాదు, భిన్న సామాజికవర్గాలలో చర్చ సాగింది. సోషల్‌మీడియాలోనే జనం విశేషరీతిలో స్పందించారు. ఆ తర్వాత జాతీయ పౌరసత్వ పట్టిక, పౌరసత్వ సవరణ చట్టం వంటి నిర్ణయాలు కూడా మళ్ళా ప్రజల్లో చర్చనీయాంశాలయ్యాయి. అయోధ్య వివాదంలో తీర్పు ఆలయ నిర్మాణానికి బాట వేయడం కూడా మోదీకి అనుకూలాంశంగా మారింది. రెండవసారి అధికారానికి వచ్చిన ప్రధాని మోదీ హిందుత్వ విధానాలను అమలులోకి తెస్తున్నారనే అభిప్రాయం ఏర్పడ్డది. దీంతో మోదీ నాయకత్వంలోని భారత్ ఏ మలుపులు తీసుకుంటుదోననే ఉత్కంఠ నెలకొన్నది.

**ప్రపంచవ్యాప్త పోకడతో పాటు మోదీ విధానాలు మన దేశంలో ఆర్థికరంగంలో మందగమనానికి దారితీశాయి. 2019-20 జూలై - సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి (ఐదు శాతం నుంచి) 4.5 శాతానికి పడిపోయింది. వస్తు వినియోగం భారీగా తగ్గిపోయింది. ప్రైవేటు పెట్టుబడులు పెరుగడం లేదు. ఆటోమొబైల్ రంగం ఇరువై ఏండ్ల కాలంలో ఎన్నడూ లేనంతగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఆటోరంగంలోనే దాదాపు రెండున్నర లక్షల ఉద్యోగాలు పోయాయని అంచనా. మూడు వందల డీలర్‌షిప్‌లు మూతపడ్డాయి.**

ఈ ఏడాది ప్రజలు కేంద్రంలో బీజేపీకి అధికారం కట్టబెట్టిన ఆ విజయం స్థిరమైనదని భావించకూడదనే సంకేతాలు కూడా ఇచ్చారు. హర్యానా అధికారంలో ఉన్న బీజేపీ అసెంబ్లీ ఎన్నికలలో మెజారిటీ సాధించలేకపోయింది. దీంతో ప్రాంతీయ పార్టీతో పొత్తు పెట్టుకోకతప్పలేదు. మహారాష్ట్రలోనూ ప్రజల తీర్పు ఆశించిన స్థాయిలో లేదు. మిత్రపక్ష శివసేన సహకరించకపోవడంతో అధికారం కాపాడుకోవాలన్న తపన తీరలేదు. చివరికి ప్రతిపక్ష స్థానమే మిగిలింది. దెబ్బ మీద దెబ్బ అన్నట్టు జార్ఖండ్‌లో కూడా బీజేపీకి ఎదురుగాలి తప్పలేదు. సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ వ్యతిరేకతను కాంగ్రెస్ సొమ్ము చేసుకోకపోవడానికి కారణం రాహుల్‌గాంధీ నాయకత్వ లోపమనవచ్చు. ఆయన పదవి నుంచి వైదొలిగిన తర్వాత సోనియాగాంధీ సారథ్యంలో పార్టీ కొంచెం పుంజుకున్నది. కానీ కాంగ్రెస్ పార్టీని వేధిస్తున్న నాయకత్వ సమస్య తీరలేదు. బీజేపీ బలహీనత కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలకు లాభదాయకమనే సూచనలు కనబడుతున్నాయి. హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ పరిణామాలు భవిష్యత్తు ప్రాంతీయ పార్టీలదనే భావనను దృఢపరుస్తున్నాయి. వచ్చే మూడేండ్లలో ప్రాంతీయ పార్టీలు ఏకం కావడానికి అవసరమైన ఉత్తేజాన్ని 2019 సంవత్సరం అందించింది.

ప్రధాని మోదీ మొదటి పర్యాయం పాలనలో కూడా కొంత కఠినంగా, ఏకపక్షంగానే వ్యవహరించారు. పెద్దనోట్ల రద్దు వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతో ప్రయాసను కలిగించాయి. అయినా బహిరంగంగా తీవ్ర నిరసనలు వ్యక్తం కాలేదు. కానీ రెండవసారి అధికారానికి వచ్చిన తర్వాత 2019 చివరి నాటికి పరిస్థితి మారిపోయింది. ఎన్నికలలో బీజేపీ బలహీనతలు బయటపడటంతోపాటు, ప్రభుత్వ విధానాల పట్ల సమాజంలో తీవ్ర నిరసనలు పెల్లుబుకుతున్నాయి. పౌరసత్వ సవరణ చట్టానికి ఇంతగా వ్యతిరేకత వ్యక్తమవుతుందని బీజేపీ నాయకత్వం ఊహించలేదు. ఈశాన్యంలో నిరసనలు భగ్గుమన్నాయి. ప్రపంచవ్యాప్త పోకడతో పాటు మోదీ విధానాలు మన దేశంలో ఆర్థికరంగంలో మందగమనానికి దారితీశాయి. 2019–20 జూలై – సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి (ఐదు శాతం నుంచి) 4.5 శాతానికి పడిపోయింది. వస్తు వినియోగం భారీగా తగ్గిపోయింది. ప్రైవేటు పెట్టుబడులు పెరుగడం లేదు. ఆటోమొబైల్ రంగం ఇరువై ఏండ్ల కాలంలో ఎన్నడూ లేనంతగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఆటోరంగంలోనే దాదాపు రెండున్నర లక్షల ఉద్యోగాలు పోయాయని అంచనా. మూడు వందల డీలర్‌షిప్‌లు మూతపడ్డాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు మొదలైన వాహనాల అమ్మకాలు క్షీణించాయి. మొత్తం ఉత్పత్తి రంగంలో పది లక్షల ఉద్యోగాలు పోయినట్టు పరిశ్రమల వర్గాలు చెబుతున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితి ఆందోళనకరంగా మారింది. త్వరిత వినియోగవస్తువుల డిమాండ్ తగ్గిపోయింది. 2019 సంవత్సరం ప్రధాని మోదీకి మళ్ళా అధికారం కట్టబెట్టి మోదాన్ని కలిగించినా ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మాత్రం సవాలు విసురుతున్నాయి. మోదీ మౌలిక సమస్యలను పరిష్కరించడానికి నడుం బిగిస్తారా ఇంకా భావోద్వేగాలు రెచ్చగొట్టే చర్యలు తీసుకుంటారా సందేహాల మధ్య 2019 వీడ్కోలుపలు కుతున్నది.

**జనగళం**

## నవ'వత్సర' ఆశాదీపిక




**నవ వత్సరం రెక్కలు విచ్చుకు**
మది ముంగిట వాలింది
మరిన్ని ఆశల రాశుల పోగేసింది
ఇకపై..
చెడుకు చరమగీతి పాడి
మంచికి తలు(ల)పులు తెరుద్దాం
సంకుచితత్వాల సమాధి చేసి
విశాల భావనకు ఊపిరిపోద్దాం
స్వార్థ చింతనల తుంచేసి
స్వేచ్ఛా 'జీవనా'నికు దారులు వేద్దాం
మూఢత్వ ముళ్ళ కంచెను తెంచి
మనిషితనాలకు 'పాదులు' తీద్దాం
అసమానతల అడ్డుగోడలు కూల్చి
ఆత్మీయతల 'పందిరి' వేద్దాం
ఆర్థిక బంధనాలు తెంచి
మానవ సంబంధాలు పురిపెడదాం
జడత్వ జాడల ఊడలు తుంచి
నవ చేతనకు 'చిగురు' తొడుగుదాం
అజ్ఞాన చిమ్మ చీకట్ల చిదిమి
విజ్ఞాన 'ప్రమిద' వెలిగిద్దాం
కోటి ఆశలతో..
కొత్త జీవితాల వెలిగిద్దాం
మేటి ఆశయాలతో..
క్రొంగొత్త 'ప్రపంచం' సృష్టిద్దాం
సౌఖ్యంగా..
సమైక్యంగా..
విశ్వ 'శాంతి' గీతాల పల్లవిద్దాం
నవ సంవత్సర కాలమంతా
ఆనంద 'సందడి' చేద్దాం...

**- కోడిగూటి తిరుపతి, 95739 29493**

**ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@ntnews.com Fax-040-23291118**

విశ్లేషణ



**పిట్టల రవీందర్**

# ఫిషరీస్ హబ్‌గా మిడ్ మానేరు

ఆధునిక విధానాలను అనుసరించి 'ఆక్వాకల్చర్' పద్ధతుల్లో చేపలను పెంచడంలో నీటినిలువ సామర్థ్యంతో పాటుగా చేపవిత్తనాలు (సీడ్), చేపల దాణా (ఫీడ్) ప్రధాన పాత్రను పోషిస్తాయి. ఒక కిలో చేపను పెంచడానికి కనీసం కిలోన్నర దాణా వేయాల్సి ఉంటుంది. అంటే పైన ప్రస్తావించిన జలాశయాలన్నింటిలో కలిపి ఏటా లక్ష టన్నుల చేపలను ఉత్పత్తి చేయాలంటే కనీసం లక్షన్నరటన్నుల దాణాను ఉత్పత్తి చేసుకోవాల్సి ఉంటుంది.

ప్రాణహిత గోదావరి నదీజలాల వినియోగంలో భాగంగా మానేరు ఉప నదిపై సిరిసిల్ల సమీపంలో నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేర్ రిజర్వాయర్) కాళేశ్వరం ప్రాజెక్టులన్నింటికీ ఒక అనుసంధానకర్తగానే కాకుండా మత్స్య పారిశ్రామికరంగం సర్వతోముఖాభివృద్ధికి ప్రధాన కేంద్రంగా విలసిల్లడానికి అనుకూలమైన అవకాశాలన్నీ కనిపిస్తున్నాయి. గోదావరి నదీ పరీవాహక ప్రాంతానికి భౌగోళికంగా మధ్యప్రాంతంలో ఉండటం, మానేరు నదిపైనే ఈ జలాశయాన్ని ఏర్పాటుచేయడం, ఒక వైపు శ్రీరాంసాగర్ భారీ ప్రాజెక్టు నుంచి వరదకాలువ ద్వారా అనుసంధానం కావడం, మరోవైపున ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించుకునేందుకు ఏర్పాటు కలిగి ఉండటం లాం టి అనేక సౌకర్యాల ఫలితంగా సంవత్సరం పొడవునా పూర్తిస్థాయి నీటిమట్టంతో నింపి ఉంచేందుకు వెసులుబాటును కలిగి ఉండటంతో ఈ జలాశయం పరీవాహకంలో మత్స్యరంగ అభివృద్ధికి అదనపు అవకాశాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, గోదావరి నదుల మధ్యన విస్తరించిన డెల్టాలోని కొల్లేరు పరీవాహకంలో కేంద్రీకృతమై న 'ఆక్వా' రంగం మాదిరిగానే మిడ్ మానేరు పరీవాహక ప్రాంతాన్ని దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'ఫిషరీస్ హబ్'గా తీర్చిదిద్దేందుకు అనేకమైన అంశాలు అనుకూలంగా కనిపిస్తున్నాయి.

గరిష్ఠ స్థాయి నీటి నిలువతో సుమారు 26 టీఎంసీల నీటిసామర్థ్యంతో ఇటీవలనే పూర్తిస్థాయిలో ఉనికిలోకి వచ్చిన మధ్యమానేరు జలాశయం 7872 హెక్టార్ల (19,680 ఎకరాలు) నీటి విస్తీర్ణాన్ని కలిగి సముద్ర మట్టానికి 318 మీటర్ల ఎత్తులో ఉన్నది. రిజర్వాయర్‌లో పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండుకున్నప్పుడు భూమి ఉపరితలం నుంచి సుమారు 30 మీటర్లలోతు, ప్రాజెక్టులో 10 టీఎంసీల నీరు ఉన్నప్పుడు 21 మీటర్ల, కనిష్ఠంగా ఐదు టీఎంసీల నీరు నిలువ ఉన్న సందర్భాల్లో 17 మీటర్ల లోతు ఉంటుంది. అందువల్ల అత్యాధునిక పద్ధతుల్లో చేపల పెంపకానికి ఈ ప్రాజెక్టు ఎంతో అనువైనదిగా మత్స్యశాఖ నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా 'కేజ్ కల్చర్' పద్ధతిలో చేపలను పెంచేందుకు ఈ జలాశయం చాలా ఉపయోగకరమైనదిగా వీరు చెబుతున్నారు. కేంద్ర జల సంఘం నిర్దేశాల ప్రకారం ఒక రిజర్వాయర్‌లోని ఒక శాతం నీటిని ఆధునిక పద్ధతుల్లో చేపలను పెంచేందుకు కేటాయించవచ్చు. అంటే మిడ్‌మానేర్ జలాశయానికి సంబంధించిన మొత్తం నీటి విస్తీర్ణంలో కనీసం 787 హెక్టార్ల నీటి విస్తీర్ణాన్ని 'కేజ్ కల్చర్' విధానంలో చేపలను పెంచేందుకు వినియోగించుకునే వెసులుబాటు ఉంది. ఒక్క యూనిట్ (10 పంజరాలు) కేజ్ కల్చర్‌ను ఏర్పాటుచేయడానికి 250 చదరపు మీటర్ల నీటి విస్తీర్ణం సరిపోతుంది. ఈ లెక్కన మిడ్ మానేరు జలాశయంలో చేపల ఉత్పత్తికి ఆమోదించిన నీటి విస్తీర్ణం కలిగిన 20 కిలోమీటర్ల పరిధిలో సుమారు రెండు వేల కేజ్ కల్చర్ యూనిట్లను నిర్వహించుకునేందుకు అవకాశం ఉన్నది. సగటున ఒక కేజ్ కల్చర్ యూనిట్ నిర్వహణకు ఐదుగురు సభ్యులు ఉపాధి పొందినా ఈ జలాశయంలో పూర్తిస్థాయిలో చేపల పెంపకం ఫలితంగా ప్రత్యక్షంగా కనీసం పదివేల మందికి శాశ్వత ఉపాధి లభిస్తుంది. వీటిద్వారా ఏటా సుమారు 50 వేల టన్నుల చేపలను ఉత్పత్తి చేయవచ్చు. వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో కనీసం ఆరు వేల కోట్లరూపాయలు ఉంటుంది. జలాశయంలోని ఒక్క నీటిచుక్కను వృథా చేయకుండా, ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక లక్ష్యాలకు ఎలాంటి విఘాతం కలుగకుండా వేలాదిమందికి అదనంగా ఉపాధిని అందిస్తూ, వేల కోట్ల రూపాయల విలువైన అదనపు ఉత్పత్తిని సాధించడం కంటే ప్రయోజనం ఇంకేముంటుంది?

మిడ్‌మానేర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఇప్పటికే నిర్మించుకున్న వరదకాలువ కూడా చేపల ఉత్పత్తికి ఎంతో అనువుగా ఉంటుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరు వరకు సుమారు 122 కిలో మీటర్ల మేరకు 43 మీటర్ల వెడల్పు, పదిమీటర్ల లోతును కలిగిఉన్న గోదావరి వరదకాలువలో ఎల్లకాలం కనీసం ఒక మీటరు నుంచి రెండు మీటర్ల లోతులో నీరు మూడు నుంచి నాలుగు నెలల పాటు నిరంతరంగా నిలువ ఉన్నప్పటికీ 'పెన్ కల్చర్' విధానంలో చేప పిల్లలను పెంచుకోవడానికి అవకాశం ఉంది. గడిచిన నాలుగేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సహకార సొసైటీలకు, మత్స్యశాఖ నిర్వహణలో ఉన్న చెరువుల్లోనూ, జలాశయాల్లోనూ ఉచిత చేపపిల్లలను సరఫరా చేస్తున్నది. వర్తమాన సంవత్సరంలో ఇప్పటికే సుమారు 66 కోట్ల చేపపిల్లలను పంపిణీ చేయడానికి సుమారు 80 కోట్ల రూపాయలను ఖర్చుచేసింది. ఇందులో మూడువంతుల చేప పిల్లలను ఆంధ్రా ప్రాంతం నుంచి దిగుమతి చేసుకోవడం జరిగింది. అందువల్ల ఈ వ్యయభారాన్ని తగ్గించుకోవడానికి, మరింత నాణ్యమైన చేప పిల్లలను స్థానిక పరిస్థితులకు తగినట్లుగా పెంచుకోవడానికి వరదకాలువ సౌలభ్యాన్ని వినియోగించుకునేందుకు అవకాశాలున్నాయి. తద్వారా చేపపిల్లల దిగుమతిలో ఎదురవుతున్న రవాణా ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, వందలాదిమంది మత్స్యకారులకు చేపపిల్లల పెంపకంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు వీలు కలుగుతుంది. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన 150 కోట్ల చేప పిల్లలను మానేరు పరీవాహక ప్రాంతంలోనే ఉత్పత్తి చేసుకునేందుకు వీలున్న మార్గాలను అన్వేషించవలసి ఉన్నది.

కాళేశ్వరం ప్రాజెక్టులకు ఎల్లంపల్లి ఒక నీటి సేకరణ కేంద్రంగా పనిచేస్తుండగా, మిడ్ మానేరు పంపిణీ జంక్షన్ లాగా ఉపయోగపడుతున్నది. అందువల్ల కాళేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టు లక్ష్యాలను నెరవేర్చడంలో ఈ జలాశయమే ప్రధాన పాత్రను నిర్వహిస్తున్నది. కాళేశ్వరం నీటి పారుదల ప్రాజెక్టుల్లో అత్యధిక నీటినిలువ (50 టీఎంసీలు) సామర్థ్యాన్ని కలిగి ఉండే మల్లన్నసాగర్ భారీ జలాశయంతో పాటుగా అనంతసాగర్ (మూడు టీఎంసీలు), రంగనాయకసాగర్ (మూడు టీఎంసీలు), మలక్‌పేట జలాశయం (మూడు టీఎంసీలు), ఎగువమానేరు జలాశయం (రెండున్నర టీఎంసీలు) నిర్మిస్తున్నారు. వీటన్నింటికీ కలిపి 60 టీఎంసీలకు పైగానే నీటిని మధ్యమానేరు జలాశయం నుంచే ఎత్తిపోయాల్సి ఉంటుంది. కొత్తగా నిర్మిస్తున్న ఈ జలాశయాలన్నింటిలోనూ చేపల పెంపకానికి అవకాశాలున్నాయి. ఈ ప్రాజెక్టుల నీటి నిలువ విస్తీర్ణంలో కనీసం మరో పదివేల హెక్టార్లు ఉంటుంది. ఈ జలాశయాలన్నింటిలో సంప్రదాయ చేపల పెంపకంతో పాటుగా ఆధునిక పద్ధతుల్లో చేపల పెంపకాన్ని నిర్వహించడం ద్వారా సంవత్సరానికి కనీసం మరో 50 వేల టన్నుల చేపలను ఉత్పత్తి చేసేందుకు అవకాశాలున్నాయి. అంటే మధ్యమానేరు జలాశయం నుంచి మల్లన్నసాగర్ వరకున్న జలాశయాలన్నింటిలోనూ కలిపి ఏడాదికి సగటున పదివేల కోట్ల రూపాయల విలువైన లక్ష టన్నుల మత్స్యసంపదను సృష్టించేందుకు అదనపు అవకాశాలు కలుగుతాయి. ఈ చేపల ఉత్పత్తికి అనుబంధంగా ఇంకా అనేకరకాలైన కుటీర, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పుకునేందుకు వీలు కలుగుతుంది.


ఆధునిక విధానాలను అనుసరించి 'ఆక్వాకల్చర్' పద్ధతుల్లో చేపలను పెంచడంలో నీటినిలువ సామర్థ్యంతో పాటుగా చేపవిత్తనాలు (సీడ్), చేపల దాణా (ఫీడ్) ప్రధాన పాత్రను పోషిస్తాయి. ఒక కిలో చేపను పెంచడానికి కనీసం కిలోన్నర దాణా వేయాల్సి ఉంటుంది. అంటే పైన ప్రస్తావించిన జలాశయాలన్నింటిలో కలిపి ఏటా లక్ష టన్నుల చేపలను ఉత్పత్తి చేయాలంటే కనీసం లక్షన్నరటన్నుల దాణాను ఉత్పత్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు మిడ్ మానేరు పరీవాహకంలో చేపల దాణాకు సంబంధించిన మిల్లులను నెలకొల్పుకునేందుకు అవకాశాలు లభిస్తాయి. ఉత్పత్తిచేసిన చేపలను మార్కెట్‌కు తరలించేందుకు వీలుగా ప్యాకింగ్, వాల్యూ ఆడిషన్, ఐస్ ఫ్యాక్టరీలు, ఇతర ప్రాంతాలకు చేరవేయడానికి అవసరమైన రవాణా సదుపాయాలు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, చేపలను కొంతకాలం పాటు నిలువ చేయడానికి అవసరమైన కోల్డ్‌స్టోరేజీ గిడ్డంగులు, లాంటి అనేక అనుబంధ అవసరాలు సమకూర్చుకోవడానికి అవకాశాలు కలుగుతాయి. ఆధునిక టెక్నాలజీని వినియోగించి చేపల నుంచి అనేకరకాలైన ఉప ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. చేప వ్యర్థాల నుంచి ఫిష్ కేక్, ఫిష్ మీల్, ఫిష్ చిప్స్, ఫిష్ పౌడర్, ఫిష్ ఆయిల్, ఫిష్ క్యాప్స్యూల్స్ లాంటి అనేక రకాలైన తినుపదార్థాలు, ముడి సరుకులు, మందులు తయారుచేయడానికి అవకాశాలున్నాయి. ఫిష్ ఫుడ్ ప్రాసెసింగ్ అనేది ఒక ప్రత్యేకమైన పరిశ్రమగా ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్నది. రెడీ టు కుక్, రెడీ టు ఈట్ లాంటి అనేక రూపాల్లో చేపల ఆహారం అందమైన పాకెట్ల రూపాలలో అందుబాటులోకి వస్తున్నది. వీన్నింటినీ నిర్వహించేందుకు అవసరమైన ఉద్యోగులు, కార్మికులు అవసరమవుతారు. వారికి అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శిక్షణా కేంద్రాలు నెలకొల్పవలసి ఉంటుంది. ఏ పరిశ్రమ అయినా అభివృద్ధి చెందాలన్నా, అన్నిరకాలుగా నిలదొక్కుకోవాలన్నా ఆ పరిశ్రమ నిర్వహణకు అవసరమైన ముడిసరుకులు (చేపలు) లభ్యమయ్యే ప్రదేశాలను ఎంపిక చేసుకోవడమే ప్రాథమికమనే సూత్రాలను అనుసరించి మిడ్‌మానేరు పరీవాహక ప్రాంతాన్ని ఒక ప్రతిష్ఠాత్మకమైన 'ఫిషరీస్ హబ్'గా అభివృద్ధి పరిచేందుకు అన్నిహంగులూ ఉన్నాయనడంలో అతిశయోక్తిలేదు!

**ఆధునిక టెక్నాలజీని వినియోగించి చేపలనుంచి అనేకరకాలైన ఉప ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. చేప వ్యర్థాల నుంచి ఫిష్ కేక్, ఫిష్ మీల్, ఫిష్ చిప్స్, ఫిష్ పౌడర్, ఫిష్ ఆయిల్, ఫిష్ క్యాప్స్యూల్స్ లాంటి అనేక రకాలైన తినుపదార్థాలు, ముడి సరుకులు, మందులు తయారుచేయడానికి అవకాశాలున్నాయి. ఫిష్ ఫుడ్ ప్రాసెసింగ్ అనేది ఒక ప్రత్యేకమైన పరిశ్రమగా ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్నది. రెడీ టు కుక్, రెడీ టు ఈట్ లాంటి అనేక రూపాల్లో చేపల ఆహారం అందమైన పాకెట్ల రూపాలలో అందుబాటులోకి వస్తున్నది.**

**(తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు)**

# కేసీఆర్ కళాదృష్టి

విశ్లేషణ



**అమ్మంగి వేణుగోపాల్**

'Beauty is Truth, Truth beauty'
– John Keats

మన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుగారిలో ఒక కళా హృదయం వుంది. వారి కవితా హృదయం సంగతి ప్రపంచ తెలుగు మహాసభల్లో అందరికీ తెలిసింది. కళాహృదయం సౌందర్య దృష్టికి మెరుగులు పెడుతుంది. ఇది సూక్ష్మ రూపంలోను, అనంత రూపంలోను సౌందర్యాన్ని అన్వేషిస్తుంది. కేసీఆర్ బృహత్ పథకాల స్వాప్నికులు. కాళేశ్వరం ప్రాజెక్టును ఒక బృహత్ ప్రాజెక్టుగా తీర్చిదిద్దటం వెనుక ఒక స్వాప్నికుని చిరకాల వాంఛ నెరవేరిందని చెప్పుకోవచ్చు. ఒక బృహత్ జలాశయాన్ని దర్శించటానికి, పది చిన్నచిన్న చెరువులను దర్శించటానికి తేడా ఉంది. గొప్ప ప్రాజెక్టు సందర్శనం ద్రష్ట మనసులో శాశ్వతంగా నిలిచిపోతుంది. సముద్రం లేని తెలంగాణకు బృహత్ జలాశయాలే సముద్రాలు! ప్రపంచం మూడువంతులు నీళ్లతో ఉంది. కానీ పౌర ప్రదేశాలు అట్లా లేవు. అయినా 'కోటి ఎకరాల మాగాణి మన తెలంగాణ' అన్నది కేసీఆర్ నినాదం.

హైదరాబాద్ నగరం ఒక చారిత్రక నగరం. కుతుబ్‌షాహీలు చాలా యుద్ధాలు చేశారు. ఔరంగజేబు తానీషాను ఓడించడంతో గోల్కొండ పతనమైంది. అట్లా గతంలో యుద్ధాల పడగనీడ చూసింది. వర్తమానంలో శాంతి వెన్నెల జాడ చూసింది. అందుకే ఈ చారిత్రక నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్ది ప్రపంచపటం మీద పెట్టాలన్నది కేసీఆర్ మహాస్వప్నం. ఈ కోణం నుంచి ఏ పరిపాలకుడు ఇంతవరకు ఆలోచించినట్లు లేదు. కులీ కుతుబ్‌షా పేరు శాశ్వతంగా నిలిచిపోవడానికి చార్మినార్ నిర్మాణమే కారణం. ఇటీవలి కాలంలో మళ్లీ చార్మినార్ పూర్వవైభవంలో కనిపిస్తున్నది. అదేదారిలో కొత్త సచివాలయ నిర్మాణం తలపెట్టినా, కొత్త అసెంబ్లీ నిర్మాణం తలపెట్టినా, ఆ ఆశయాల వెనుక ఉన్నది ఒక కళాహృదయం వున్న పరిపాలకుని సౌందర్య దృష్టే. ఆధునిక నిర్మాణంలో సౌందర్యం, సౌకర్యం, దృఢత్వం, కొత్తశైలి ప్రధాన అంశాలుగా కనిపిస్తాయి.

మూసీ పరీవాహక ప్రాంతంలో ఎంతమార్పు వచ్చిందో నగరవాసులకు ఉప్పల్ ప్రాంతం ప్రజలకు బాగా తెలుసు. దుర్గంధభూయిష్టమైన ఆ ప్రాంతం క్రమంగా నివాసయోగ్యమైంది. ఈ మధ్య సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. పదేండ్ల కిందట అక్కడ ప్లాట్లు కొనటానికి వెనుకంజ వేసేవారు. ఇటీవల ఉప్పల్ బగాయత్‌లో ప్లాట్లు 77 వేలకు గజం చొప్పున అమ్ముడయ్యాయంటే ఆశ్చర్యం వేస్తున్నది. దుర్గం చెరువు ఇప్పుడు కొత్తకు పాతకు మధ్య వంతెనగా మారి జనులకు కొత్త అనుభవాన్ని, అనుభూతిని ఇస్తున్నమాట నిజమే కదా!

గోల్కొండను పరిపాలించిన కుతుబ్‌షాహీ రాజులు కొందరు అక్కడ భవనాలు నిర్మించుకోవడానికి పౌరులను ప్రోత్సహించారు. ఫలితంగా కొన్ని సంవత్సరాలలో అద్భుత భవనాలు వెలిశాయి. హైదరాబాద్ నగరంలో ఎటు చూసినా గొప్ప కట్టడాలు కనిపించాలని, దేశంలోనే ఇది గొప్ప ఆధునిక నగరంగా గుర్తింపు పొందాలని కేసీఆర్ తపన. ప్రపంచాన్ని చూడటం వేరు, చూసిన ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం వేరు. కేసీఆర్ తాను చూసిన ప్రపంచంలోని మంచిని గ్రహించిన దార్శనికులు. ఆ మంచిని అమలుచేసే అవకాశం వారికి చరిత్ర అందజేసింది.

ఇటీవలి మెట్రో రైలు రవాణా సౌకర్యంతో పాటు ప్రయాణికులకు కొత్త అనుభవాన్నిస్తున్నది. కిందినుంచి చూసేవారికి రెప్పపాటులో మెరుపులు చిమ్ముతూ పోతున్న గగనమణిహారాన్ని తలపింపజేస్తున్నది అందుకే మెట్రో ప్రాజెక్టును నగరం నలువైపులా విస్తరింపజేయాలని కేసీఆర్ కృషి చేస్తున్నారు.

యాదాద్రిని ఒక బృహత్ ఆలయంగా నిర్మించటం వెనుక కేసీఆర్ ఆధ్యాత్మిక దృష్టికి సౌందర్య తాత్త్వికత తోడయింది. సాధారణంగా భక్తులు దైవం మీద విశ్వాసంతో వస్తుంటారు. దీనికి శిల్పసోయగం, ఆధునిక శైలిలో నిర్మితమైన భవనాలు, శ్రమను దూరం చేసే ఏర్పాట్లు, నిరంతర ఆధ్యాత్మిక వాతావరణం తోడయితే భక్తులకు చిరస్మరణీయమైన అనుభవంగా నిలిచిపోతుంది. ఈ ప్రణాళిక విజయవంతమైన తర్వాత భక్తుల సంఖ్య రెట్టింపు కావటం, విశ్వవ్యాప్తంగా ఖ్యాతిగడించటం ఖాయం.

'వనమహోత్సవం' పేరుతో మా చిన్నప్పుడు ఒకట్రెండు రోజులు మొక్కలు నాటేవాళ్లం. శ్రద్ధ ఉన్న ఉపాధ్యాయులు వాటి చుట్టూ కంప నాటించి విద్యార్థులతో నీళ్లు పోయించేవారు. అట్లా బతికినవి బతికేవి! ఇప్పుడు కేసీఆర్ హయాంలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటడం కాదు, వనాలను పెంచుతున్నారు. చెట్టుకు మనిషికి అవినాభావ సంబంధం ఉన్నది. మానవ జీవన క్రియ అంతా చెట్టుతో పోలి ఉంది. మొగ్గతొడిగి, పుష్పించి, ఫలదీకరించటంతో పోలి ఉంది. చెట్టు సజీవ చైతన్యానికి తిరుగులేని ఉదాహరణ. ఇంటిముందు పూలగుత్తులతో ఒక చెట్టు కనిపిస్తే ఇంటి అందం పెరుగుతుంది. ఇప్పుడు పర్యావరణ సమతూకం కోసం, వర్షపాతం పెరుగుదల కోసం చెట్ల పెంపకం అత్యవసరమైంది. హరితహారం కార్యక్రమంతో పాటు గ్రీన్‌ఛాలెంజ్ పేరిట ప్రతిరోజూ పైరుపచ్చనివార్తలు పత్రికల్లో వస్తున్నాయి. అట్లా కేసీఆర్ తలపెట్టిన పనుల్లో కళాహృదయంతో పాటు దైనందిన జీవితంలో ప్రజలకు ఉపయోగపడాలన్న ఆచరణాత్మక ఆలోచనలు కనిపిస్తున్నాయి.

తెలంగాణ అస్తిత్వం శాశ్వతమైనది. ఇప్పటికే పలు రాష్ట్రాల నుంచి రోజూ వేల సంఖ్యలో హైదరాబాద్‌కు ప్రజలు వలస వస్తున్నారు. శివారు ప్రాంతాలన్నీ కిక్కిరిసి పోతున్నాయి. తాము వదిలివచ్చిన ప్రదేశం కంటే హైదరాబాద్ గొప్పగా వుందన్న భావం వారికి కలిగితే అది తెలంగాణకే గర్వకారణం. నిన్నటి నిర్మాణం ఈనాటి చరిత్రలో భాగమైనట్లే, ఈనాడు కేసీఆర్ తలపెట్టిన నిర్మాణం రేపటి చరిత్రలో భాగమవుతుంది.

**తెలంగాణ అస్తిత్వం శాశ్వతమైనది. ఇప్పటికే పలు రాష్ట్రాల నుంచి రోజూ వేల సంఖ్యలో హైదరాబాద్‌కు ప్రజలు వలస వస్తున్నారు. శివారు ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోతున్నాయి. తాము వదిలివచ్చిన ప్రదేశం కంటే హైదరాబాద్ గొప్పగా వుందన్న భావం వారికి కలిగితే అది తెలంగాణకే గర్వకారణం. నిన్నటి నిర్మాణం ఈనాటి చరిత్రలో భాగమయినట్లే, ఈనాడు కేసీఆర్ తలపెట్టిన నిర్మాణం రేపటి చరిత్ర భాగమవుతుంది.**

**(వ్యాసకర్త: కాళోజీ నారాయణరావు పురస్కార గ్రహీత)**

Printed and Published by Damodar Rao Divakonda, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: Katta Shekar Reddy. Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.

## ఫ్లూట్ వాయించిన ఇస్రో శాస్త్రవేత్త కృష్ణన్

- అభినందించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, అధికారులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** నిత్యం శాస్త్ర, సాంకేతికతతో కుస్తీ పడే సైంటిస్టుల గురించి మనం వింటుంటాం. వాళ్లు ఎల్లప్పుడూ ప్రయోగాల గురించే ఆలోచిస్తుంటారని భావిస్తుంటాం. కానీ తనకు శాస్త్ర, సాంకేతికతతోపాటు సంగీతంలోనూ ప్రావీణ్యం ఉన్నదని నిరూపించుకున్నారు ఇస్రోకు చెందిన సైంటిస్ట్ కున్ని కృష్ణన్. ఇటీవల ఇస్రో కార్యాలయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, ఇస్రో అధికారుల సమావేశం జరిగింది. చాలా సీరియస్‌గా కొనసాగిన ఈ సమావేశం చివరికి వచ్చే సరికి ఆహ్లాదకరంగా మారింది. 'వాతాపి గణపతిం భజే' పాటను కున్ని కృష్ణన్ ఫ్లూట్ ద్వారా పాడారు. ఎక్కడ కూడా తడబడకుండా మధురంగా ఆయన పాడిన తీరు అక్కడ ఉన్న వారిని కట్టిపడేసింది. ఈ మధురగానానికి ఎంపీ జైరాం రమేశ్ మైమరచిపోయారు. ఈ సమావేశంలో ఇస్రో చైర్మన్ శివన్ కూడా పాల్గొన్నారు. అనంతరం కున్ని కృష్ణన్ పాటను



జైరాం రమేశ్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఈ వీడియోకు నెటిజన్లు కూడా ఫిదా అయిపోతున్నారు. ప్రస్తుతం కున్ని కృష్ణన్ బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

### ప్రధాని నివాస ప్రాంగణంలో
## స్వల్ప అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ:** ప్రధాని నివాస ప్రాంగణంలో సోమవారం స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. ఢిల్లీలోని లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని మోదీ అధికార నివాస సముదాయంలో ప్రత్యేక రక్షణ బృందం (ఎస్పీజీ) కార్యాలయంలో రాత్రి ఏడు గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు ప్రధాని కార్యాలయం పేర్కొన్నది. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటు చేసుకున్నదని, మంటలు అదుపులోకి వచ్చాయని తెలిపింది.

## పాన్-ఆధార్ అనుసంధాన గడువు పెంపు

- 2020 మార్చి 31 వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ:** పర్మినెంట్ అకౌంట్ నంబర్ (పాన్), ఆధార్ నంబర్ అనుసంధాన గడువును కేంద్రం మరోసారి పెంచింది. డిసెంబర్ 31తో ముగియనున్న ఈ గడువును 2020 మార్చి 31 వరకు పొడిగించింది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఈ మేరకు సోమవారం అధికారికంగా వెల్లడించింది. 'ఆదాయం పన్ను చట్టం 1961 సెక్షన్ 139ఏఏ, సబ్ సెక్షన్ 2 అనుసరించి పాన్-ఆధార్ అనుసంధాన తుది గడువు డిసెంబర్ 31 నుంచి 2020 మార్చి 31 వరకు పొడిగించబడింది' అని ట్విట్టర్‌లో పేర్కొంది. కాగా, పాన్-ఆధార్ అనుసంధాన గడువును పొడిగించడం ఇది ఎనిమిదోసారి. ఆధార్ రాజ్యాంగబద్ధంగా చెల్లుతుందని గత ఏడాది సెప్టెంబర్‌లో సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఐటీ రిటర్న్ దాఖలుకు పాన్-ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని పేర్కొంది. ఈ నేపథ్యంలో 2017 జూలై 1 నాటికి పాన్ నంబర్ కలిగిన ప్రతి ఒక్కరు ఆధార్ నంబర్ పొందేందుకు అర్హులని సీబీడీటీ తెలిపింది. అలాగే ఆధార్ నంబర్‌ను ఆదాయం పన్ను అధికారులకు




విధిగా తెలియజేయాలని, ఈ మేరకు రెండింటిని అనుసంధానం చేసుకోవాలని సూచించింది. పాన్ నంబర్‌ను ఐటీ శాఖ కేటాయించనుండగా, ఆధార్ నంబర్‌ను భారత విశిష్ఠ గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) జారీ చేస్తుంది.



# నేవీలో 'సోషల్'పై నిషేధం



- వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వాడొద్దంటూ ఆదేశాలు
- నౌకాదళ స్థావరాలు, నౌకలు, డాక్‌యార్డుల్లో స్మార్ట్‌ఫోన్లపైనా ఆంక్షలు
- ఇటీవలి హనీట్రాప్ నేపథ్యంలో నిర్ణయం

**న్యూఢిల్లీ:** గూఢచర్యానికి పాల్పడుతున్నారన్న ఆరోపణలపై ఇటీవల ఏడుగురు నావికులు అరెస్టు కావడం తీవ్ర కలకలం రేపింది. దీంతో గూఢచర్యం విషయాన్ని తీవ్రంగా పరిగణించిన నౌకాదళం కీలక నిర్ణయం తీసుకుంది. నౌకాదళానికి చెందిన సిబ్బంది వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లాంటి సోషల్ మీడియా యాప్‌లను వాడొద్దంటూ ఆదేశాలు జారీ చేసింది. అంతేగాక నావికాదళానికి చెందిన అన్ని స్థావరాలు, నౌకలు, డాక్‌యార్డుల్లో స్మార్ట్‌ఫోన్ల వినియోగంపై నిషేధం విధించింది. నౌకాదళానికి చెందిన కొందరు సిబ్బంది గూఢచర్యానికి పాల్పడుతున్నారన్న సమాచారం మేరకు కేంద్ర నిఘా సంస్థ, నౌకాదళ నిఘా సంస్థ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిఘా విభాగం ఇటీవల దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. నౌకాదళానికి చెందిన కీలక సమాచారాన్ని.. నౌకలు, జలాంతర్గాములు ఎక్కడెక్కడ ఉన్నాయన్న విషయాన్ని పాకిస్థాన్‌కు చేరవేసినట్లు గుర్తించిన నిఘా విభాగం అధికారులు ఏడుగురు నావికులను, ఒక హవాలా ఆపరేటర్‌ను అరెస్టు చేశారు. 2017లో నౌకాదళంలో చేరిన ఈ ఏడుగురు ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఓ మహిళ మాయ మాటలకు (హనీట్రాప్) లొంగిపోయి నావికాదళానికి చెందిన కీలక సమాచారాన్ని చేరవేశారు. ఈ విషయం దర్యాప్తులో బయటపడటంతో విశాఖపట్నంలో పనిచేస్తున్న ముగ్గురిని, కార్వార్ నౌకాదళ స్థావరంలో ఇద్దరిని, ముంబై నౌకాదళ స్థావరంలో ఇద్దరు సిబ్బందిని, ఈ ఏడుగురితో సంబంధమున్న ఓ హవాలా ఆపరేటర్‌ను అరెస్ట్ చేశారు.

### ఏమిటి ఈ హనీట్రాప్?

భారత రక్షణ శాఖకు చెందిన కీలక సమాచారాన్ని సేకరించడానికి ఆ శాఖ సిబ్బందిపై శత్రుదేశాలు విసిరే వలపు వలే హనీట్రాప్. ఇందుకుగాను ఆయాదేశాలు యువతులను ఎరగా ఉపయోగిస్తుంటాయి. ఈ యువతులు తొలుత రక్షణ శాఖ సిబ్బందితో సోషల్ మీడియాలో పరిచయం పెంచుకుంటారు. తర్వాత లైంగిక పరమైన మెసేజ్‌లు పంపుతారు. దీంతో సిబ్బంది ఆ యువతుల మాయ లో పడిపోతారు. తర్వాత రక్షణ శాఖకు చెందిన సమాచారాన్ని తమకు ఇవ్వాలని యువతులు కోరుతారు. ఇవ్వకపోతే తమతో జరిపిన మెసేజ్ చాటింగ్‌లను బయటపెడుతామని బెదిరిస్తారు. దీంతో భయపడిన సిబ్బంది రక్షణ శాఖకు చెందిన సమాచారాన్ని వారికి చేరవేస్తారు. ఇలా వలపు వలలో పడటాన్నే హనీట్రాప్ అంటారు.

# సీడీఎస్‌గా బిపిన్ రావత్

- ఆర్మీ చీఫ్‌కు దేశ అత్యున్నత సైనిక హోదా
- ఖరారు చేసిన కేంద్ర ప్రభుత్వం
- మొదటి రక్షణదళాల అధిపతిగా రికార్డు సృష్టించనున్న రావత్
- నేడు సైన్యాధిపతిగా రిటైర్.. రేపట్నుంచి సీడీఎస్‌గా బాధ్యతలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ భారత తొలి రక్షణదళాల అధిపతిగా (చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్-సీడీఎస్) నియమితులయ్యారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం ఆయన పేరును ఖరారు చేసింది. రావత్ మంగళవారం ఆర్మీ చీఫ్‌గా పదవీ విరమణ చేయనున్నారు. ఒక్కరోజు ముందే కేంద్రం ఆయనకు రక్షణ రంగ అత్యున్నత హోదా కట్టబెట్టడం విశేషం. బిపిన్ రావత్ జనవరి 1వ తేదీ నుంచి సీడీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. మూడేండ్లపాటు ఆ పదవిలో కొనసాగుతారు. సైన్యంలోని నేవీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ చీఫ్‌లకు పై హోదాలో ఆయన కొనసాగుతారు. త్రివిధ దళాలైన నౌకాదళం, సైన్యం, వైమానికదళం మధ్య సమన్వయం పెంచడం సీడీఎస్ బాధ్యత. రక్షణ రంగ వ్యవహారాలకు సంబంధించి ప్రభుత్వానికి సలహాదారుగా ఉంటారు. అంతేకాకుండా రక్షణమంత్రిత్వ శాఖ పరిధిలో ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన రక్షణరంగ వ్యవహారాల శాఖకు అధిపతిగా కొనసాగుతారు. త్రివిధ దళాలకు సంబంధించిన ఆయుధాల కొనుగోలు, శిక్షణ, సిబ్బంది, మిలిటరీ కమాండ్ల వ్యవస్థల మార్పులు, చేర్పులు వంటివి సీడీఎస్ ఆధ్వర్యంలో జరుగనున్నాయి. నిరర్థక వ్యయాన్ని తగ్గించడంతోపాటు అవినీతి జరుగకుండా చూడాల్సి ఉంటుంది.

**దశాబ్దాలుగా ప్రయత్నాలు**

సైన్యంలోని మూడు విభాగాలకు వేర్వేరుగా అధిపతులు ఉన్నారు. అయితే త్రివిధ దళాల మధ్య సమన్వయం కోసం ముగ్గురిపై ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని 1982 జూన్ 2న అప్పటి జనరల్ కేవీ కృష్ణారావు అభిప్రాయపడ్డారు. 1999 కార్గిల్ యుద్ధం తర్వాత సైనిక వ్యూహాలపై సమీక్షించేందుకు నియమించిన మంత్రుల కమిటీ.. 'చీఫ్ ఆఫ్ డిఫెన్స్'ను నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. 2001లో ఈ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి చేరింది. అప్పటి నుంచి దాదాపు రెండు దశాబ్దాలుగా సీడీఎస్ పదవి ప్రతిపాదనలకే పరిమితమైంది. దీనిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం అమలు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగిస్తూ దేశానికి త్వరలోనే సీడీఎస్‌ను నియమిస్తామని ప్రకటించారు. ఈ నెల 24న కేంద్ర ప్రభుత్వం అధికారికంగా సీడీఎస్ పదవిని ఏర్పాటు చేసింది. సీడీఎస్ అధికారాలు, బాధ్యతలు తదితర అంశాలతో ప్రకటన విడుదల చేసింది. త్రివిధ దళాల్లో నాలుగు నక్షత్రాల హోదా కలిగిన అధికారిని సీడీఎస్‌గా నియమిస్తామని తెలిపింది. ఆ తర్వాత సీడీఎస్ పదవీ విరమణ వయసును 65 ఏండ్లుగా నిర్ధారించింది. ప్రస్తుతం త్రివిధ దళాధిపతుల పదవీ విరమణ వయసు 62గా ఉన్న నేపథ్యంలో.. సీడీఎస్ మూడేండ్లపాటు కొనసాగనున్నారు. సీడీఎస్‌కు మిగతా త్రివిధ దళాల అధిపతులతో సమానంగా జీతభత్యాలు ఉంటాయి.

**పదవీ విరమణకు ముందు బహుమతి**

బిపిన్ రావత్ ఉత్తరాఖండ్‌లోని పౌరిలో 1958 మార్చి 16న జన్మించారు. రావత్ తండ్రి లెఫ్టినెంట్ జనరల్ లక్ష్మణ్ సింగ్ రావత్ కూడా సైన్యంలో పనిచేశారు. బిపిన్ రావత్ సిమ్లాలోని సెయింట్ ఎడ్వర్డ్ స్కూల్‌లో చదువు ప్రారంభించి ఉన్నత విద్యనభ్యసించారు. 1978లో డిసెంబర్ 16న సైన్యంలో చేరారు. తన తండ్రి పనిచేసిన 11-గోర్ఖా రైఫిల్స్‌లోనే ఆయన కూడా సిపాయిగా చేరారు. అనేక కీలక ఆపరేషన్లలో పాల్గొన్నారు. అంచెలంచెలుగా ఎదిగి 2016 డిసెంబర్ 31న సైన్యాధిపతిగా నియమితులయ్యారు. మూడేండ్ల అనంతరం మంగళవారం పదవీ విరమణ చేయనున్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలపాటు సైన్యానికి సేవలందించిన రావత్.. అనేక మెడల్స్ అందుకున్నారు. సీడీఎస్‌ను నియమిస్తామని ఈ ఏడాది ఆగస్టు 15న ప్రధాని మోదీ ప్రకటించినప్పటి నుంచీ బిపిన్ రావత్ పేరు బలంగా వినిపిస్తున్నది. దీనికితోడు ఈ నెలలోనే సీడీఎస్‌ను ఏర్పాటు చేయడం, విధివిధానాలు ఖరారుచేయడంతో రావత్ పేరు దాదాపు ఖాయమైంది. పదవీ విరమణకు ఒక్కరోజు ముందు రావత్‌ను సీడీఎస్‌గా నియమించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం బహుమతి అందించింది.


### నేడు సైన్యాధిపతిగా బాధ్యతలు చేపట్టనున్న నరవాణె



సైన్యాధిపతిగా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణె మంగళవారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు సైన్యాధిపతిగా పనిచేసిన బిపిన్ రావత్ పదవీవిరమణ చేస్తుండటంతో ఆయన స్థానంలో నరవాణె బాధ్యతలు చేపడుతారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ మిలిటరీ అకాడమీ పూర్వ విద్యార్థి అయిన నరవాణె సైన్యంలో పలు హోదాలో పనిచేశారు. ఆయన పనితీరుకు ప్రభుత్వం పలు పురస్కారాలతో సత్కరించింది.

### తాలిబన్ ముఖ్యనేత
## సైఫుల్లా హతం

ఆఫ్ఘన్‌లో కాల్చిచంపిన సాయుధులు



**ఇస్లామాబాద్:** ఆఫ్ఘనిస్థాన్‌లో జరిగిన సాయుధుల దాడిలో కరుడుగట్టిన తాలిబన్ కమాండర్ క్వారి సైఫుల్లా మెహసూద్ హతమాయ్యడు. ఖోస్ట్ రాష్ట్రం గులూన్ శిబిరం బయ ట ఆఫ్ఘన్ తాలిబన్లకు చెందిన స్థానిక వేర్పాటువాద గ్రూపు హక్కానీ జరిపిన కాల్పుల్లో మెహసూద్ మరణించాడు. 2015లో 45 మందిని పొట్టబెట్టుకున్న కరాచీ బస్‌దాడిలో మెహసూద్ ప్రధాన నిందితుడు. 2019లో ఖైబర్ ఫక్తుంఖ్వా, ఉత్తర, దక్షిణ వజీరిస్థాన్ జిల్లాల్లో తన గ్రూప్ 75 ఉగ్రదాడులకు పాల్పడినట్టు ఇటీవల మెహసూద్ స్వయం గా ప్రకటించాడు.

### తాలిబన్ల దాడిలో 17 మంది సైనికుల మృతి

**కాబూల్:** ఉత్తర ఆఫ్ఘనిస్థాన్‌లో జరిగిన తాలిబన్ల దాడిలో ప్రభుత్వ అనుకూల దళాల సైనికులు 17 మంది మృతి చెందినట్టు ఆ దేశ అధికారులు ఆదివారం చెప్పారు. శనివారం రాత్రి స్థానిక మిలీషియా కమాండర్ లక్ష్యంగా జరిపిన దాడిలో అతడు సురక్షితంగా తప్పించుకున్నట్టు తఖర్ రాష్ట్ర గవర్నర్ జావేద్ హజ్రి పేర్కొన్నారు. రక్షణ/ అంతర్గత శాఖ ఆధ్వర్యంలో స్థానిక మిలీషియా సభ్యులు మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తారు. ఈ దాడికి తమదే బాధ్యత అని తాలిబన్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ప్రకటించారు.

# భిన్న రూపాల్లో సీఏఏ నిరసనలు

- కోల్‌కతాలో హిందూ పూజారుల ధర్నా
- పోలీసుల అకృత్యాలపై ఢిల్లీలో నిరసన తెలిపిన లెఫ్ట్ పార్టీలు



ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న నిరసనకారులు

**కోల్‌కతా/ న్యూఢిల్లీ/ చెన్నై/ సిమ్లా, డిసెంబర్ 30:** పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), ప్రతిపాదిత జాతీయ పౌర జాబితా (ఎన్నార్సీ)కి వ్యతిరేకంగా వివిధ వర్గాల ప్రజలు, విద్యార్థులు భిన్న రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా నగర నడిబొడ్డున సుమారు 100 మంది హిందూ పూజారులు సోమవారం నిరసనకు దిగారు. మయో రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద బైఠాయించిన పూజారులు సీఏఏ, ఎన్నార్సీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాకు 'పశ్చిమ బంగా సంఘటన్ బ్రాహ్మిణ్ ట్రస్ట్' నాయకత్వం వహించింది. జామియా మిలియా ఇస్లామియా, అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసుల చర్యను నిరసిస్తూ కోల్‌కతాలోని సెయింట్ జావియర్ కళాశాల విద్యార్థులు మౌన ప్రదర్శన చేపట్టారు. ఢిల్లీలో లెఫ్ట్ పార్టీల ఆధ్వర్యంలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా సాగింది. కొన్ని రోజులుగా సీఏఏ, ఎన్నార్సీలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఆందోళనకారులపై పోలీసుల దమనకాండకు నిరసనగా ఈ ధర్నా చేశారు.

**స్టాలిన్ ఇంటిముందు ముగ్గుతో నిరసన**

చెన్నైలోని డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ నివాసం సీఏఏ, ఎన్నార్సీ వ్యతిరేక ఆందోళనకు సోమవారం కేంద్రమైంది. ఆయన ఇంటిముందు 'సీఏఏ-ఎన్నార్సీ వెండాం(అవసరం లేదు/ వద్దు)' అని పేర్కొంటూ ముగ్గు వేశారు. మరోవైపు రైల్వే ఆస్తులను ధ్వంసం చేసిన సీఏఏ వ్యతిరేక ఆందోళనకారుల నుంచే పరిహారం వసూలు చేస్తామని రైల్వే బోర్డు చైర్మన్ వినోద్ కుమార్ యాదవ్ తెలిపారు.

# పౌర చట్టానికి మద్దతుగా మోదీ ప్రచారం

- జగ్గీ వాసుదేవ్ వీడియో ఆధారంగా నిరసనకారులపై విమర్శలు
- సీఏఏ ఎవరి పౌరసత్వం రద్దు చేయదని వెల్లడి




న్యూయార్క్‌లో సీఏఏ అనుకూల ప్రదర్శన

**న్యూఢిల్లీ:** పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కి మద్దతుగా సోషల్ మీడియాలో ప్రధాని నరేంద్రమోదీ ప్రచారాన్ని ప్రారంభించారు. మోదీ తన ప్రచారానికి మద్దతుగా 'సీఏఏలోని వివిధ అంశాలపై స్పష్టమైన వివరణను వినండన్న సద్గురు జగ్గీ వాసుదేవ్ వీడియోను వీక్షించండి. ఈ వీడియోలో చారిత్రక సమాచారం, మన మధ్య గల సోదరభావం, సంస్కృతిలోని ముఖ్యాంశాలను సద్గురు జగ్గీ వాసుదేవ్ అందుబాటులోకి తెచ్చారు' అని మోదీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా 'ఇండియా సపోర్ట్స్ సీఏఏ (#IndiaSupportsCAA)' అనే హ్యాష్‌ట్యాగ్‌తో పాక్, ఆఫ్ఘన్, బంగ్లాదేశ్ దేశాల్లో మత హింసను భరించలేక వలస వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం కల్పించడానికే సీఏఏ అమలులోకి తెచ్చామని పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి-బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా కూడా జగ్గీ వాసుదేవ్ వీడియోను ట్వీట్ చేశారు. అంతకుముందు సీఏఏకు మద్దతుగా బీజేపీ సోషల్ మీడియాలో ప్రచారాన్ని ప్రారంభించింది. హైదరాబాద్‌లో సీఏఏకు మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ప్రజా ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను ఉద్దేశించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జీ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సీఏఏ వల్ల దేశ పౌరులకు ఇబ్బంది లేదన్నారు. మరోవైపు న్యూయార్క్‌లో సీఏఏకు మద్దతుగా భారత సంతతి అమెరికన్లు ఆదివారం భారీ ప్రదర్శన జరిపారు.



## చర్చిలో నమాజ్!

**కొచ్చి:** మత సామరస్యాన్ని చాటడంలో కేరళ మరోసారి ప్రత్యేకతను చాటుకున్నది. పురాతన చర్చి ప్రాంగణంలో ఓ వైపు ముస్లింలు నమాజ్ జరుపుతుండగా.. మరోవైపు చర్చి లోపల ఫాదర్ సాయంకాల ప్రార్థనలు జరిపారు. కొత్తమంగళంలో శనివారం ఈ అరుదైన ఘటన జరిగింది. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మువట్టుపూజ నుంచి కొత్తమంగళం వరకు ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం నమాజు సమయానికి చెరియాపల్లిలోని పురాతన చర్చి వద్దకు ర్యాలీ చేరింది. దీంతో సమీపంలో మసీదు లేకపోవడంతో చర్చి ప్రాంగణంలో ప్రార్థనలు జరుపుకోవడానికి ఫాదర్ అనుమతినిచ్చారు.

### ఐదుగురు కశ్మీర్ నేతలకు విముక్తి

**శ్రీనగర్:** ఆర్టికల్ 370ని రద్దు చేసినప్పటి నుంచి గృహనిర్బంధంలో ఉన్న వారిలో ఐదుగురు రాజకీయ నాయకులను జమ్ముకశ్మీర్ అధికారులు సోమవారం విడుదల చేశారు. ఆర్టికల్ 370 రద్దు సందర్భంగా శాంతిభద్రతలను పరిగణనలోకి తీసుకున్న అధికారులు ప్రముఖ రాజకీయ నాయకులతోపాటు పలువురిని గృహ నిర్బంధంలో ఉంచారు. అయితే వీరిని విడుదల చేయడం వల్ల ఎలాంటి ప్రమాదం లేదని భావిస్తున్న అధికారులు దశలవారీగా విముక్తి కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఇష్ఫక్ జబ్బార్, గులాం నబీ భట్(ఎన్సీ), బషీర్ మిర్, జహూర్ మిర్, యాసిర్ రేషి(పీడీపీ)లను విడుదల చేశారు.

# మలుపుల భారతం!



అనూహ్య రాజకీయ మలుపులకు, చారిత్రాత్మక ఘట్టాలకు ఈ ఏడాది నిదర్శనంగా నిలిచింది. లోక్‌సభ ఎన్నికల్లో విస్పష్ట మెజార్టీ సాధించి బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చింది. కర్ణాటక, మహారాష్ట్రలలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఉత్కంఠను రేకెత్తించాయి. దశాబ్దాల నాటి అయోధ్య వివాదానికి ఈ ఏడాది తెరపడింది. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయంతీ సుకున్నది.మ రోవైపు, 'దిశ' ఉదంతం దేశాన్ని అట్టుడికించింది.

**● లోక్‌సభ ఎన్నికలు**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌లో ఈ ఏడాది ఏప్రిల్-మేలో సార్వత్రిక ఎన్నికల మహాక్రతువు ముగిసింది. 2014 ఎన్నికల ఫలితాలను తిరగరాస్తూ బీజేపీ అఖండ మెజార్టీ సాధించింది. 542 స్థానాలకుగానూ 303 స్థానాలను కైవసం చేసుకుంది. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒక పార్టీ సొంతంగా మెజార్టీ సాధించడం ఇదే తొలిసారి. నరేంద్రమోదీ రెండోసారి ప్రధాని పగ్గాలు చేపట్టారు. 2014తో పోలిస్తే కాంగ్రెస్ తన స్థానాలను మెరుగుపర్చుకున్నప్పటికీ, ఆ పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న రాహుల్‌గాంధీ తమ కుటుంబ కంచుకోట అయిన అమేథీలో ఓడిపోయారు. కేరళలోని వయనాడ్ నుంచి మాత్రం గెలుపొందారు.

**● అయోధ్య రాముడిదే!**

దశాబ్దాలుగా రగులుతున్న అయోధ్య వివాదానికి అత్యున్నత న్యాయస్థానం ఈ ఏడాది తెరదించింది. నవంబర్ 9న చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. రామమందిర నిర్మాణానికి మార్గం సుగమం చేస్తూ 2.77 ఎకరాల వివాదాస్పద స్థలాన్ని రామ్‌లల్లాకు అప్పగించింది. మరోవైపు, ముస్లింలకు మసీదు నిర్మాణానికి అయోధ్యలోనే ఐదెకరాల స్థలాన్ని ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**● అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు**

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఈ ఏడాది మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. ఇందుకోసం 124వ రాజ్యాంగ సవరణ చేశారు.

**● రక్తికట్టిన కర్ణాటకం..**

ఈ ఏడాది కన్నడ రాజకీయం రక్తికట్టింది. కాంగ్రెస్-జేడీఎస్‌కు చెందిన 17 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి సర్కారు కుప్పకూలింది. జోరుగా రిసార్టు రాజకీయాలు నడిచాయి. రెబల్ ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటువేయగా వారు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. బలపరీక్షలో బీజేపీ నెగ్గడంతో యెడియూరప్ప సీఎం అయ్యారు. ఉప ఎన్నికల్లోనూ బీజేపీ ఘన విజయం సాధించింది.

**● మహాడ్రామా**



మహారాష్ట్రలో పొలిటికల్ డ్రామా ఊహించని మలుపులు తిరిగింది. సీఎం పీఠం విషయంలో సయోధ్య కుదరకపోవడంతో బీజేపీతో తెగదెంపులు చేసుకున్న శివసేన.. ఎన్సీపీ, కాంగ్రెస్‌తో దోస్తీకట్టింది. శివసేన అధినేత ఉద్ధవ్‌ఠాక్రే సారథ్యంలో సంకీర్ణ సర్కారు కొలువుదీరింది. ఎన్సీపీలో తిరుగుబాటు చేసి అనూహ్యంగా బీజేపీకి మద్దతుపలికిన అజిత్ పవార్ తిరిగి సొంతగూటికి చేరారు.




**● ఆర్టికల్ 370 రద్దు..**

జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఆర్టికల్ 370ని రద్దు చేయడంతోపాటు రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా (జమ్ముకశ్మీర్, లఢఖ్) విభజిస్తూ ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఈ ఏడాది చోటుచేసుకున్న ముఖ్యమైన పరిణామం.

**● ఆర్థిక మందగమనం**

ఈ ఏడాది ఆర్థికవ్యవస్థ తిరోగమనంలో సాగింది. సెప్టెంబర్ క్వార్టర్‌లో జీడీపీ వృద్ధిరేటు.. ఆరేండ్ల కనిష్టస్థాయి 4.5 శాతానికి పడిపోయింది.

**● దిశ హత్యాచార ఘటన**

దిశ లైంగికదాడి, హత్య ఘటన దేశాన్ని కుదిపేసింది. తెలంగాణలోని శంషాబాద్‌లో వెటర్నరీ డాక్టర్‌పై నలుగురు యువకులు దారుణంగా లైంగికదాడికి పాల్పడి, అనంతరం హత్యచేశారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో పోలీసుల ఎదురుకాల్పుల్లో నిందితులు హతమయ్యారు.

**● పుల్వామా ఉగ్రదాడి.. బాలాకోట్ వైమానిక దాడులు**



ఫిబ్రవరి 14న జమ్ముకశ్మీర్‌లోని పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతీకారంగా అదే నెల 26న పాక్‌లోని బాలాకోట్‌లోనున్న ఉగ్ర శిబిరాలపై భారత్ బాంబుల వర్షం కురిపించింది. ఈ క్రమంలో వింగ్ కమాండర్ అభినందన్ పాక్ చెరకు చిక్కగా, అంతర్జాతీయ ఒత్తిడితో మూడ్రోజుల తర్వాత పాక్ ఆయనను భారత్‌కు అప్పగించింది.



హాంకాంగ్‌లో నిరసనకారులతో నిండిపోయిన ప్రధాన రహదారి (ఫైల్)

# ఎగిసిన ప్రజా ఉద్యమాలు

- ప్రజాస్వామ్య ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిన హాంకాంగ్
- మానవాళిని కలవరపెట్టిన అమెజాన్ కార్చిచ్చు
- ట్రంప్‌పై అభిశంసన.. పర్షియన్ గల్ఫ్‌లో యుద్ధమేఘాలు
- 2019లో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన ఘటనలు ఎన్నో

**న్యూఢిల్లీ:** మరికొన్ని గంటల్లో 2019 ముగియనున్నది. కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు ప్రపంచం సిద్ధమవుతున్నది. ఈ ఏడాది అంతర్జాతీయంగా పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. హాంకాంగ్ నుంచి భారత్ వరకు ప్రజా పోరాటాలు, ట్రంప్‌కు ముకుతాడు వేసే ప్రయత్నాలు, భారత్, బ్రిటన్‌లో ఎన్నికలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం వంటి ఘటనలు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి.

**● ట్రంప్ అభిశంసన**




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది అభిశంసనను ఎదుర్కొన్నారు. ట్రంప్ తన అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారంటూ అమెరికా ప్రతినిధుల సభలో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి ప్రతినిధుల సభ అనుకూలంగా ఓటువేసింది. తద్వారా అమెరికా చరిత్రలో అభిశంసన ఎదుర్కొన్న మూడో అధ్యక్షుడిగా నిలిచారు. జనవరిలో సెనేట్ ముందుకు అభిశంసన తీర్మానం రానున్నది.

**● అమెరికా-చైనా ఢీ**

అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం పతాక స్థాయికి చేరింది. చైనా వస్తువుల దిగుమతులపై ఈ ఏడాది మేలో ట్రంప్ భారీగా పన్నులు పెంచారు. సెప్టెంబర్ 1 నుంచి 300 బిలియన్ డాలర్ల విలువైన చైనా వస్తువులపై అదనపు పన్నులు మోపనున్నట్లు ప్రకటించారు. దీనికి ప్రతిగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆగస్టులో 75 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా దిగుమతులపై పన్నులు విధించారు.

**● హాంకాంగ్‌లో ప్రజా ఉద్యమం**

ఈ ఏడాది హాంకాంగ్‌లో జరిగిన ప్రజా ఉద్యమం ప్రపంచానికి స్ఫూర్తినందించింది. అనేక దేశాల్లో ఉద్యమాలకు ఊపిరిలూదింది. హాంకాంగ్‌కు చెందిన నిందితులను చైనాలో విచారించడానికి వీలుగా రూపొందించిన నేరస్థుల అప్పగింత బిల్లుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హాంకాంగ్ స్వయం ప్రతిపత్తికి ఇది విఘాతం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా చైనా వైఖరిపై హాంకాంగ్‌వాసుల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. లక్షల మంది రోడ్లమీదికి వచ్చారు. ఉద్యమం కొన్ని నెలలుగా కొనసాగుతున్నది. అనేక దేశాల్లోనూ ప్రజా ఉద్యమాలు కొనసాగాయి. ఫిబ్రవరిలో అల్జీరియా అధ్యక్షుడికి వ్యతిరేకంగా ప్రజలు రోడ్లెక్కారు. ఏప్రిల్‌లో సూడాన్‌వాసుల ఉద్యమం ఫలితంగా అధ్యక్షుడు ఒమర్ హసన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. హాంకాంగ్ స్ఫూర్తితో చిలి, ఇరాక్, లెబనాన్, బొలీవియా, నికరాగ్వా, రష్యాలోనూ ప్రజా ఉద్యమాలు జరిగాయి.



**● అమెజాన్ కార్చిచ్చు**

ఈ ఏడాది ప్రపంచాన్ని కదిలించిన ప్రధాన ఘటనల్లో అమెజాన్ కార్చిచ్చు కూడా ఒకటి. భూమి ఊపిరితిత్తులుగా పిలిచే అమెజాన్ మహారణ్యాల్లో లక్షల ఎకరాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. బ్రెజిల్‌లో రైతులు పంటకు నిప్పు పెట్టడంతో మొదలైన ఈ కార్చిచ్చు దాదాపు 25వేల చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. దాదాపు 80 వేల చోట్ల కార్చిచ్చులు చెలరేగాయి. ఈ దశాబ్దంలోనే అతిపెద్ద నష్టాన్ని మిగిల్చాయి.

**● కిమ్ అడ్డాలోకి ట్రంప్**

అణ్వాయుధాల అంశంలో ఉత్తర కొరియా-అమెరికా మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరింది. అయితే ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరుస్తూ ట్రంప్ ఈ ఏడాది జూన్ 30న ఉత్తరకొరియాలో అడుగుపెట్టారు. తద్వారా మొదటి అమెరికా అధ్యక్షుడిగా రికార్డు సృష్టించారు. ఉభయ కొరియాల సరిహద్దులో ఉన్న సైనిక రహిత ప్రాంతంలో ట్రంప్-కిమ్ చర్చలు జరిపారు. ఆ తర్వాత రెండుమూడుసార్లు ఇరు దేశాల ప్రతినిధులు చర్చలు జరిపినా ఫలితం తేలలేదు.

**● బ్రెగ్జిట్ చుట్టూ బ్రిటన్**

బ్రిటన్‌లో ఈ ఏడాదంతా బ్రెగ్జిట్ నామస్మరణే జరిగింది. ఈయూ నుంచి బయటికి వెళ్లాలని రెఫరెండంలో ప్రజలు తేల్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బ్రెగ్జిట్‌పై ఏకాభిప్రాయం సాధించడంలో విఫలమైన ప్రధాని థెరెసా మే రాజీనామా చేశారు. బోరిస్ జాన్సన్ ప్రధాని అయ్యారు. బ్రెగ్జిట్‌కు పార్లమెంట్‌లో అడ్డంకుల నేపథ్యంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లిన ఆయనకు ప్రజలు భారీ మెజార్టీ కట్టబెట్టారు. జనవరిలోగా బ్రెగ్జిట్‌కు ముగింపు పలుకుతామని బోరిస్ ప్రకటించారు.



## నరసింహావతారంలో భద్రాద్రి రామయ్య

పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా సోమవారం భద్రాద్రి రాముడు నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నరసింహస్వామి అవతారంలో స్వామివారిని అందంగా అలంకరించి పల్లకీపై నిత్యకల్యాణ మండపం వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మంగళ వారం స్వామివారు భక్తులకు వామనావతారంలో దర్శనమివ్వనున్నారు.
- భద్రాచలం, నమస్తేతెలంగాణ

## ఎములాడకు పోటెత్తిన భక్తజనం



వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. దేవస్థాన పరిసరాల్లో ఎటుచూసినా భక్తుల కోలాహలం కన్పించింది. వేకువజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. కోడెమొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భ గుడిలో ఆర్జితసేవలను రద్దు చేశారు. దాదాపు 40 వేల మందికిపైగా భక్తులు రాజన్నను దర్శించుకోగా, వివిధ సేవల ద్వారా సుమారు రూ.19 లక్షల ఆదాయం సమకూరినట్టు అధికారులు వెల్లడించారు.
- వేములవాడ కల్చరల్



## ఎర్ర బంగారానికి రికార్డు ధర

ఖమ్మంలో మిర్చి క్వింటాల్‌కు రూ 20,021

**ఖమ్మం వ్యవసాయం:** ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మిర్చికి సోమవారం రికార్డు ధర లభించింది. మార్కెట్ చరిత్రలోనే తేజా రకం కొత్త మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.20,021 పలికింది. సుమారు మూడు వేలకుపైగా బస్తాల మిర్చి మార్కెట్‌కు వచ్చింది. జెండాపాటలో ఖరీదుదారులు పోటీపడగా గరిష్ఠ ధర రూ.20 వేల మార్క్‌ను దాటింది. కనిష్ఠ ధర రూ.8 వేలు కాగా మధ్యరకం ధర రూ.17,700 పలికింది. తాలు రకం పంటకు క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.7 వేలు, కనిష్ఠంరూ.4వేలు పలికింది. జాతీయ మార్కెట్‌లో మిర్చికి మంచి డిమాండ్ ఉండటంతో ఆయా రాష్ర్టాలకు చెందిన వ్యాపారులు ఖమ్మం వ్యాపారుల సహకారంతో పోటీపడికొ నుగోలు చేశారు.

## గుడ్డెలుగు దాడిలో రైతుకు తీవ్రగాయాలు

**చందంపేట:** గుడ్డెలుగు దాడిలో ఓ రైతు తీవ్రంగా గాయపడిన ఘటన నల్లగొండ జిల్లా చందంపేట మండలంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. మండలంలోని పోగిళ్ల గ్రామానికి చెందిన జటావత్ కీమ తన పొలం వద్ద కాపలాకు వెళ్లి ఉదయం ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో గుడ్డెలుగు దాడిచేసింది. దాడిలో కీమ కుడికాలుకు తీవ్ర గాయాలయ్యాయి. తేరుకున్న కీమ ఎలుగుబంటిపై రాళ్లు రువ్వడంతో అడవిలోకి పారిపోయింది. కీమ అరుపులు విన్న స్థానికులు ఇంటికి తీసుకొచ్చి, చికిత్స నిమిత్తం 108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గ్రామ శివారులో ఎలుగుబంటి సంచరిస్తుండటంతో గొర్రెలకాపరులు, రైతులు భయాందోళనకుగు రవుతున్నారు.

## సమత కేసులో ఐదుగురు సాక్షుల విచారణ

**ఆదిలాబాద్, నమస్తేతెలంగాణ ప్రతినిధి:** సమత కేసులో సోమవారం ఆదిలాబాద్ ప్రత్యేక కోర్టులో సాక్షులను విచారించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులు షేక్ బాబా, షేక్ షాబొద్దీన్, షేక్ మగ్దూమ్‌లను పోలీసులు ప్రత్యేక కోర్టుకు తీసుకొచ్చారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఏడుగురిని విచారించాల్సి ఉండగా ఐదుగురు సాక్షులను మాత్రమే విచారించింది. అనంతరం నిందితులను పోలీసులు ఆదిలాబాద్ జైలుకు తరలించారు. కాగా మంగళవారం మరో ఐదుగురు సాక్షులనుకో ర్టు విచారించనున్నది.

## సీఎంకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టు

పెద్దమ్మగూడేనికి చెందిన వ్యక్తి అరెస్టు

**జిన్నారం:** సీఎం కేసీఆర్‌ను అగౌరవపరిచే వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం పంచాయతీలోని పెద్దమ్మగూడెంకు చెందిన గుర్రాల నరేశ్.. సీఎంను అగౌరవపరిచేలా మార్ఫింగ్ చేసిన వీడియోలను సోమవారం వాట్సాప్, ఇతర సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్ట్ చేశాడు. ఈ వీడియోలపై టీఆర్‌ఎస్ జిన్నారం గ్రామ అధ్యక్షుడు వీ నవీన్‌రెడ్డి జిన్నారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితుడిని అరెస్టు చేసినట్టు ఎస్సై సమియుజ్ జమా తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరినైనా కించపరిచేలా వీడియోలు పోస్టు చేస్తే చట్ట ప్రకారం చర్యలుతీ సుకుంటామనిహె చ్చరించారు.

## కూతుర్లతో అసభ్య ప్రవర్తన

తండ్రిపై కేసు నమోదు

**కోదాడ రూరల్:** తాగిన మైకంలో కూతుర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న తండ్రిపై పోక్సో కేసు నమోదైంది. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడలో జరిగింది. ఎస్సై రవీందర్ కథనం ప్రకారం.. పట్టణంలో నివాసముంటున్న ఓ టైలర్ పని చేసే వ్యక్తికి ఇద్దరు కుమార్తెలు. పెద్దకూతురికి వివాహం కాగా భర్తతో మనస్పర్థలు రావడంతో రెండేండ్లుగా పుట్టింట్లోనే ఉంటుంది. పెద్దకూతురు తండ్రికి సాయంగా టైలర్ పని చేస్తున్నది. ఏడాదికాలంగా తండ్రి మద్యం మత్తులో ఇద్దరు కుమార్తెల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తుండటంతో ఈనెల 28న వారు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేసి సోమవారం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం న్యాయస్థానం ఎదుట హాజరు పరచనున్నట్టు పోలీసులుతెలిపా రు.

# యాదాద్రికి ఉత్సవ శోభ

- జనవరి 6 నుంచి అధ్యయనోత్సవాలు
- అదేరోజు ముక్కోటి ఏకాదశి వేడుకలు
- తరలిరానున్న భక్తజనం



యాదాద్రి ఆలయం (ఇన్‌సెట్‌లో) శ్రీలక్ష్మీనరసింహ స్వామివారు



**యాదాద్రిభువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ఉత్సవాలకు ముస్తాబైంది. జనవరి ఒకటిన కొత్త సంవత్సర వేడుకలతో మొదలై.. జనవరి 6న ముక్కోటి ఏకాదశి, అదే రోజు శ్రీవారి అధ్యయనోత్సవాలు జరుగనుండటంతో ఆలయాధికారులు బాలాలయంలో ఏర్పాట్లు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా జనవరి 6న భక్తులకు ఉదయం 6.46 గంటలకు బాలాలయంలోని కల్యాణమండపం ద్వారం వద్ద వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నారు. అక్కడి నుంచి నేరుగా బాలాలయంలోని మూలమూర్తులను దర్శించుకుంటారు. స్వామివారి అనుబంధ ఆలయం పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోనూ ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అదే రోజు అధ్యయనోత్సవాలు ప్రారంభమై 11వ తేదీ ముగియనున్నాయి. ఈ మేరకు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టేందుకు వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఈవో గీత శాఖాధిపతులతో సమీక్షించారు.

### వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం



ఒకే వారంలో వస్తున్న మూడు ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్నాం. ఇందుకోసం అన్ని శాఖాధిపతులకు బాధ్యతలు అప్పగించాం. భక్తులు కోరుకున్నంత లడ్డు ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేశాం. ముక్కోటి ఏకాదశి, అధ్యయనోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ప్రధానార్చకులతో చర్చించాం. ప్రభుత్వ ఆదేశానుసారం ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తుల ఫ్లెక్సీలు, బ్యానర్లను నిషేధించాం.
- ఎన్ గీత, ఈవో, యాదాద్రి దేవస్థానం

### గుట్టకు భారీ భద్రత

- వెహికిల్ స్కానర్ల ఏర్పాటుకు రూ.8 కోట్లతో అంచనా
- బ్యాగ్ స్కానర్ల కోసం రూ.1.20 కోట్లు
- యాదాద్రి పరిసరాలను పరిశీలించిన పలు శాఖల అధికారులు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి భారీ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు పోలీసు, ఫైర్, ట్రాఫిక్ అధికారులు సోమవారం యాదాద్రిలో పర్యటించారు. వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఆలయ ఈవో గీతతో పోలీసు అధికారులు చర్చించారు. నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆలయానికి క్యూలైన్లు ఎక్కడ వస్తాయి?, ఎక్కడెక్కడ డీఎఫ్ఎండీలు ఏర్పాటు చేయాలి?, బ్యాగ్ స్కానర్లు ఎన్ని అవసరమవుతాయి?, కొండపైకి చేరుకునే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం కోసం తిరుమల తిరుపతి తరహాలో వాహనాల తనిఖీ స్కానర్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి?, అగ్ని ప్రమాదాలు జరుగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై పోలీసు అధికారులు సీఎం కేసీఆర్‌కు నివేదించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఇప్పటికే రాచకొండ సీపీ మహేశ్‌భగవత్, యాదాద్రి డీసీపీ నారాయణరెడ్డి పలు దఫాలుగా పర్యటించి పలు సూచనలు చేశారు. కొండ కింద అలిపిరి తరహాలో వెహికిల్ స్కానర్ ఏర్పాటు చేసేందుకు సుమారు రూ.8 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. కొండపైన ఏర్పాటు చేసే బ్యాగ్ స్కానర్ ఒక్కోటి రూ.40 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. అగ్ని ప్రమాదాల నివారణ కోసం ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ఇప్పటికే సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అడిషనల్ డీసీపీ పీ వెంకట్‌రెడ్డి, యాదాద్రి ఏసీపీ నర్సింహారెడ్డి, ఏఆర్ ఏసీపీ కిష్టయ్య, సిటీ సెక్యూరిటీ వింగ్ ఏసీపీ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ అశోక్ పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా కోదాడలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, యలమర్తి దశరథ రామిరెడ్డి, సురేశ్ తదితరులు సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. - కోదాడటౌన్



నాటుబాంబు పేలిన ప్రాంతం

## నాటుబాంబు పేలి ఒకరు మృతి

**ఉట్నూర్ రూరల్:** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఎక్స్‌రోడ్‌లో నాటు బాంబు పేలి ఒకరు మృతిచెందగా మరొకరికి గాయాలయ్యాయి. మహారాష్ట్రలోని యావత్‌మాల్ జిల్లా అర్నీ గ్రామానికి చెందిన మనిరాం (26), సనిరాం ఇద్దరు సోదరులు నాటు బాంబులను తీసుకొని ఆదిలాబాద్ నుంచి ఉట్నూర్‌కు బైక్‌పై వస్తున్నారు. ఈ క్రమంలో ఉట్నూర్ సమీపంలోని ఎక్స్‌రోడ్ వద్దకు రాగానే నాటుబాంబు ఒక్కసారిగా పేలింది. దీంతో మనిరాం శరీర భాగాలు సుమారు పది మీటర్ల దూరంలో చెల్లాచెదురుగా ఎగిరి పడ్డాయి. తీవ్రంగా గాయపడిన సనిరాంను ఉట్నూర్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. మృతుడి శరీర భాగాలను సేకరించి దవాఖానకు తరలించారు. డీఎస్పీ డేవిడ్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## పెండ్లి ఇష్టంలేక నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**మద్దూరు:** పెండ్లి ఇష్టం లేక మనస్తాపానికి గురైన నర్సింగ్ విద్యార్థిని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం రాత్రి సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని తండాలో చోటుచేసుకున్నది. పాడ్య-ఈర్య తండాకు చెందిన బాదావత్ కమల-రాములు దంపతుల కూతురు శైలజ(19) హుస్నాబాద్‌లోని ఓ నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది. ఈ క్రమంలో పెండ్లి చేసుకోవాలని శైలజను ఆమె తల్లిదండ్రులు ఒత్తిడి తెస్తున్నారు. తాను చదువుకుంటానని, ఇప్పుడే పెండ్లి ఇష్టం లేదని చెప్పినా వినకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైంది. ఆదివారం సాయంత్రం ఇంట్లో పురుగుల మందు తాగి, అపస్మారకస్థితికి చేరుకున్నది. గమనించిన తల్లిదండ్రులు వెంటనే శైలజను జనగామ ఏరియా దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడినుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్సై తెలిపారు.

# 'మిషన్ భగీరథ' నీరు ఎంతో సురక్షితం

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- నీటి వినియోగంపై ప్రజాప్రతినిధులకు అవగాహన



పాలేరు వాటర్‌గ్రిడ్ లోగోను ఆవిష్కరించిన మంత్రి ఎర్రబెల్లి. చిత్రంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్

**మరిపెడ, నమస్తేతెలంగాణ:** పేరున్న బహుళజాతి కంపెనీల మినరల్ వాటర్ బాటిళ్లకన్నా మిషన్ భగీరథ నీరు ఎంతో సురక్షితమైనదని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం ఎదెళ్ల గుట్టపై నిర్మించిన పాలేరు వాటర్‌గ్రిడ్ పరిధిలోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద భగీరథ నీటి శుద్ధి ప్రక్రియపై పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు, పెద్దవంగర, రాయపర్తి మండలాల్లోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వందశాతం సురక్షితమైన మిషన్ భగీరథ నీటిని ప్రజలు వినియోగిస్తే బహుళజాతి కంపెనీల ఆర్వో ప్లాంట్ల మనుగడ ఉండదనే కారణంతో భగీరథ నీటిపై చెడు ప్రచారం చేస్తున్నారన్నారు. మిషన్ భగీరథ ఇంజినీర్లు, ల్యాబ్‌టెక్నీషియన్లు మీడియా ప్రతినిధుల ముందే ఆర్వో, బోరు, మినరల్ బాటిళ్ల నీళ్లను పరీక్షించి ఏ నీటిలో ఏయే లవణాలు ఉన్నాయో చూపించారన్నారు. అదే మిషన్ భగీరథ నీటిలో ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నెన్ని లవణాలు ఉన్నాయో తేటతెల్లం చేశారని, తానూ తమ స్వగ్రామం పర్వతగిరికి వెళ్తే మిషన్‌భగీరథ నీటినే తాగుతున్నట్టు చెప్పారు. అనంతరం మిషన్ భగీరథ లోగోను స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి, సీఈలు విజయ్‌ప్రకాశ్, జగన్ మోహన్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, వరంగల్ రూరల్, మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్ అర్బన్ ఎస్ఈలు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన రెవెన్యూ ఉద్యోగి

**చంపాపేట:** లంచం తీసుకుంటూ రెవెన్యూ ఉద్యోగి ఏసీబీకి చిక్కిన ఘటన రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలోని భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. శ్రీనివాస్ అనే వ్యక్తి బీఎన్‌రెడ్డి నగర్‌లో భవన నిర్మాణం చేపట్టారు. కాగా భవనానికి అనుమతులు లేవని.. నిర్మాణాన్ని కూల్చి వేయకుండా ఉండాలంటే రూ.10 వేలు లంచం ఇవ్వాలని హయత్‌నగర్‌సర్కిల్ కార్యాలయంలో చైన్‌మన్‌గా పని చేస్తున్న శ్రీధర్ డిమాండ్ చేయడంతో శ్రీనివాస్ రూ.3వేలు ఇచ్చాడు. మిగతా డబ్బుల కోసం శ్రీధర్ ఒత్తిడి చేస్తుండటంతో శ్రీనివాస్ ఏసీబీని ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సరూర్‌నగర్‌లో రెవెన్యూ ఉద్యోగి శ్రీధర్, అతడి సహాయకుడు చందు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

- ఏడాదిగా విచారణ చేపట్టని కల్యాణలక్ష్మి దరఖాస్తు
- మంత్రి కేటీఆర్ ట్వీట్‌కు స్పందించి కలెక్టర్ చర్యలు

**సూర్యాపేటజిల్లాప్రతినిధి, నమస్తేతెలంగాణ:** దాదాపు ఏడాది క్రితం కల్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకుంటే అనేక సాకులు చెబుతూ విచారణ చేపట్టని సూర్యాపేట జిల్లా మద్దిరాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్‌లను సోమవారం రాత్రి కలెక్టర్ సస్పెండ్ చేశారు. దరఖాస్తుదారు ట్విట్టర్‌లో ఫిర్యాదు చేయగా మంత్రి కేటీఆర్ చొరవ తీసుకోవడంతో వెంటనే కలెక్టర్ స్పందించి సదరు సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు. వివరాలు ఇలా.. మద్దిరాల మండలం గోరెంట్లకు చెందిన శిరీష అనే మహిళ ఏడాది క్రితం కల్యాణలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తే అప్రూవల్ చేసి చెక్కును అందించాల్సి ఉంటుంది. అయితే ఈ విషయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శంకర్ నిర్లక్ష్యం కారణంగా వారికి ఇప్పటివరకు డబ్బులు అందలేదు. శిరీష సోదరుడు ఉమేశ్ సోమవారం ఫిర్యాదు ముఖ్యమంత్రి కార్యాలయ ట్విట్టర్‌కు ఫిర్యాదు చేయగా.. ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పందించి.. వెంటనే వారికి న్యాయం చేయాలని కలెక్టర్‌కు ట్వీట్‌చేశారు. ఈ విషయమై కలెక్టర్ దుగ్యాల అమయ్‌కుమార్ విచారణ జరపడంతో ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వహించినట్టు తేలింది. ఆ వెంటనే ఆ ఇద్దరిని సస్పెండ్ చేశారు.



మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

## పల్లె ప్రగతితో గ్రామాలు బాగుపడాలి

- గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేస్తున్న సీఎం కేసీఆర్
- మంత్రి సత్యవతిరాథోడ్

**ములుగు జిల్లా ప్రతినిధి, నమస్తేతెలంగాణ/బయ్యారం:** పల్లెప్రగతి కార్యక్రమంతో గ్రామాలు బాగుపడాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ ఆకాంక్షించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని పల్లెప్రగతి ద్వారా సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రెండో విడుత పల్లె ప్రగతి కార్యక్రమంపై ములుగు జిల్లా కేంద్రంతోపాటు మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుల్లో మంత్రి పాల్గొన్నారు. 30 రోజుల ప్రణాళిక కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయని, రెండో విడుత ద్వారా మిగిలిన సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇది సీఎం కేసీఆర్ స్వయంగా రూపొందించి అమలు చేస్తున్న కార్యక్రమం అని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో ఎక్కువ ప్రాంతాలు ఏజెన్సీలోనే ఉన్నాయని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలను దూరం చేయవచ్చన్నారు. ఇందుకోసం గ్రామాల్లో డంపింగ్ యార్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ మాట్లాడుతూ పల్లె ప్రగతిని యజ్ఞంలా నిర్వహించాలని కోరారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి మంత్రి సత్యవతి రాథోడ్ హాజరై మాట్లాడారు. అపరిశుభ్రత, అభివృద్ధికి నోచుకోని పల్లెలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇక్కడ జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురిపై సస్పెన్షన్ వేటు

**సంగారెడ్డి చౌరస్తా:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రెండో విడుత పల్లె ప్రగతి కార్యక్రమానికి ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు అధికారులను సంగారెడ్డి కలెక్టర్ సస్పెండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కంది తాసిల్ కార్యాలయం నుంచి కలెక్టర్ హనుమంతరావు జిల్లాలోని అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పల్లె ప్రగతిపై సమీక్షించారు. న్యాల్‌కల్ మండల విద్యుత్ ఏఈ రాజ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరుకాకపోగా ప్రగతి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నాడని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే ఆయన్ను సస్పెండ్ చేశారు. మునిపల్లి మండలంలోని ఇద్దరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సైతం విధుల్లో నిర్లక్ష్యవహిస్తున్నారనే కారణంతో సస్పెండ్ చేశారు. పల్లె ప్రగతిలో ఎవరు నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

### చలికాలం

| జిల్లా | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|
| ఆసిఫాబాద్ | 8.0 | 26.0 |
| ఆదిలాబాద్ | 11.2 | 28.2 |
| మంచిర్యాల | 12.0 | 29.9 |
| వరంగల్ రూరల్ | 14.0 | 26.0 |
| వరంగల్ అర్బన్ | 14.0 | 27.0 |
| వికారాబాద్ | 14.4 | 32.5 |
| మెదక్ | 14.6 | 29.0 |
| నల్లగొండ | 14.8 | 27.4 |
| వనపర్తి | 15.7 | 32.2 |
| ములుగు | 16.0 | 28.0 |
| నిజామాబాద్ | 16.4 | 27.2 |
| నిర్మల్ | 17.0 | 26.0 |
| యాదాద్రి భువనగిరి | 17.0 | 27.0 |
| పెద్దపల్లి | 17.0 | 27.0 |
| రంగారెడ్డి | 17.0 | 27.0 |
| భద్రాద్రి కొత్తగూడెం | 17.0 | 28.0 |
| నాగర్‌కర్నూల్ | 17.0 | 30.0 |
| హైదరాబాద్ | 17.5 | 27.5 |
| మేడ్చల్ | 17.5 | 27.5 |
| జనగామ | 18.0 | 25.0 |
| సూర్యాపేట | 18.0 | 26.0 |
| సిద్దిపేట | 18.0 | 27.0 |
| సంగారెడ్డి | 18.0 | 27.0 |
| కరీంనగర్ | 18.0 | 27.0 |
| జగిత్యాల | 18.0 | 27.0 |
| రాజన్న సిరిసిల్ల | 18.0 | 27.0 |
| మహబూబాబాద్ | 18.0 | 28.0 |
| కామారెడ్డి | 18.0 | 28.0 |
| జయశంకర్ | 18.0 | 28.0 |
| జోగులాంబ గద్వాల | 18.0 | 31.0 |
| నారాయణపేట | 18.8 | 28.3 |
| మహబూబ్‌నగర్ | 18.8 | 28.3 |
| ఖమ్మం | 19.0 | 29.0 |

## ప్రేమజంట అదృశ్యం

- ప్రియుడి ఇంటిపై ప్రియురాలి బంధువుల దాడి
- నలుగురికి తీవ్రగాయాలు

**చందంపేట:** ప్రేమజంట అదృశ్యం కావడంతో ప్రియురాలి బంధువులు మారణాయుధాలతో ప్రియుడి కుటుంబ సభ్యులపై దాడి చేయడంతో నలుగురికి తీవ్రగాయాలయ్యా యి. ఈ ఘటన నల్లగొండ జిల్లా చందంపేట మండలంలోని బుడ్డోని తండాలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుడ్డోనితండాకు చెందిన యువకుడు దేవరకొండలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో ఏడాది చదువుతున్నాడు. అదే తరగతిలో చదువుతున్న మోత్య తండాకు చెందిన అమ్మాయితో కొంతకాలంగా ప్రేమ వ్యవహారం నడుస్తున్నది. విషయం యువతి కుటుంబ సభ్యులకు తెలియడంతో మందలించారు. గత శనివారం కళాశాలకు వెళ్లిన ఇద్దరు కన్పించకుండాపోయారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు ఆగ్రహంతో ఆదివారం అర్ధరాత్రి 4 బైకులపై 12 మంది బుడ్డోని తండాకు వెళ్లి యువకుడి కుటుంబ సభ్యులపై మారణాయుధాలతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో యువకుడి బంధువులు నేనావత్ సీతారాం, ముడావత్ సక్రు, కొర్ర బాలమణి, నెహ్రూలకు తీవ్రగాయాలయ్యాయి. అనంతరం రెండు బైక్‌లను అక్కడే వదిలేసి పరారయ్యారు. క్షతగాత్రులను 108లో దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు.



# చేజారిన బ్లిట్జ్ టైటిల్

## చివర్లో తడబడ్డ కోనేరు హంపి
## 12వ స్థానంలో నిలిచిన ప్రపంచ చాంపియన్

**మాస్కో(రష్యా):** రెండు రోజుల క్రితం ప్రపంచ మహిళల ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ నెగ్గి చరిత్ర సృష్టించిన భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి.. బ్లిట్జ్ విభాగంలో అదే జోరు కనబర్చలేకపోయింది. సోమవారం జరిగిన పోటీల్లో నిర్ణీత 17 రౌండ్లలో 10.5 పాయింట్లు ఖాతాలో వేసుకొని 12వ స్థానంలో నిలిచింది. ఆరంభంలో చక్కటి జోరు కనబర్చిన హంపి ఆఖరి మూడు గేముల్లో ఓడి మూల్యం చెల్లించుకుంది. ఆదివారం జరిగిన 9 రౌండ్లలో 7 పాయింట్లతో విజృంభించిన ఈ భారత నంబర్‌వన్ క్రీడాకారిణి.. టోర్నీ చివరి రోజు 8 రౌండ్లలో కేవలం మూడున్నర పాయింట్లే ఖాతాలో వేసుకోగలిగింది. రష్యా ప్లేయర్ లగ్నో కటెరీనా 13 పాయింట్లతో అగ్రస్థానాన నిలిచి టైటిల్ చేజిక్కించుకోగా.. మరో భారత క్రీడాకారిణి ద్రోణవల్లి హారిక (10 పాయింట్లు) 25వ స్థానంలో నిలిచింది. సోమవారం జరిగిన తొలి రెండు రౌండ్లలో హంపి వరుసగా కషిలినస్కయా (రష్యా), చరోచ్కినా (రష్యా)పై విజయాలు సాధించి టాప్ ప్లేస్‌కు దూసుకెళ్లింది. దీంతో మరో టైటిల్ ఆమె ఖా తాలో చేరడం పక్కా అనిపించినా.. ఆ తర్వాత కాస్త తడబడి వరుసగా మూడు రౌండ్లు 'డ్రా' చేసుకుంది. జన్సాయా (కజకిస్థాన్), ముజీచుక్ (ఉక్రయిన్), గల్లియామోవా (రష్యా)తో పాయింట్లు పంచుకుంది. అప్పటికీ మంచి స్థితిలోనే ఉన్నా.. చివర్లో వరుస ఓటములు ఆమెను దెబ్బతీశాయి. 15వ రౌండ్‌లో బొడనరుక్ (రష్యా) చేతిలో ఓడిన హంపి.. ఆ తర్వాత స్టిఫనోవా (బలేగరియా), అరబిడ్జ్ (జార్జియా) చేతిలో పరాజయం పాలైంది. ఇక పురుషుల విభాగంలో మాగ్నస్ కార్ల్‌సన్ ప్రపంచ బ్లిట్జ్ టైటిల్‌ను దక్కించుకున్నాడు.



# ఇద్దరూ ఇద్దరే..

## మేరీకోమ్, నిఖత్‌ను ప్రశంసించిన కేంద్ర క్రీడల మంత్రి

**న్యూఢిల్లీ:** భారత స్టార్ బాక్సర్ మేరీకోమ్, తెలంగాణ యువకెరటం నిఖత్ జరీన్ ఇద్దరూ దేశానికి గర్వకారణమని కేంద్ర క్రీడా శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఒలింపిక్ క్వాలిఫయర్స్ కోసం నిర్వహించిన ట్రయల్స్‌లో జరిగినదాన్ని మరీ పెద్దది చేసి చూడాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం వీరిద్దరి మధ్య నిర్వహించిన బౌట్‌లో ఆరుసార్లు ప్రపంచ చాంపియన్ మేరీకోమ్ 9-1తో నిఖత్‌ను ఓడించిన విషయం తెలిసిందే. అయితే బౌట్ అనంతరం ప్రత్యర్థికి షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించిన మేరీ.. జరీన్‌ను కౌగిలించుకోకుండానే రింగ్‌లో నుంచి బయటకు వెళ్లిపోయింది. దిగ్గజ ప్లేయర్ తీరుతో తాను మనస్థాపానికి గురయ్యానని నిఖత్ పేర్కొంటే.. 'అది నా ఇష్టం. అయినా మర్యాద పొందాలంటే ముందు గౌరవం ఇవ్వడం నేర్చుకోవాలి' అని మేరీ ఘాటుగా స్పందించింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి ట్విట్టర్‌లో సోమవారం తన అభిప్రాయాలు వెల్లడించారు. 'ప్రపంచ అమెచ్యూర్ బాక్సింగ్‌లో మేరీకోమ్ ఓ దిగ్గజం. ఆమె ఎన్నో ఘనతలు సాధించింది. జరీన్ కూడా తక్కువేం కాదు. మేరీ అడుగుజాడల్లోనే ముందుకు సాగుతున్నది. వీరిద్దరి ప్రదర్శన దేశానికి గర్వకారణం. భావోద్వేగాలు ఆటలో భాగమే. కొన్నిసార్లు ఇలాంటివి జరుగుతూ ఉంటాయి. దేశానికి ప్రాతినిధ్యం వహించే విషయంలో ఇలాంటివి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని పేర్కొన్నారు.



# విజ్డన్ టీ20జట్టులో బుమ్రా, కోహ్లీ

## ధోనీకి దక్కని చోటు

**లండన్:** విజ్డన్ దశాబ్దపు అంతర్జాతీయ టీ20 జట్టులో టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ, స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రాకు చోటు దక్కింది. కాగా, మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీకి స్థానం లభించలేదు. ఆస్ట్రేలియా పరిమిత ఓవర్ల సారథి ఫించ్ విజ్డన్ జట్టుకు కెప్టెన్‌గా సెలెక్ట్ కాగా... ఆ దేశం నుంచి వాట్సన్, మ్యాక్స్‌వెల్, ఇంగ్లండ్ నుంచి బట్లర్, డేవిడ్ విల్లీ ఎంపికయ్యారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి నబీ, రషీద్, న్యూజిలాండ్ ఆటగాడు మున్రో, శ్రీలంక పేసర్ మలింగ విజ్డన్ జట్టులో ఉన్నారు. విజ్డన్ దశాబ్దపు వన్డే, టెస్టు జట్లకు కూడా ఎంపికైన కోహ్లీ.. క్రికెటర్స్ ఆఫ్ ది డెకేడ్ జాబితాలోనూ చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే.

### పాటింగ్ జట్టుకు కెప్టెన్‌గా కోహ్లీ

ఆస్ట్రేలియా మాజీ సారథి రికీ పాటింగ్ తన దశాబ్దపు అత్యుత్తమ టెస్టు జట్టును సోమవారం ప్రకటించాడు. ఆ టీమ్‌కు విరాట్ కోహ్లీని కెప్టెన్‌గా ఎంపిక చేసిన రికీ.. భారత్ నుంచి మరెవరికీ అవకాశమివ్వలేదు.




మన్‌ప్రీత్

ఒలింపిక్స్ పతక ఆశలను భారత హాకీ జట్లు చిగురింపజేశాయి. ఈ ఏడాది అద్భుత ప్రదర్శనతో పురుషుల, మహిళల టీమ్‌లు 2020 టోక్యో విశ్వక్రీడలకు అర్హత సాధించడం సహా మెరుగైన ఆట తీరుతో ఆకట్టుకున్నాయి. వెళ్లిన ప్రతీచోట విజయాలు దక్కడంతో పాటు కొత్తస్టార్లు అవతరించడంతో నయా జోష్ నింపుకున్నాయి. నిలకడైన ఆటతో ర్యాంకులను సైతం పదిలపరుచుకున్నాయి. వచ్చే ఏడాది జరిగే విశ్వక్రీడల్లో సత్తాచాటి 1980 నుంచి హాకీ పతకం కోసం వేచిచూస్తున్న భారత క్రీడాభిమానుల నిరీక్షణకు తెరదించాలని పట్టుదలగా ఉన్నాయి. ఆ ఆకాంక్ష నెరవేరాలని కోరుకుంటూ భారత హాకీ జట్ల ఈ ఏడాది ప్రదర్శనపై ప్రత్యేక కథనం..

# నయా జోష్

## 2019లో భారత హాకీ జట్ల అద్భుత ప్రదర్శన.. టోక్యో ఒలింపిక్స్‌కు పురుషుల, మహిళా జట్ల అర్హత
## విదేశీ టోర్నీల్లోనూ బోలెడు విజయాలు.. యువ ప్లేయర్ల రాణింపు

నమస్తే తెలంగాణ క్రీడా విభాగం

ఈ ఏడాది భారత హాకీలో నూతనోత్తేజం వెల్లివిరిసింది. గతేడాది పరాజయాలను మరిపిస్తూ పురుషుల, మహిళల హాకీ జట్లు ఈ ఏడాది మంచి ప్రదర్శన కనబరిచి.. 2020 టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించాయి. 1980లో చివరిసారిగా ఒలింపిక్స్‌లో పతకం కైవసం చేసుకున్న పురుషుల జట్టు మరోసారి ఆ ఘనత సాధించి దేశంలో హాకీకి పునర్వైభవాన్ని తేవాలని పట్టుదలగా ఉంది. మహిళల జట్టు సైతం విశ్వక్రీడల్లో తొలి పతకం పట్టాలని పట్టుదలగా ఉంది. అందుకు అనుగుణంగానే ఇరు జట్లు ఈ ఏడాది గంపెడు విజయాలు.. కొందరు కొత్త ప్లేయర్లతో జోరు మీదున్నాయి. ఈ ఏడాది ప్రధాన టోర్నీలు ఎక్కువగా జరగకపోయినా.. ఆడిన సిరీస్‌ల్లో భారత్‌దే పైచేయిగా సాగింది. ఆస్ట్రేలియా, బెల్జియం, నెదర్లాండ్స్, జర్మనీ, అర్జెంటీనా జట్లు ఎఫ్ఐహెచ్ లీగ్‌లో పాల్గొనడంతో భారత పురుషుల జట్టు తమ కంటే కిందిస్థాయి ర్యాంకుల్లో ఉన్న జట్లతోనే ఎక్కువగా తలపడింది.

### కొత్తకోచ్..న యా స్టార్స్

ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత పురుషుల జట్టు కొత్త కోచ్‌గా ఆస్ట్రేలియా సీనియర్ గ్రహం రీడ్ బాధ్యతలు చేపట్టాడు. అప్పటి నుంచి తనదైన మార్క్‌తో జట్టుకు దిశానిర్దేశం చేసి విజయపథాన నడిపించాడు. ప్రధాన టోర్నీలు లేకపోవడంతో జూనియర్ టీమ్‌లోని కొందరిని గుర్తించి సీనియర్ జట్టులోకి తీసుకొచ్చి ప్రయోగాలు చేశాడు. వారిలో వివేక్ సాగర్ ప్రసాద్, హార్దిక్ సింగ్ లాంటి ప్రతిభావంతులు నయా స్టార్స్‌గా అవతరించారు. అద్భుత ప్రదర్శనలతో జట్టులో కీలక ఆటగాళ్లుగా ఎదిగారు.



### ఒలింపిక్స్‌కుమూ డోసారి..

భారత మహిళల హాకీ జట్టు సైతం ఈ ఏడాది అద్భుత ప్రదర్శన చేసింది. నిలకడైన ఆటతో ఆకట్టుకొని తొమ్మిదో ర్యాంకును నిలబెట్టుకుంది. ముఖ్యంగా యువ ప్లేయర్లు షర్మిళా దేవి, లాల్రేమ్‌సియామి అదరగొట్టి.. ఎఫ్ఐఎహెచ్ రైజింగ్ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు సైతం నామినేట్ అయ్యారు. ఈ ఏడాది ప్రారంభంలో మలేషియా, కొరియా పర్యటనలకు వెళ్లిన రాణి రాంపాల్ బృందం విజయాలతో తిరిగొచ్చింది. జూన్‌లో హిరోషిమా వేదికగా జరిగిన ఎఫ్ఐహెచ్ సిరీస్ ఫైనల్స్‌లో భారత జట్టు ఉరుగ్వే, పోలండ్, ఫిజి, చిలీ సహా అతిథ్య జపాన్‌ను కూడా మట్టికరిపించి విజేతగా నిలువడం సహా ఒలింపిక్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధించింది. ఆగస్టులో జరిగిన ఒలింపిక్స్ టెస్టు ఈవెంట్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ ఆస్ట్రేలియాతో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఆ తర్వాత చైనా, జపాన్‌పై విజయాలు సాధించి టెస్టు ఈవెంట్ టైటిల్ కైవసం చేసుకొని సత్తాచాటింది. ఆ తర్వాత నవంబర్‌లో జరిగిన ఒలింపిక్స్ క్వాలిఫయర్స్‌లోనూ భారత మహిళల జట్టు అదే జోరును కొనసాగించింది. అమెరికాను 6-5 (5-1, 1-4) అగ్రిగేట్‌పై ఓడించి టోక్యోకు అర్హత సాధించింది. దీంతో మన అమ్మాయిలు మూడోసారి విశ్వక్రీడల్లో అడుగుపెట్టనున్నారు. సీనియర్ల మాదిరిగానే జూనియర్ జట్లు సైతం ఈ ఏడాది ఆకట్టుకునే ప్రదర్శన చేశాయి. పాల్గొన్న టోర్నీల్లో భారత బాలబాలికల టీమ్‌లు ఎక్కువ శాతం విజయాలనే సాధించి.. భవిష్యత్తుకు భరోసానిచ్చాయి.

## తిరుగులేని మన్‌ప్రీత్ సేన

**మన్‌ప్రీత్ సింగ్** సారథ్యంలోని భారత పురుషుల హాకీ జట్టు ఈ ఏడాది దూసుకుపోయింది. భువనేశ్వర్ వేదికగా జూన్‌లో జరిగిన ఎఫ్ఐహెచ్ సిరీస్ ఫైనల్స్‌తో పోరాటాన్ని ప్రారంభించింది. ఆ టోర్నీ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 5-1తో అదిరిపోయే గెలుపుతో ఒలింపిక్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధించింది. క్వాలిఫయర్స్ కంటే ముందు చైనాలో జరిగిన టోక్యో ఒలింపిక్ టెస్టు ఈవెంట్‌లో భారత్ నాలుగింట మూడు గెలువడంతో పాటు.. ఫైనల్లో న్యూజిలాండ్‌ను 5-0తో మట్టికరిపించి టైటిల్ కైవసం చేసుకుంది. ఆ తర్వాత బెల్జియంలో మూడు దేశాల టోర్నీ కోసం వెళ్లి జయకేతనం ఎగురవేసింది. ఆ టోర్నీలో బెల్జియంపై 2-0, 2-1, 5-1తేడాతో విజయాలు సాధించిన మన్‌ప్రీత్ సేన.. స్పెయిన్‌ను 6-1, 5-1తో చిత్తుచేసింది. నవంబర్‌లో జరిగిన ఒలింపిక్ క్వాలిఫయర్స్ ఫైనల్ రౌండ్‌లో సత్తాచాటింది. రష్యాను రెండు మ్యాచ్‌ల్లో 7-1, 4-2తో చిత్తు చేసి టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఈ ఏడాదిని ఐదో ర్యాంకుతో ప్రారంభించిన భారత్... మెరుగైన ప్రదర్శన కనబరచడంతో స్థానాన్ని పదిలంగా కాపాడుకుంది. కెప్టెన్ మన్‌ప్రీత్ సైతం ఎఫ్ఐహెచ్ బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. మొత్తంగా భారత పురుషుల జట్టు జోరు చూస్తుంటే వచ్చే ఏడాది జులై - ఆగస్టులో జరిగే టోక్యో విశ్వక్రీడల్లో పతకం తప్పక సాధిస్తుందన్న అంచనాలు అమాంతం పెరిగిపోయాయి.

## కామన్వెల్త్‌కు రైట్ రైట్

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్ (2022)ను బహిష్కరించాలని భావించిన భారత ఒలింపిక్ సంఘం (ఐవోఏ).. ఈ అంశంపై వెనక్కి తగ్గింది. బాయ్‌కాట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని.. తదుపరి క్రీడల నిర్వహణకు బిడ్ వేయాలని తీర్మానించింది. కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు అత్యధిక పతకాలు తెచ్చిపెట్టే షూటింగ్‌ను.. బర్మింగ్‌హామ్ పోటీల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఐవోఏ ఒక దశలో క్రీడల నుంచి తప్పుకోవాలని అనుకుంది. అయితే సోమవారం వార్షిక సమావేశం అనంతరం బాయ్‌కాట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ఐఓఏ ప్రకటించింది. దీంతో పాటు 2026 లేక 2030 కామన్వెల్త్ క్రీడల నిర్వహణకు బిడ్ వేసేందుకు సిద్ధమవుతున్నట్లు ఐవోఏ చీఫ్ నరీందర్ బాత్రా స్పష్టం చేశారు. 'కామన్వెల్త్ క్రీడల నిర్వహణ కోసం బిడ్ వేయాలని నిర్ణయించాం. సుదీర్ఘంగా చర్చించాక ఈ తీర్మానం చేశాం. 2026 లేక 2030 టోర్నీ కోసం బిడ్ వేస్తాం'అని బాత్రా తెలిపారు. మరోవైపు ఐవోఏ నిర్ణయాన్ని కామన్వెల్త్ గేమ్స్ సమాఖ్య స్వాగతించింది.

# అయ్యో.. హుస్సాముద్దీన్

## ఒలింపిక్ క్వాలిఫయింగ్ ట్రయల్స్ ఫైనల్లో ఓడిన తెలంగాణ బాక్సర్



**బెంగళూరు:** మూడు రోజుల వ్యవధిలో ఇద్దరు తెలంగాణ బాక్సర్లకు ఒలింపిక్ ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశం తృటిలో చేజారింది. దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ చేతిలో ఓటమి పాలైన నిఖత్ జరీన్ విశ్వక్రీడల అర్హత టోర్నీకి వెళ్లే చాన్స్ కోల్పోతే, తాజాగా పురుషుల విభాగంలో హుస్సాముద్దీన్‌కు అలాంటి ఫలితమే ఎదురైంది. సోమవారం నిర్వహించిన ట్రయల్స్ ఫైనల్లో హుస్సాముద్దీన్ (57 కేజీలు) గౌరవ్ సోలంకి చేతిలో ఓడాడు. ఇటీవలి కాలంలో చక్కటి ప్రదర్శనతో మెరుపులు మెరిపించిన హుస్సామ్ తుదిపోరులో గౌరవ్ ధాటికి నిలువలేకపోయాడు. ఇతర విభాగాల్లో దుర్యోధన్ సింగ్ (69 కేజీలు)పై వికాస్.. నవీన్ కుమార్ (91 కేజీలు)పై నమన్ తన్వర్ విజయాలు సాధించారు. అంతకుముందు ఆశీశ్ కుమార్ (75 కేజీలు), సతీశ్ (ప్లస్ 91 కేజీలు), సచిన్ (81 కేజీలు) కూడా క్వాలిఫయింగ్ టోర్నీకి అర్హత పొందారు. ఫిబ్రవరి 3 నుంచి 14 వరకు చైనా వేదికగా ఆసియా ఓసియానియా విభాగంలో వీరు బరిలో దిగనున్నారు. ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పతకాలు నెగ్గడం ద్వారా అమిత్ పంగల్ (52 కేజీలు), మనీశ్ కౌశిక్ (63 కేజీలు) నేరుగా ట్రయల్స్‌కు చేరిన విషయం తెలిసిందే.

**ఒలింపిక్ క్వాలిఫయర్స్‌కు ఎంపికైన భారత జట్టు:** అమిత్ పంగల్ (52 కేజీలు), గౌరవ్ సోలంకి (57 కేజీలు), మనీశ్ (63 కేజీలు), వికాస్ (69 కేజీలు), ఆశీశ్ (75 కేజీలు), సచిన్ కుమార్ (81 కేజీలు), నమన్ (91 కేజీలు), సతీశ్ (ప్లస్ 91 కేజీలు).



## హారతి అనుకరించిందని టీవీ పగులగొట్టా

**న్యూఢిల్లీ:** దానిశ్ కనేరియా వివాదంతో పాకిస్థాన్ క్రికెట్‌లో మత వివక్ష అంశం రచ్చకెక్కగా.. ఆ దేశ మాజీ ఆటగాడు షాహిద్ ఆఫ్రిదీ గతంలో చేసిన వ్యాఖ్యలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. టీవీలో భారత్‌కు చెందిన షోలో హారతి ఇవ్వడాన్ని చూసి... తన కూతురు అనుకరించగా.. కోపంతో తాను టీవీని పగులగొట్టానని గతంలో ఆఫ్రీది చెప్పాడు. 'భారత్‌కు చెందిన ఓ చానల్‌లో వచ్చే షోలను నా భార్య వీక్షించేది. షోలను ఒంటరిగా చూడాలని చాలాసార్లు చెప్పా. ఓ సారి ఆ షోను చూస్తూ నా పిల్లల్లో ఒకరు హారతి ఇవ్వడాన్ని అనుకరించారు. దీంతో కోపంతో టీవీని గోడకేసి కొట్టా' అని ఓ టీవీ ఇంటర్వ్యూలో షాహిద్ చెప్పాడు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవడంతో దాన్ని చూసిన నెటిజన్లు ఆఫ్రీదీపై మండిపడుతున్నారు. ఇది సిగ్గుమాలిన చర్య అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## యువ భారత్ ఓటమి

**ఈస్ట్ లండన్:** దక్షిణాఫ్రికా అండర్-19 జట్టుతో జరిగిన చివరి అనధికారిక వన్డేలో యువ భారత జట్టు ఓటమి పాలైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌లు నెగ్గిన భారత అండర్-19 జట్టు.. నామమాత్రమైన మూడో వన్డేలో 5 వికెట్ల తేడాతో ఓడింది. సోమవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన యువ భారత్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లకు 192 పరుగులు చేసింది. కెప్టెన్ ప్రియం గార్గ్ (52) అర్ధశతకంతో ఆకట్టుకోగా.. తెలంగాణ ప్లేయర్ నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ (25) ఫర్వాలేదనిపించాడు. అనంతరం 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' జొనాథన్ బిర్డ్ (88 నాటౌట్; 9 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో సఫారీ జట్టు 48.2 ఓవర్లలో 5 వికెట్లకు 193 పరుగులు చేసింది. భారత బౌలర్లలో యశస్వి 2 వికెట్లు పడగొట్టాడు.

## మార్చి 29నుంచి ఐపీఎల్!

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 13వ సీజన్ వచ్చే ఏడాది మార్చి 29న ప్రారంభం కానున్నట్టు సమాచారం. తొలి మ్యాచ్ ముంబైలోని వాంఖడేలో జరుగుతుందని ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన ఓ అధికారి సోమవారం వెల్లడించాడు. ఆ సమయంలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఉన్న కారణంగా తొలి రెండు ఐపీఎల్ మ్యాచ్‌లకు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌కు చెందిన కొందరు ఆటగాళ్లు దూరం కానున్నారు. మార్చి 31తో దాదాపుగా అంతర్జాతీయ సిరీస్‌లన్నీ ముగియనుండడంతో ఆ తర్వాత ఆ దేశాలకు చెందిన ప్లేయర్లు ఆయా ఐపీఎల్ జట్లతోకలుస్తారు. ఏప్రిల్ 1న ఐపీఎల్‌ను ప్రారంభించాలని కొన్ని ఫ్రాంచైజీలు గతంలో విన్నవించినా.. ఐపీఎల్ కౌన్సిల్ మాత్రం మార్చి 29నే నిశ్చయించినట్టు సమాచారం.

## రగ్బీ విజేత నల్లగొండ

**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్:** జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 రగ్బీ టోర్నీలో నల్లగొండ, హైదరాబాద్ జట్లు విజేతలుగా నిలిచాయి. సోమవారం జరిగిన బాలికల విభాగం ఫైనల్లో నల్లగొండ 12 గోల్స్ తేడాతో మహబూబ్‌నగర్‌పై విజయం సాధించింది. బాలుర తుదిపోరులో హైదరాబాద్ 24 గోల్స్ తేడాతో నల్లగొండపై గెలిచి టైటిల్ దక్కించుకుంది. బాలుర కేటగిరీలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి సంయుక్తంగా మూడో స్థానంలో నిలువగా, బాలికల విభాగంలో మెదక్‌కు మూడో ప్లేస్ లభించింది. విజేతలకు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పెటా టీఎస్ అధ్యక్షుడు జగన్‌మోహన్ గౌడ్, నిరంజన్ బహుమతులు ప్రదానం చేశారు.





## జాతీయస్థాయి మహిళా క్రికెట్ టోర్నీ షురూ

**ఖమ్మం మయూరి సెంటర్:** నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆర్ఎస్ఎస్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయస్థాయి 7వ ఆల్‌ఇండియా సీనియర్ మహిళల టీ20 క్రికెట్ టోర్నీ సోమవారం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. మహారాష్ట్రతో జరిగిన తొలి మ్యాచ్‌లో తెలంగాణ 15 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ టోర్నీలో ఆతిథ్య తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, నేపాల్, బంగ్లాదేశ్ జట్లు పోటీలో ఉన్నాయి.

# టెస్టులు నాలుగు రోజులే..!

## 2023 నుంచి మార్పులు చేయనున్న ఐసీసీ

**మెల్‌బోర్న్:** సంప్రదాయ క్రికెట్‌ను మరింత ఆకర్షణీయంగా మలిచేందుకు అం తర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అడుగులు ముం దుకు వేస్తున్నది. టెస్టులను ఐదు రోజులకు బదులు నాలుగు రోజులకు కుదించడం ద్వారా క్రికెట్‌లో మరింత మజా పెంచాలని భావిస్తున్నది. 2023-2031 షెడ్యూల్ నుంచి ఈ మార్పులు చేయనుంది. క్రికెట్‌ను విశ్వవ్యాప్తం చేసేందుకు ద్వైపాక్షిక సిరీస్‌ల సంఖ్య పెంచడంతో పాటు లీగ్‌లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని బీసీసీఐ చేసిన ప్రతిపాదనల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాగా, అంతర్జాతీయ క్రికెట్‌లో నాలుగు రోజుల టెస్టులు కొత్తేం కాదు. ఇప్పటికే ఇలాంటి మ్యాచ్‌లు ఇంగ్లండ్-ఐర్లాండ్, దక్షిణాఫ్రికా-జింబాబ్వే మధ్య జరిగాయి. ఈ మార్పు స్వాగతించదగ్గదే అని క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ కెవిన్ రాబర్ట్స్ అభిప్రాయపడ్డాడు.

### మరీ తొందరపాటవుతుంది: దాదా

ఐసీసీ ప్రతిపాదించిన నాలుగు రోజుల టెస్టులపై ఇప్పుడే స్పందించడం మరీ తొందరపాటవుతుందని బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ పేర్కొన్నాడు. 'ముందు వారి ప్రతిపాదన పరిశీలించాలి. అది ఆచరణలోకి వచ్చాక ఆలోచించవచ్చు. ఇప్పుడే స్పందించడం అంటే తొందరపడ్డట్లే' అని దాదా అన్నాడు.

| సెన్సెక్స్ | నిఫ్టీ |
|---|---|
| 41,558 | 12,256 |
| ↘17 | ↗10 |

ముడి చమురు (బ్రెంట్) ↗ 68.47 డాలర్లు

## జెట్ బాటలోనే ఎయిర్ ఇండియా!

ఆరు నెలల్లో ఎవరు ముందుకురాకపోతే కాలగర్భంలోకి సంస్థ

**ముంబై, డిసెంబర్ 30:** సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వరంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు తాళం పడబోతున్నదా! అవుననే అంటున్నాయి ప్రభుత్వవర్గాలు. వచ్చే ఆరు నెలల్లో కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకురాకపోతే మూసివేయాల్సి ఉంటుందని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఈ ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు భవిష్యత్తులోనూ కొనసాగితే మూసివేయడం తప్ప వేరే గత్యంతరం లేదని, నేలపట్టునే నిలిచిపోయిన 12 చిన్న స్థాయి విమానాలు మళ్లీ గాల్లోకి ఎగురాలంటే అత్యవసరంగా నిధులు అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సంస్థకు రూ.60 వేల కోట్ల స్థాయిలో అప్పును తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం వాటాలను విక్రయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. వచ్చే జూన్ నాటికి కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకురాకపోతే జెట్ ఎయిర్‌వేస్ బాటలోనే ఎయిర్ ఇండియా పయనించనున్నదని ఆయన వెల్లడించారు.

# ఖాతాదారులకు ఎస్బీఐ కానుక

నూతన సంవత్సర సందర్భంగా గృహ, ఎంఎస్ఎంఈ రుణాలపై వడ్డీరేట్లు పావు శాతం తగ్గింపు

**ముంబై, డిసెంబర్ 30:** బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) తన ఖాతాదారులకు నూతన సంవత్సర కానుకను అందించింది. ఇదివరకే ఎంసీఎల్ఆర్‌ని 25 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించిన బ్యాంక్..తాజాగా ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్-బేస్డ్ రేటు(ఈబీఆర్)ని 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఈబీఆర్‌కు లింక్ చేసుకున్న గృహ, చిన్న-సూక్ష్మ మధ్యస్థాయి సంస్థలు(ఎంఎస్ఎంఈ) రుణాలపై వడ్డీరేటు పావు శాతం వరకు తగ్గించడంతో రుణరేటు 8.05 శాతం నుంచి 7.80 శాతానికి తగ్గనున్నది. ఈ నూతన వడ్డీరేట్లు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ తగ్గింపు గతంలో తీసుకున్న రుణాలకు మాత్రమే వర్తించనుండగా, నూతనంగా గృహ రుణాలు తీసుకునేవారు మాత్రం 7.90 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఇది 8.15 శాతంగా ఉండేది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఈఎంఐలు మరింత తగ్గనున్నాయి. జూలై 1, 2019 నుంచి బ్యాంక్ ఫ్లోటింగ్ రేట్లకు అనుగుణంగా గృహ రుణాల పథకాన్ని ప్రవేశపెట్టింది. అన్ని రకాల రుణాలను రెపో రేటుతో అనుసంధానం చేసిన బ్యాంక్..అక్టోబర్ 1, 2019 నుంచి ఎంఎస్ఎంఈ, గృహ, రిటైల్ రుణాల్ రుణాలను ఈబీఆర్‌తో లింక్ చేసింది. ఎంపిక చేసిన రుణాలను ఈబీఆర్‌తో అనుసంధానం చేయాలని ఆర్బీఐ ఆదేశించింది. ఫిబ్రవరి-అక్టోబర్ మధ్యకాలంలో ఆర్బీఐ వడ్డీరేట్లను 135 బేసిస్ పాయింట్లు తగ్గించగా, బ్యాంకులు మాత్రం 44 బేసిస్ పాయింట్లు తగ్గించాయి.

## చార్జీల నుంచి ఉపశమనం

**నూతన** సంవత్సరంలో బ్యాంక్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం, రిజర్వుబ్యాంకులు శుభవార్తను అందించాయి. అన్ని రకాల చార్జీల నుంచి మినహాయింపునిచ్చాయి. కరెన్సీ వినిమయాన్ని తగ్గించడంలో భాగంగా నగదు రహిత సేవలను ప్రోత్సహించడానికి కేంద్రం తీసుకున్న పలు కీలక నిర్ణయాలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. వీటిలో కొన్ని...

**రూపే, యూపీఐ చెల్లింపులపై చార్జీలు రద్దు..**

నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి కేంద్రం..రూపే, యూపీఐ ద్వారా జరిపే అన్ని రకాల లావాదేవీలపై విధిస్తున్న చార్జీలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం బుధవారం నుంచి అమలులోకి రానున్నది. కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో రూపే, యూపీఐ ప్లాట్ ఫాం కింద జరిపే లావాదేవీలపై ఎలాంటి చార్జీని వసూలు చేయరాదు.

**నెఫ్ట్ చార్జీలు కూడా..**

ఆన్‌లైన్ లావాదేవీలను ప్రోత్సహించడంలో భాగంగా రిజర్వు బ్యాంక్.. నెఫ్ట్ చార్జీలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఇవి కూడా వచ్చే నెల 1 నుంచి అమలులోకిరానున్నాయి. నెఫ్ట్ ద్వారా రూ.2 లక్షల లోపును ఆన్‌లైన్‌లో పంపుకునేందుకు బ్యాంక్ ఖాతాదారుడికి అవకాశం ఉంటుంది. గతంలో ఒక్కో లావాదేవీకి రూ.15 నుంచి రూ.40 వరకు బ్యాంకులు చార్జీని విధించేవి, కానీ, ఆర్బీఐ ఆదేశాల నేపథ్యంలో వచ్చే నెల నుంచి అన్ని రకాల నెఫ్ట్ లావాదేవీలపై ఎలాంటి రుసుంను విధించబోవు.

**ఓటీపీ ద్వారా నగదు ఉపసంహరణ...**

రాత్రి వేళల్లో జరుగుతున్న ఏటీఎం మోసాలకు చెక్ పెట్టడానికి బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ..ఓటీపీ ద్వారా నగదును ఉపసంహరించుకునే అవకాశాన్ని ఖాతాదారులకు కల్పించింది. రాత్రి 8 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు రూ.10 వేల కంటే అధికంగా నగదు ఉపసంహరించుకునే వారు తమ ఖాతాకు అనుసంధానం చేసుకున్న మొబైల్‌ను తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీ ద్వారా నగదును ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది.


## రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వం

### ప్రకటన

కొత్త ఢిల్లీ, 22 నవంబర్, 2019

**S.O. 4239(E)**-నేషనల్ హైవేస్ యాక్ట్, 1956 (48 ఆఫ్ 1956) (ఇకపై సదరు చట్టంగా రిఫర్ చేయబడును)లోని సెక్షన్ 3Aలో సబ్-సెక్షన్(1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ, తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో కి.మీ. 9.9 నుండి కి.మీ. 19.948 (రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, రాజేంద్రనగర్) వరకు భూమి విస్తరణలో జాతీయ రహదారి నెం. 44 యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/పేవ్డ్ షోల్డర్‌తో టూ లేన్/ఫోర్ లేనింగ్ మొ॥వి), మెయింటెనెన్స్, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూలులో సంక్షిప్తంగా వివరించిన భూమి ప్రజోపయోగార్థం అవసరమైనదని సంతృప్తి చెందిన మీదట కేంద్ర ప్రభుత్వం సదరు భూమిని సేకరించాలనే దాని ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమిలో ప్రయోజనం గల ఎవరైనా వ్యక్తి అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఇరవై-ఒక్క రోజులలోగా, సదరు చట్టంలోని సెక్షన్ 3Cలో సబ్-సెక్షన్(1) క్రింద పై ఉద్దేశ్యం కొరకు సదరు భూమి వినియోగానికి అభ్యంతరం తెలుపవచ్చు. అటువంటి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అనగా రెవెన్యూ డివిజనల్ అధికారి, రాజేంద్రనగర్ వారికి వ్రాతపూర్వకంగా, వాటి కారణాలను తెలుపుతూ తెలియజేయాలి. అభ్యంతరం తెలిపే వ్యక్తికి స్వయంగా కాని లేదా లీగల్ ప్రాక్టిషనర్ ద్వారా కాని తెలియజేసే అవకాశాన్ని సమర్థ ప్రాధికారి ఇస్తారు. అటువంటి అన్ని అభ్యంతరాలను విచారించిన తరువాత మరియు ఏదేని తదుపరి విచారణ చేసిన తర్వాత, సమర్థ ప్రాధికారి అవసరమని భావించిన విధంగా, ఉత్తర్వు ద్వారా అభ్యంతరాలను అనుమతించవచ్చు లేదా అనుమతించకపోవచ్చు.

సదరు చట్టంలోని సెక్షన్ 3Cలో సబ్-సెక్షన్(2) క్రింద సమర్థ ప్రాధికారి చేసిన ఏదేని ఉత్తర్వు తుదిగా ఉంటుంది.

వారి ప్రకటన క్రింద సేకరించబోయే భూమి ప్లాన్స్ మరియు భూమి ఇతర వివరాలు పైన తెలిపిన సమర్థ ప్రాధికారి కార్యాలయంలో లభిస్తాయి మరియు వాటిని ఆసక్తిగల వ్యక్తి తనిఖీ చేసుకోవచ్చును.

### షెడ్యూలు

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో జాతీయ రహదారి-44 (రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం, రాజేంద్రనగర్) యొక్క ఆరాంఘర్ నుండి శంషాబాద్ సెక్షన్ యొక్క కి.మీ.9/900 నుండి కి.మీ. 19/948 వరకు భూమి విస్తరణలోకి వచ్చే కట్టడములు లేదా కట్టడములు లేకుండా సేకరించనున్న భూమి సంక్షిప్త వివరణ.

రాష్ట్రం: తెలంగాణ — జిల్లా: రంగారెడ్డి

| క్ర. సం. | సర్వే/ప్లాట్ నెంబర్ | భూమి రకం | భూమి స్వభావం | విస్తీర్ణం (లోకల్ యూనిట్‌లో) (చ.మీటర్లలో) | విస్తీర్ణం (హెక్టార్లలో) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| తాలూకా: రాజేంద్రనగర్ | | | | | గ్రామం: గగన్‌పహాడ్ |
| 1. | 11 | ప్రైవేట్ (పట్టా) | గుడి | 60.0000000 | 0.0060000 |
| 2. | 15 | ప్రభుత్వ | వాణిజ్య భూమి | 9.0000000 | 0.0009000 |
| 3. | 2 | ప్రభుత్వ | వాణిజ్య భూమి | 94.0000000 | 0.0094000 |
| 4. | 206 | ప్రైవేట్ (పట్టా) | గుడి | 1.0000000 | 0.0001000 |
| 5. | 207 | ప్రైవేట్ (పట్టా) | గుడి | 4.0000000 | 0.0004000 |
| 6. | 214 | ప్రైవేట్ (పట్టా) | దర్గా | 19.0000000 | 0.0019000 |
| 7. | 216 | ప్రైవేట్ (పట్టా) | గుడి/దర్గా | 164.0000000 | 0.0164000 |
| 8. | 287 | ప్రైవేట్ (పట్టా) | వాణిజ్య భూమి | 268.0000000 | 0.0268000 |
| 9. | 288 | ప్రైవేట్ (పట్టా) | వాణిజ్య భూమి | 466.0000000 | 0.0466000 |
| 10. | 289 | ప్రైవేట్ (పట్టా) | వాణిజ్య భూమి | 307.0000000 | 0.0307000 |
| 11. | 3 | ప్రైవేట్ (పట్టా) | వాణిజ్య భూమి | 90.0000000 | 0.009000 |
| 12. | 6 | ప్రైవేట్ (పట్టా) | వాణిజ్య భూమి | 147.0000000 | 0.0147000 |
| తాలూకా: రాజేంద్రనగర్ | | | | | గ్రామం: కాటేదాన్ |
| 1. | 100 | ప్రభుత్వ (APAU) | అగ్రికల్చర్ యూనివర్సిటీ | 150.0000000 | 0.0150000 |
| 2. | 50 | ప్రైవేట్ (పట్టా) | మసీదు | 50.0000000 | 0.0050000 |
| 3. | 50 | ప్రైవేట్ (పట్టా) | మైసమ్మ గుడి | 156.0000000 | 0.0156000 |
| 4. | 52 | ప్రభుత్వ | టెలిఫోన్ గది | 13.0000000 | 0.0013000 |
| 5. | 63 | ప్రైవేట్ (పట్టా) | వాణిజ్య భూమి | 55.0000000 | 0.0055000 |
| తాలూకా: శంషాబాద్ | | | | | గ్రామం: శంషాబాద్ |
| 1. | 204 | ప్రైవేట్ | వాణిజ్య | 1,0100000000 | 0.1010000 |
| 2. | 205 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 671.0000000 | 0.0671000 |
| 3. | 210 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 720.0000000 | 0.0720000 |
| 4. | 663 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 321.0000000 | 0.0321000 |
| 5. | 665 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 447.0000000 | 0.0447000 |
| 6. | 667 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 137.0000000 | 0.0137000 |
| 7. | 670 | ప్రైవేట్ | వ్యవసాయ భూమి | 90.0000000 | 0.0090000 |
| 8. | 671 | ప్రైవేట్ | వ్యవసాయ భూమి | 47.0000000 | 0.0047000 |
| 9. | 674 | ప్రైవేట్ | వ్యవసాయ భూమి | 1,035.0000000 | 0.1035000 |
| 10. | 687 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 745.0000000 | 0.0745000 |
| 11. | 689 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 428.0000000 | 0.0428000 |
| 12. | 698 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 503.0000000 | 0.0503000 |
| 13. | 699 | ప్రైవేట్ | ఓపెన్ | 203.0000000 | 0.0203000 |
| 14. | 700 | ప్రైవేట్ | ఓపెన్ | 390.0000000 | 0.0390000 |
| 15. | 713 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 37.0000000 | 0.0037000 |
| 16. | 714 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 18.0000000 | 0.0018000 |
| 17. | 763 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 578.0000000 | 0.0578000 |
| 18. | 764 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 59.0000000 | 0.0059000 |
| 19. | 768 | ప్రైవేట్ | వాణిజ్య భూమి | 1,532.0000000 | 0.1532000 |
| 20. | గ్రామ స్థలం | ప్రభుత్వ | వాణిజ్య భూమి | 640.0000000 | 0.0640000 |
| | | | మొత్తం | 11,664.0000 | 1.1664 |

**[F.No.NH-44/TS-2017-18-40/3A]**

రాజేష్ గుప్త, డిప్యూటీ సెక్రటరీ


# స్మార్ట్‌ఫోన్లా.. మజాకా!

## మందగమనంలోనూ మోతమోగిన అమ్మకాలు

పట్టణ, గ్రామాల్లో ఊపందుకున్న కొనుగోళ్లు






**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:**

ఆర్థిక మందగమనంలోనూ స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు అదిరిపోయాయి. కార్లు, బైకుల దగ్గర్నుంచి బిస్కట్ల వరకు ఈ ఏడాది కొనుగోళ్లు పడిపోయినా.. స్మార్ట్‌ఫోన్ విక్రయాలు మాత్రం ఆగలేదు. 2019లో భారతీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 9 శాతం పెరిగినట్లు తేలింది. ఈ ఏడాది జనవరి-సెప్టెంబర్ వ్యవధిలో దేశంలోకి 115 మిలియన్లకుపైగా స్మార్ట్‌ఫోన్లు దిగుమతి అయ్యాయి. షియామీ, సామ్‌సంగ్, వివో, ఒప్పో, రియల్‌మీ సంస్థలు టాప్-5లో నిలిచాయి. నిజానికి ఈ ఏడాది స్మార్ట్‌ఫోన్ల సగటు ధరలు పెరిగాయి. నిరుడు రూ.5 వేల నుంచి 10 వేలు పలికిన స్మార్ట్‌ఫోన్లు.. ఈ ఏడాది రూ.10 వేల నుంచి 15 వేలకు చేరాయి. అయినప్పటికీ అమ్మకాలు ఆగలేదు. చాలా మంది ఖరీదైన మొబైల్ కొనుగోళ్లకు ఆసక్తి చూపారు. ఈ క్రమంలోనే ప్రీమియం శ్రేణి మొబైల్ ఫోన్లకు ఆదరణ పెరిగింది. రూ.14,000 నుంచి రూ.21,000-35,000 స్థాయి వరకు ధరలున్న స్మార్ట్‌ఫోన్ల కొనుగోళ్లు ఊపందుకున్నాయని, ప్రధానంగా షియామీ, ఒప్పో, వన్‌ప్లస్ మోడళ్లకు డిమాండ్ కనిపించిందని అంతర్జాతీయ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) గణాంకాలు చెబుతున్నాయి. మార్కెట్‌లో 80 శాతానికి వీటి వాటా చేరిందని ఐడీసీ ఈ సందర్భంగా పేర్కొన్నది. స్మార్ట్‌ఫోన్ వినియోగంలో అప్‌గ్రేడ్ అవుదామనుకునే వారి సంఖ్య క్రమేణా పెరుగుతున్నదని, డిజైన్, ఇతరత్రా సదుపాయాలను చూస్తున్నారని ఐడీసీ ఇండియా అసోసియేట్ రిసెర్చ్ మేనేజర్ (క్లయింట్ డివైజెస్) ఉపాసన జోషి అన్నారు.

**ఎన్నెన్నో ఫీచర్లు**

ఈ ఏడాది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు ఎన్నెన్నో కొత్త ఫీచర్లు అందుబాటులోకి వచ్చాయి. మార్కెట్‌లోకి అప్‌గ్రేడ్ వెర్షన్లు రావడంతో మరెన్నో సౌకర్యాలూ చేతికందాయి. కెమెరాలు, శక్తివంతమైన సెన్సార్లు, అధిక మెమరీ సామర్థ్యం, ర్యామ్, చార్జింగ్, టచ్ స్క్రీన్, దాని పరిమాణం, పిక్చర్, సౌండ్ నాణ్యతలు ఇలా చాలా రకాల్లో స్మార్ట్‌ఫోన్లు అభివృద్ధి చెందాయి. 'గెలాక్సీ ఫోల్డ్' పేరుతో సామ్‌సంగ్ రూ.1.65 లక్షల స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్‌కు పరిచయం చేసింది. మోటోరోలా సైతం 'మోటో రాజ్' ద్వారా మడతబెట్టే ఫోన్‌ను తెచ్చింది. అయితే దేశీయ మార్కెట్‌లో దీని లభ్యతపై స్పష్టత లేదు. మరోవైపు ఈ ఏడాది మరింత మంది స్మార్ట్‌ఫోన్ తయారీదారులు టీవీల రంగంలోకి అడుగుపెట్టారు. సోనీ, ఎల్జీ, సామ్‌సంగ్ వంటి దిగ్గజాలకు పోటీగా షియామీ, వన్‌ప్లస్, మోటోరోలా, నోకియా స్మార్ట్ టీవీలు మార్కెట్‌లోకి వచ్చి చేరాయి. దేశీయ టెలివిజన్ మార్కెట్‌లో స్మార్ట్ టీవీల వాటా 18 శాతం నుంచి 43 శాతానికి పెరిగిందని షియామీ ఇండియా ఆన్‌లైన్ సేల్స్ అధిపతి రఘురెడ్డి తెలిపారు.

**ప్రభుత్వ ప్రోత్సాహకాలతో..**

దేశంలో స్మార్ట్‌ఫోన్ల తయారీకి ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలూ కలిసొచ్చాయి. కార్పొరేట్ పన్నును 22 శాతానికి తగ్గించడం, కొత్త ఉత్పాదక కేంద్రాలకు 15 శాతం రేటునే సూచించడంతో విదేశీ సంస్థలు భారత్ వైపు తరలి వచ్చాయి. దేశీయంగానే యాపిల్ సంస్థ ఐఫోన్ ఎక్స్‌ఆర్‌ను తయారు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడి నుంచే బయటి దేశాలకు ఎగుమతి చేయాలనీ చూస్తున్నది. రూ.2 వేల కోట్ల పెట్టుబడులకు సాల్కాంప్ ముందుకు వచ్చింది. ఐఫోన్ చార్జర్లకు సంబంధించి అతిపెద్ద సరఫరాదారు, ఉత్పత్తిదారుగా సాల్కాంప్ ఉన్నది. చెన్నై సమీపంలోగల ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లోని నోకియా ప్లాంట్‌ను టేకోవర్ చేస్తున్నారు. 2020 మార్చి నుంచి ఇక్కడ ఉత్పత్తి మొదలు కానున్నది. కనీసం 10 వేల మందికి ఉపాధి లభించవచ్చునని అంచనా. 2025 నాటికి దేశంలో 100 కోట్ల మొబైళ్ల తయారీని మోదీ సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది.

**వచ్చే ఏడాదీ జోరే**

2020లోనూ స్మార్ట్‌ఫోన్లకు గిరాకీ బాగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వచ్చే ఏడాది స్మార్ట్‌ఫోన్ మార్కెట్ వృద్ధి రెండంకెల స్థాయికి చేరుకోవచ్చని 12-14 శాతంగా నమోదు కావచ్చని కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్ తరుణ్ పాఠక్ అంటున్నారు. దిగుమతులూ భారీగా పెరుగవచ్చని చెబుతున్నారు. ఈ క్రమంలోనే 2022 నాటికి దేశంలోని 70 కోట్లకు పైగా జనాభా వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉంటాయని అంచనా వేశారు. రాబోయే 4-5 ఏండ్లలో 100 కోట్లకుపైగా స్మార్ట్‌ఫోన్లు అమ్ముడవుతాయన్నారు. 5జీ రాకతో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు జెట్ స్పీడును అందుకోవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. ఇక షాపింగ్ నుంచి బ్యాంకింగ్ వరకు.. వినోదం నుంచి ప్రయాణం వరకు నేడు అంతా స్మార్ట్‌ఫోన్లపైనే ఆధారపడాల్సి వస్తుందని, దీంతో స్మార్ట్‌ఫోన్ లేనిదే రోజు గడువని పరిస్థితి వచ్చేసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియా, సెల్ఫీలు సరేసరి అంటున్న విశ్లేషకులు.. విస్తరిస్తున్న నగదు రహిత ఆర్థిక వ్యవస్థ కూడా స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని అమాంతం పెంచేసిందని గుర్తుచేస్తున్నారు. మొత్తానికి డిజిటల్ ప్రపంచం తలుపులను తెరిచే తాళం చెవి స్మార్ట్‌ఫోనే అవుతున్నది.

# అందరికీ 5జీ ఇస్తాం

హువావీసహా అన్ని సంస్థలూ ట్రయల్ చేసుకోవచ్చు: టెలికం మంత్రి రవి శంకర్ ప్రసాద్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** సూపర్-ఫాస్ట్ నెట్‌వర్క్ 5జీ పరిశీలనకు అందరికీ అవకాశం ఉంటుందని, చైనాకు చెందిన హువావీతోపాటు అన్ని సంస్థలకూ ట్రయల్స్ కోసం 5జీ స్పెక్ట్రంను ఇస్తామని టెలికం శాఖ మంత్రి రవి శంకర్ ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం ఇక్కడ మాట్లాడుతూ 'భారత్.. ఏ సంస్థనూ 5జీ ట్రయల్స్‌కు దూరంగా పెట్టబోదు. హువావీతోపాటు అన్ని ఎక్విప్‌మెంట్ సరఫరాదారులకు, టెలికం సేవల సంస్థలకు 5జీ స్పెక్ట్రంను ఇస్తాం' అని అన్నారు. హువావీపై అమెరికా నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా ప్రకటన హువావీకి గొప్ప ఉపశమనాన్నే కలిగించింది. 5జీ ట్రయల్స్‌కు సంబంధించి టెలికం శాఖ తుది ప్రకటన చేస్తుందని తెలిపారు. '5జీ అనేది భవిష్యత్తు.. వేగం.. మేము 5జీలో కొత్తదనాన్ని ప్రోత్సహిస్తాం' అని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి ఆఖర్లోగా 5జీ ట్రయల్స్ జరుగవచ్చని సమాచారం. ఇందులో పాల్గొనేందుకు నోకియా, ఎరిక్సన్, హువావీ, జెడ్‌టీఈ, సామ్‌సంగ్ తదితర అన్ని మొబైల్ తయారీదారులు, టెలికం ఆపరేటర్లు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో అన్ని విదేశీ పెట్టుబడులను ఒకేలా, పారదర్శకంగా భారత ప్రభుత్వం చూస్తుందన్న ఆశాభావాన్ని హువావీ వ్యక్తం చేసిన సంగతి విదితమే. ఈ క్రమంలో హువావీకి అనుకూల సంకేతాలు రావడం ఆ సంస్థకు ఆనందం కలిగిస్తున్నది. ప్రపంచ టెలికం రంగంలో, స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో భారత్ దూసుకుపోతున్నది తెలిసిందే. దీంతో ఇక్కడి అవకాశాలను ఏ సంస్థా విడిచి పెట్టడం లేదు.




సెలెక్ట్ న్యూఇయర్ ఆఫర్లను విడుదల చేస్తున్న సినీ నటి మెహ్రీన్. చిత్రంలో కంపెనీ డైరెక్టర్ మురళి రేతినేని

## సెలెక్ట్ నూతన సంవత్సర ఆఫర్లు

**హైదరాబాద్, డిసెంబర్ 30:** ప్రముఖ రిటైల్ మొబైల్ విక్రయ సంస్థ సెలెక్ట్ నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. 'ది గ్రేట్ 2020' పేరుతో ప్రకటించిన ఈ ఆఫర్లలో 3జీబీ+32జీబీ స్మార్ట్‌ఫోన్‌తోపాటు ఎల్ఈడీ కలుపుకొని రూ.9,999కి అందిస్తున్న సంస్థ.. హోమ్ థియేటర్ కలుపుకొని ఎల్ఈడీ టీవీని రూ.10,999కి, ఎంపిక చేసిన యాపిల్ ఫోన్లపై రూ.2,020 రాయితీ, ఒప్పో, వివో, ఎంఐకి చెందిన పలు ఫోన్లపై 50 శాతం తక్కువకే విక్రయిస్తున్నది. వీటితోపాటు రూ.8 వేల విలువైన యాక్సెసరిస్‌ను కేవలం రూ.2,020కి అందిస్తుండగా, జోడి ఫోన్‌ను రూ.2,020కి, యాక్సెసరిస్‌లపై 80 శాతం తక్కువకే అందిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. సంక్రాంతి పండుగ వరకు అందుబాటులో ఉండనున్న ఈ ప్రత్యేక ఆఫర్లు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఉన్న 63 స్టోర్లలో లభించనున్నాయి. ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్ మురళి మాట్లాడుతూ..ప్రస్తుతం 60కి పైగా స్టోర్లను నిర్వహిస్తుండగా, వచ్చే ఏడాది చివరినాటికి ఈ సంఖ్యను 100కి పెంచుకోనున్నట్లు ప్రకటించారు.

## రూ.1,700 కోట్ల బకాయిలు చెల్లించాం

బీఎస్ఎన్ఎల్ సీఎండీ పీకే పుర్వార్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** ప్రభుత్వరంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగామ్ లిమిటెడ్(బీఎస్ఎన్ఎల్) పాత బకాయిలను భారీగా తగ్గించుకున్నది. వెండర్స్ చెల్లించాల్సిన వాటిలో రూ.1,700 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు కంపెనీ సీఎండీ పీకే పుర్వార్ తెలిపారు. అలాగే నవంబర్ నెలకుగాను రూ.800 కోట్ల ఉద్యోగులకు వేతనాలను చెల్లించినట్లు చెప్పారు. సంస్థకు ప్రస్తుతం ఉన్న రూ.10 వేల కోట్ల రుణాల్లో రూ.1,700 కోట్ల రుణాలను వెండర్స్, కాంట్రాక్టర్లకు చెల్లించినట్లు కంపెనీ అధినేత వెల్లడించారు. నష్టాల్లో కొనసాగుతున్న ప్రభుత్వరంగ సంస్థలైన బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌లను విలీనం చేయడంతోపాటు రూ.69 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే ఈ రెండు సంస్థల్లో ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని కూడా ప్రవేశపెట్టింది.

## వొడాఫోన్‌కు వినియోగదారుల షాక్

గత నెలలో 3.63 కోట్లు తగ్గిన కస్టమర్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** టెలికం సేవల సంస్థయైన వొడాఫోన్ ఐడియాకు వినియోగదారులు షాకిచ్చారు. నవంబర్ నెలలోనే 3.63 కోట్ల మంది వినియోగదారులు తగ్గడంతో మొత్తం సంఖ్య 33.63 కోట్లకు తగ్గినట్లు తెలుస్తున్నది. అక్టోబర్ నెలలో 1.89 లక్షల మంది పెరిగినట్లు వెల్లడించిన సంస్థకు ఆ మరుసటి నెలలోనే భారీ స్థాయిలో తగ్గడం విశేషం. అక్టోబర్ చివరి నాటికి 37,26,689 మంది వినియోగదారులు ఉన్నట్లు టెలికం నియంత్రణ మండలి ట్రాయ్‌కు సమాచారం అందించిన సంస్థ..ఆ మరుసటి నెలలో ఈ సంఖ్య 33,63,57,324కి తగ్గినట్లు వెల్లడించింది. నికరంగా చూస్తే 3,63,19, 365 మంది వినియోగదారులను సంస్థ కోల్పోయింది. దీనిపై వొడాఫోన్ ఐడియా వర్గాలు స్పందించలేదు. క్రియాశీలక వినియోగదారులను తగ్గించడం వల్లనే కస్టమర్లు సంఖ్య భారీగా తగ్గినట్లు ఈ వర్గాలు వెల్లడించాయి. యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల కాలపరిమితిని కూడా 120 రోజుల నుంచి 90 రోజులకు తగ్గించింది సంస్థ.

# గోల్డ్ @ రూ.45,000

వచ్చే ఏడాది చేరవచ్చన్న అంచనాలు



**ముంబై, డిసెంబర్ 30:** కొత్త ఏడాది బంగారం ధరలు సరికొత్త స్థాయికి చేరవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. 10 గ్రాములు రూ.45 వేలను కూడా తాకే అవకాశాలు కనిపిస్తున్నాయి. భౌగోళిక రాజకీయ ప్రకంపనలు, ఆర్థిక ఇబ్బందులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఒడిదుడుకులు.. పసిడి ధరలను పరుగులు పెట్టించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది ప్రథమార్ధంలో బంగారం ధరలు పుంజుకున్నా.. ప్రభుత్వ విధానాలు, స్టాక్ మార్కెట్ల లాభాలతో ద్వితీయార్ధంలో తగ్గుముఖం పట్టాయి. అయితే వచ్చే ఏడాది మాత్రం ధరలు దౌడు తీయడం ఖాయమని మార్కెట్ పండితులు విశ్లేషిస్తున్నారు. '2020లో మదుపరులకు భౌగోళిక రాజకీయ ప్రతికూల పరిస్థితులు సవాల్ విసిరే వీలున్నది. అమెరికా-చైనా వాణిజ్య సంక్షోభం, మధ్యప్రాచ్య దేశాల్లో సంఘర్షణలు ఇబ్బందుల్ని సృష్టించవచ్చు. ఈ క్రమంలో బంగారంపై పెట్టుబడులకు డిమాండ్ పెరుగవచ్చు. ఇది ధరల పెరుగుదలకు దారితీస్తుంది' అని కామ్‌ట్రెండ్జ్ రిసెర్చ్ డైరెక్టర్ జ్ఞానశేఖర్ త్యాగరాజన్ పీటీఐతో అన్నారు. దీంతో 10 గ్రాములు ఎంసీఎక్స్‌లో రూ.41,000-41,500లను చేరవచ్చని, గరిష్ఠంగా రూ.44,500-45,000లను తాకవచ్చని అన్నారు.

**పెరిగిన నిల్వలు**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)సహా 14 దేశాల సెంట్రల్ బ్యాంకులు తమ బంగారం నిల్వలను ఒక టన్నుకుపైగా పెంచుకున్నాయని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) గణాంకాలు చెబుతున్నాయి. 2019లో ఆర్బీఐ పసిడి కొనుగోళ్లు పెద్ద ఎత్తున పెరిగాయని డబ్ల్యూజీసీ ఇండియా ఎండీ సోమసుందరం పీఆర్ తెలిపారు. ఆర్బీఐ పుత్తడి నిల్వలు 60 టన్నులను దాటవచ్చని అంచనా వేశారు. ప్రపంచ దేశాల్లో చైనా, రష్యాలు అత్యధికంగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయన్నారు. ఈ ఏడాది ఒకానొక దశలో 10 గ్రాముల పసిడి ధర రూ.39,900లను తాకిన విషయం తెలిసిందే. ప్రథమార్ధంలో బంగారానికి మార్కెట్ నుంచి మంచి ఆదరణ కనిపించిందని అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి (జీజేసీ) చైర్మన్ అనంత పద్మనాభన్ తెలిపారు. ఆరంభంలో తులం ధర దాదాపు రూ.31,500-32,000 వద్ద కదలాడటంతో కస్టమర్లు కొనేందుకు ఆసక్తి చూపారని చెప్పారు.

## అయ్యన్న ఇన్‌ఫ్రాకు క్రియేట్ అవార్డు




రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డిల నుంచి క్రియేట్-2019 అవార్డును అందుకుంటున్న అయ్యన్న ఇన్‌ఫ్రా అధినేత శ్రీధర్

**హైదరాబాద్, డిసెంబర్ 30:** క్రెడాయ్ తెలంగాణ అందించిన క్రియేట్ అవార్డుల్లో హైదరాబాద్‌కు చెందిన అయ్యన్న ఇన్‌ఫ్రా వరుసగా రెండోసారి సత్తాచాటింది. తొలి ఎడిషన్‌లో సీఎస్ఆర్ యాక్టివిటీస్‌గాను అవార్డును దక్కించుకున్న సంస్థ..వరుసగా రెండోసారి క్రియేట్-2019లోనూ ప్రతిష్ఠాత్మక అవార్డును సొంతం చేసుకున్నది. హైదరాబాద్ చాప్టర్‌కు సంబంధించి రూ.70 లక్షల లోపు ధర కలిగిన నాన్ మల్టీ స్టోరెడ్ గ్రేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్ విభాగంలో సంస్థ నిర్మిస్తున్న ప్రాజెక్టుకు ఈ క్రియేట్ అవార్డు లభించింది. ఈ ప్రతిష్ఠాత్మక క్రియేట్ అవార్డు గెలుచుకోవడంపై కంపెనీ అధినేత శ్రీధర్ సంతోషం వ్యక్తంచేశారు. ఈ అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని, సంస్థపై కస్టమర్లు పెట్టుకున్న నమ్మకానికి ఈ అవార్డు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

## అవకాశాలను అందిపుచ్చుకుంటాం: టాటా సన్స్

**ముంబై, డిసెంబర్ 30:** ఈ అనిశ్చిత పరిస్థితిల్లోనూ నూతన సంవత్సరంలో అవకాశాలను అందిపుచ్చుకుంటామని టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ధీమా వ్యక్తంచేశారు. ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ వరకు సేవలు అందిస్తున్న 110 బిలియన్ డాలర్ల విలువైన టాటా గ్రూపు భవిష్యత్తులో మరింత బలోపేతంకానున్నదని నూతన సంవత్సరం సందర్భంగా ఉద్యోగులకు రాసిన ఈ-మెయిల్స్‌లో పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఆరేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోవడంపై ఆయన స్పందిస్తూ..ఈ ఇబ్బందికర పరిస్థితుల నుంచి గట్టెక్కడానికి, నూతన మార్కెట్లలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తామన్నారు.



పినపాక మండలం సింగిరెడ్డిపల్లి ఎత్తిపోతల వద్ద మొక్క నాటుతున్న మంత్రి అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



సోమవారం అఫ్జల్ గంజ్‌లోని కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆవరణలో మొక్కనాటుతున్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్



సోమవారం ఆసిఫాబాద్‌లోని తన కార్యాలయం ఆవరణలో మొక్క నాటుతున్న ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రెడ్డి



తన ఫామ్‌హౌస్‌లో మొక్క నాటుతున్న సినీనటుడు అభినవ్ సర్దార్

## చెట్లు పెంచడం సామాజికబాధ్యత

- గ్రీన్ చాలెంజ్‌లో మొక్కలునాటిన ప్రముఖులు

**హైదరాబాద్/ ఆసిఫాబాద్, నమస్తే తెలంగాణ/గౌతంనగర్:** గ్రీన్‌ఇండియా చాలెంజ్ ఒక మహత్తరమైన కార్యక్రమమని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్ అన్నారు. ఎంపీ సంతోష్‌కుమార్ విసిరిన సవాల్‌ను స్వీకరించిన ఆయన సోమవారం అఫ్జల్‌గంజ్‌లోని కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆవరణలో మూడు మొక్కలు నాటారు. గ్రీన్‌చాలెంజ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మానవజాతి మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని, వాటిని నాటడమే కాదు.. పెంచడాన్నీ ప్రజలు సామాజిక బాధ్యతగా చేపట్టాలని సూచించారు. ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ వైస్‌చాన్స్‌లర్ సురేశ్, ఉన్నత విద్యా మండలి చైర్మన్ పాపిరెడ్డి, రాష్ట్రంలోని 33 జిల్లా గ్రంథాలయాల చైర్మన్లకు హరిత సవాల్ విసిరారు. గ్రీన్‌చాలెంజ్‌ను స్వీకరించిన ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఆసిఫాబాద్‌లోని తన కార్యాలయం ఆవరణలో మొక్క నాటారు. తెలంగాణ సోలార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుర్ర అశోక్‌కుమార్‌గౌడ్ మేడ్చల్ దయానంద్ నగర్‌లోని నివాసంలో మొక్కలు నాటారు.



## లక్షలోపు రుణరైతులు 40.49 లక్షలు

- రుణమాఫీ వర్తించే రైతులను గుర్తించిన ఎస్సెల్బీసీ
- 2014తో పోలిస్తే 5.20 లక్షల మంది అధికం?
- ఆర్థిక, వ్యవసాయశాఖలకు నివేదిక!

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో లక్ష లోపు పంట రుణం తీసుకున్న రైతులు 40.49 లక్షల మంది ఉన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించి ప్రాథమిక లెక్కలను ఎస్సెల్బీసీ ప్రభుత్వానికి సమర్పించినట్టు సమాచారం. విశ్వసనీయ వివరాల ప్రకారం.. రూ.లక్ష వరకు ఉన్న పంటరుణాల మొత్తం రూ. 28,694 కోట్లుగా ఉన్నది. వీటికి వడ్డీ రూ. 2,029 కోట్లు కలిపి.. మొత్తంగా రూ.30,723 కోట్లు రుణమాఫీ చెల్లించాల్సి ఉంటుందని ప్రాథమికంగా నివేదించినట్టు సమాచారం. దాదాపు 40.49 లక్షల మంది రైతులు రూ.లక్ష లోపు పంటరుణం తీసుకున్నవారు ఉన్నారని బ్యాంకులు ప్రభుత్వానికి తెలిపాయి. రూ.లక్ష వరకు పంటరుణం తీసుకుని, ఆ తర్వాత పెరిగిన వడ్డీ సొమ్ముతోఉన్న మొత్తమే అధికంగా ఉన్నట్టు గుర్తించారు. రుణం, వడ్డీ కలిపి రూ.లక్ష పైన రూ.14,765 కోట్లుగా ఉన్నట్టు బ్యాంకులు సమాచారమిచ్చాయి. ఈ మేరకు బ్యాంకులు ప్రాథమిక లెక్కలను (టెనిటివ్ డాటా) వ్యవసాయశాఖ, ఆర్థిక శాఖలకు తాజాగా నివేదించాయి. టీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో రూ.లక్షలోపు పంట రుణాలను మాఫీ చేయనున్నట్టు ప్రకటించిన విషయం విదితమే. అసెంబ్లీ సమావేశాల్లో కూడా 2018 డిసెంబర్ 11 వరకు తీసుకున్న పంటరుణాలను మాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లు కూడా కేటాయించారు. మాఫీ ఆలస్యం కావడం, విడుతలవారీగా చేస్తుండటం, గతంలోనే రైతులపై వడ్డీభారం పడటంతో రైతులు రుణాలు రెన్యువల్ చేసుకోవాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రస్తుత వడ్డీని కూడా ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టంచేశారు.

**లెక్కలు తీసిన బ్యాంకర్లు**

డిసెంబర్ 11 వరకు రూ.లక్షలోపు ఉన్న పంటరుణాల లెక్కలు తీయాలని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అన్ని బ్యాంకులు బంగారం తాకట్టు పెట్టి పంట రుణాలకు తీసుకున్న మొత్తాన్ని లెక్కతీశారు. రైతుకు నేరుగా ఇచ్చేది చెక్కుల రూపంలోనా? మరొక రకంగా ఇస్తారా అనేది స్పష్టత లేదు. బ్యాంకులు మాత్రం రైతు ఖాతాకు జమచేయాలని సూచిస్తున్నాయి. అయితే 2014లో తొలిసారిగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రుణమాఫీ చేసినప్పుడు కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొని రుణ మాఫీ చేశారు.18 ఏండ్లలోపు పిల్లలు ఉంటే తల్లిదండ్రులతో కలిసి ఒక కుటుంబంగా పరిగణించారు. అంతకుమించి వయస్సు ఉంటే మరొక కుటుంబంగా గుర్తించారు. 2014 రుణమాఫీలో భాగంగా 35.29 లక్షల మంది రైతులకు రూ.16,138 కోట్లు రుణాలను బ్యాంకు ఖాతాలకు పంపి మాఫీచేశారు. 2014తో పోలిస్తే ప్రస్తుతం 5.20 లక్షల మంది రైతులు అదనంగా ఉన్నట్టు బ్యాంకులు గుర్తించాయి.



సోమవారం మణికొండలో సినీనటుడు అలీని ఆయన నివాసానికి వెళ్లి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పరామర్శించారు. ఇటీవలే అలీ మాతృమూర్తి మరణించారు.

# అన్నీ అమ్మభాషలోనే!

- తెలంగాణ ఘనకీర్తి 'తెలుగు వికీ'లో పదిలం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం
- ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌తో ఐటీశాఖ ఒప్పందం
- తెలుగులో వ్యాసాలకు పిలుపు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పెరిగిన సాంకేతికతతో సమస్త సమాచారం ఇప్పుడు వికీపీడియాలో లభిస్తున్నది. కానీ, సమాచారమంతా ఆంగ్లంలో ఉండటం ఇబ్బందిగా మారుతున్నది. ఈ సమస్యను తీర్చేందుకు తెలుగు వికీపీడియా(తెవికీ) అందుబాటులో ఉన్నది. దీని గురించి చాలా మందికి తెలియదు. తెలంగాణ ఘనకీర్తిని రాష్ట్ర ప్రజానీకానికి అమ్మభాషలో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. తెలంగాణ డిజిటల్ విభాగం ఆధ్వర్యంలో 'ప్రాజెక్ట్ తెలుగు వికీ'ని రూపొందించింది. తెలుగు వికీపీడియా అభివృద్ధి లక్ష్యంగా ట్రిపుల్ ఐటీ హైదరాబాద్‌తో ఐటీ శాఖ ఒప్పందం కుదుర్చుకున్నది. ఔత్సాహికులందరినీ ఈ ప్రాజెక్టులో భాగస్వాములనుచేసి తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, కళలు, స్థలాలు, భౌగోళిక, స్థితిగతులు, రాజకీయాలు, సినిమాలు, ప్రముఖులు, శాస్త్ర విజ్ఞాన సంబంధమైన అంశాల గురించిన సమాచారాన్ని తెలుగు వికీపీడియాలో చేర్చి భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నది. ఈ ప్రాజెక్టులో ట్రిపుల్ ఐటీ తరపున నలుగురు సభ్యులు పనిచేస్తున్నారు. ఒక్కొక్కరి పరిధిలో 30 మంది వలంటీర్లున్నారు. డిజిటల్ మీడియా విభాగం జిల్లాకు ఇద్దరు వలంటీర్లను నియమించుకుంటున్నది. తెలుగు వికీపీడియాలో భాషానిష్ణాతులు, జర్నలిస్టులు, సాంకేతిక నిపుణుల సహకారం కూడా తీసుకోవాలని నిర్ణయించారు. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో ఏర్పాటుచేసిన తెలుగు వికీ స్టాల్‌కు సందర్శకుల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నది.



హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనలో తెలుగు వికీ స్టాల్‌ను దర్శించిన గవర్నర్ తమిళిసై (ఫైల్)

**రాయండి.. 'తెవికీ'కి పంపండి**

పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలు సందర్శించినా, ఆసక్తికర అంశాలు చూసినా కొందరు సామాజిక మాధ్యమాల్లో భావాలను, అనుభూతులనురాస్తూ ఫొటోలను పోస్టుచేస్తున్నారు. వాటిని తెలుగు వికీపీడియా వెబ్‌సైట్‌లో రాసి పంపిస్తే భావితరాలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇంగ్లిషులో 75 లక్షల వ్యాసాలుంటే.. తెలుగులో 72 వేల వ్యాసాలు మాత్రమే ఉన్నాయి. సమాచారంతోపాటు ముఖ్యమైన ప్రదేశాలు, పర్యాటక స్థలాలు, ఆసక్తి రేకెత్తించే ఫొటోలు, వీడియోలను వికీ కామన్స్‌లో చేర్చవచ్చు. కొటేషన్లను వికీకోట్స్‌లో, పుస్తకాలను వికీబుక్స్‌లో, పదాలకు అర్థాలను విక్షనరీ లాంటి వికీపీడియా సోదర ప్రాజెక్టుల్లో పాలు పంచుకోవచ్చు. అరవింద్ అనే చరిత్ర పరిశోధకుడు తెలంగాణవ్యాప్తంగా 1,000కి పైగా గ్రామాలు సందర్శించి 30 వేల ఫొటోలను సేకరించారు. వాటిని తెలుగు వికీకి అందించారు.

**తెలంగాణ సమగ్ర సమాచారమే లక్ష్యం**



తెలంగాణకు సంబంధించిన భాష, సంస్కృతి, ప్రముఖులు, చారిత్రక ప్రదేశాలు వంటి అంశాల గురించి సమగ్ర సమాచారం వికీపీడియాలో ఉంటేనే ప్రజలకు తెలుస్తుంది. ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ సహకారంతో ప్రాజెక్ట్ వికీని ప్రారంభించాం. తెలంగాణ సమగ్ర సమాచారం తెలుగులో దిశగా ప్రాజెక్ట్ వికీని చేపట్టాం.

- దిలీప్ కొణతం, తెలంగాణ డిజిటల్ మీడియా వింగ్ డైరెక్టర్

**భాషా, సంస్కృతిని కాపాడేందుకే 'తెవికీ'**



భాష, సంస్కృతి నిలబడాలంటే తెలుగు వికీపీడియా అవసరం ఎంతో ఉన్నది. తెవికీ ద్వారా సమాచారాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉన్నది. విజ్ఞానం ఎక్కువగా ఉన్న చోటే జాతిగానీ, సమాజంగానీ బాగుపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఎంతో సహకరిస్తున్నది.

- ప్రొఫెసర్ వాసుదేవవర్మ, ట్రిపుల్ ఐటీ-హెచ్, ప్రాజెక్టు డైరెక్టర్

## ప్రాణం తీసిన బిర్యానీ బిల్లు

- బిల్లు చెల్లింపులో స్నేహితుల మధ్య ఘర్షణ
- మృతుడి ముగ్గురు స్నేహితుల రిమాండ్

**దోమలగూడ:** బిర్యానీ బిల్లు చెల్లించడంలో మొదలైన లొల్లి చివరికి ఒకరి ప్రాణాన్ని బలిగొన్నది. మృతుడి ముగ్గురు స్నేహితులను జైలుపాలు చేసింది. ఈ ఘటన ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకొన్నది. సీఐ మురళీకృష్ణ వివరాల ప్రకారం.. హన్మకొండకు చెందిన అభిలాష్ (28) ఎంబీఏ చదివి ఉద్యోగాన్వేషణలో హైదరాబాద్ నగరానికి వచ్చి.. రాంనగర్ ప్రాంతంలో ఉండే స్నేహితుడు వంశీతో ఉంటున్నాడు. ఈ నెల 24వ తేదీన మరో ఇద్దరు స్నేహితులు హరీశ్, చందుతో కలిసి వంశీ, అభిలాష్ మద్యం సేవించారు. అర్ధరాత్రి బిర్యానీ తినేందుకు నారాయణగూడలోని ఓ హోటల్‌కు వెళ్లారు. అక్కడ బిల్లు చెల్లించే విషయంలో స్నేహితుల మధ్య ఘర్షణ చోటుచేసుకొన్నది. ఇంటికి తిరిగొచ్చిన తర్వాత కూడా బిర్యానీ బిల్లు విషయంపై మరోసారి నలుగురి మధ్య మాటామాటా పెరిగింది. ఆవేశానికి గురైన వంశీ.. అభిలాష్ ముఖంపై దాడిచేయడంతో కింద పడి అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. ముగ్గురు స్నేహితులు కలిసి అభిలాష్‌ను సోమాజిగూడ యశోద దవాఖానకు తరలించారు. రెండురోజుల తర్వాత నిమ్స్‌కు తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ 29వ తేదీ తెల్లవారుజామున అభిలాష్ మృతిచెందాడు. ఆదివారం అభిలాష్ మృతదేహానికి డాక్టర్లు పోస్టుమార్టం నిర్వహించారు. అభిలాష్ తండ్రి రమేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై హత్య కేసు నమోదుచేశారు. వంశీతో పాటు హరీశ్, చందును పోలీసులు అరెస్ట్‌చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు.

## భద్రతా కమిషన్ ఏర్పాటుకు గడువివ్వండి

- హైకోర్టును కోరిన ఇరురాష్ట్రాల హోంశాఖ ముఖ్యకార్యదర్శులు
- కోర్టు ధిక్కరణ కేసులో స్వయంగా హాజరైన ఉన్నతాధికారులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర భద్రతా కమిషన్ (స్టేట్ సెక్యూరిటీ కమిషన్), రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో పోలీసు ఫిర్యాదు మండలి (పోలీస్ కంప్లయింట్స్ అథారిటీ) ఏర్పాటుచేయాలని ఇచ్చిన ఆదేశాలను అమలుకాలేదన్న ధిక్కరణ కేసులో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల హోం శాఖ ముఖ్యకార్యదర్శులు కేఎంఆర్ కిశోర్, రవి గుప్త సోమవారం హైకోర్టుకు హాజరయ్యారు. రెండు సంస్థల ఏర్పాటుకు రెండు నెలల సమయం కావాలని విజ్ఞప్తిచేయగా.. నాలుగువారాల సమయం ఇస్తున్నట్టు హై కోర్టు పేర్కొన్నది. గత విచారణ సందర్భంగా డిసెంబర్ 27 నాటికి ఈ సంస్థలను ఏర్పాటుచేయాలని లేదా హోంశాఖ ముఖ్యకార్యదర్శులు స్వయంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించడంతో వారు సోమవారం హైకోర్టు ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. తదుపరి విచారణను ఫిబ్రవరి మూడోతేదీకి వాయిదా వేసింది.

## మార్చి వరకు 52 ప్రత్యేక రైళ్లు


**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రద్దీని దృష్టిలో ఉంచుకొని 52 ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-గౌహతి-సికింద్రాబాద్ మధ్య 26 సర్వీసులు, సికింద్రాబాద్-రెక్సల్-సికింద్రాబాద్ మధ్య మరో 26 సర్వీసులు జనవరి రెండు నుంచి మార్చి 31 వరకు సేవలందిస్తాయని చెప్పారు. తెలంగాణలో ఖాజీపేట, రామగుండం, మంచిర్యాల, మహారాష్ట్రలోని బల్లార్షా స్టేషన్లలో ఆగుతాయని తెలిపారు.




నమస్తే తెలంగాణ WWW. NTNEWS.COM

జిందగీ

మంగళవారం 31 డిసెంబర్ 2019 /nt.zindagi



బేకరీ అంటే..
బెంగళూరు బేకరీసే అనుకుంటారు చాలామంది.
కానీ.. అంతకంటే మెరుగైన.. మేలైన బేకరీస్ తెలంగాణవీ ఉన్నాయి.
అవేవో ఇప్పటికిప్పుడు వెలిసినవి కావు..
27 ఏండ్ల క్రితమే హైదరాబాద్ కేంద్రంగా ఆవిర్భవించాయి.
అలాంటివాటిలో మొదటిది 'కంట్రీ ఓవెన్'.
కస్టమర్ ఫ్రెండ్లీగా హైదరాబాద్‌లో స్టార్టయి న్యూజెర్సీ.. వర్జీనియాల్లోనూ కమ్మని రుచి చూపిస్తున్న కంట్రీ ఓవెన్.. ఇండియాలోనే ఫస్ట్ 'ఈ-కామర్స్' బేకరీ.
కస్టమర్స్‌కి సొంతింటి బేకరీగా నాణ్యమైన.. సహజమైన ఐటమ్స్‌తో మెప్పిస్తున్న 'కంట్రీ ఓవెన్'.. న్యూ ఇయర్ కేక్స్‌తో మనకోసం రెడీగా ఉంది.

పాల్సానీ గ్రూప్స్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు






# మన రుచి.. అభిరుచి.. కంట్రీ ఓవెన్!

అమీర్‌పేట..గ్రీన్‌పార్క్ హోటల్‌కి బిల్కుల్ ఆపోజిట్‌లో ఉంటుంది కంట్రీ ఓవెన్ బేకరీ. న్యూ ఇయర్ రేపే కదా?ఎక్కడా లేని కేకుల రద్దీ.. సందడి ఇక్కడ కనిపిస్తున్నది.వీ ళ్లంతా ఆఫ్‌లైన్ కస్టమర్లు. కంట్రీ ఓవెన్‌కు మెయిన్ గిరాకీ ఆన్‌లైన్ కస్టమర్లు. మాస్టర్ నుంచి పార్సిల్ బాయ్ దాకా ఇక్కడ అందరి ముఖాలలోనూ బిజీనెస్‌హ డావుడికని పిస్తున్నది. ఎవరూ ఒక ఐదు నిమిషాల కంటే ఎక్కువ సమయం ఇచ్చేట్లుకని పించడం లేదు. గట్టిగా అడిగితే 'సారీ' అనే సమాధానం తప్పితే వారి నుంచి వేరే ఏదీ ఎక్స్‌పెక్ట్ చేయలేం. వాళ్ల బిజీలో వాళ్లుంటారు ఇప్పుడుమ నకెందుకుఅం టారా? చెప్పుకోవాలి.ఒ క్కసారైనా చెప్పుకోవాలి. ఇప్పుడు మనకు తెలియదుకా నీ..2 7స వత్సరాల క్రితం కంట్రీ ఓవెన్‌కు సంబంధించినఫీ చర్స్‌రె గ్యులర్‌గా ప్రతీ తెలుగు.. ఇంగ్లీష్‌పేప ర్లలో వస్తుండేవి.అం తలాచెప్పుకోవాల్సిన మ్యాటరేం ఉంటుంది అంటే? చాలా ఉంది. కంట్రీ ఓవెన్ ఐడియా గురించి.. దానిఆ విర్భావం గురించి.. గురించి చెప్పుకోవాల్సింది చాలానే ఉంది.



**ఇప్పుడు** మనకో కేక్ కావాలంటే ఆన్‌లైన్‌లో ఆర్డరిస్తే అరగంటలో మన ముందు ఉంటుంది. ఐదు నిమిషాల్లో బిల్ పే అవుతుంది. కానీ.. 1993లో ఈ అవకాశం ఉందా?
ఈ యాప్స్.. సైట్స్ ఉన్నాయా? ముందు మొబైల్స్ ఉన్నాయా? బిల్ డెస్కులు ఉన్నాయా?
లేవు కదా? ఇప్పటి లాంటి ఆధునిక టెక్నాలజీ ఏదీ అందుబాటులో లేని సమయంలో 'ఇ-కామర్స్ సైట్'ను ప్రారంభించి ఓ చరిత్ర సృష్టించిన బేకరీ కంట్రీ ఓవెన్. ఇండియాలోనే తొలి 'ఇ-కామర్స్' ఫెసిలిటీ కల్పించిన సంస్థ. అంటే ఆన్‌లైన్ ద్వారా కేక్స్ ఆర్డరిచ్చే అవకాశం అన్నమాట. ఇండియాకు ఈ సిస్టమ్‌ను పరిచయం చేసి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది కంట్రీ ఓవెన్.
అంతేకాదు.. మనం ఇప్పుడు ఆర్డర్ ఇచ్చి ఐటమ్స్‌ను ఇంటికి ఎలా తెప్పించుకుంటున్నామో అలా 1998లోనే కంట్రీ ఓవెన్ ఈ అవకాశం కల్పించింది. హోం డెలివరీ అంటే ఎవరికీ తెలియని టైమ్ అది. అలాంటిది హోం డెలివరీని ఇంట్రడ్యూస్ చేసి మన ఇప్పటి ఫెసిలిటీస్‌కు ఆనాడే బాటలు వేసింది. ఇదంతా ఒక తెలంగాణ వ్యక్తి సాధించిన విజయంగా చెప్పుకోవచ్చు. కంట్రీ ఓవెన్ యజమాని కరీంనగర్‌కు చెందిన డాక్టర్ సుధాకర్‌రావు పొల్సాని.

### కంట్రీ ఓవెన్ కహానీ

అమీర్‌పేటలో అప్పుడప్పుడే విస్తరిస్తున్న అపార్ట్‌మెంట్ కల్చర్. ఒక అపార్ట్‌మెంట్‌లో కేక్ ఆర్డర్ డెలివరీ కోసం అమెరికా నుంచి ఆన్‌లైన్ బుకింగ్. అడ్రస్ ఆధారంగా డెలివరీ బాయ్ అపార్ట్‌మెంట్‌కు వెళ్లి 'అమ్మా కేక్' అంటాడు. 'ఏయ్ ఎవరయ్యా బాబూ? ఈ కేకేంటి.. కేకు?' అని కోప్పడుతుంది పెద్దావిడ. 'లే దమ్మా.. అమెరికాలో ఉండే మీ అబ్బాయి ఆర్డర్ చేశాడు' అంటే.. 'అమెరికా నుంచి మీకు ఎలా చెప్పాడు?' అంటూ గొడవపెట్టుకుందట. అంటే హోం డెలివరీ గురించి అప్పుడు ఇండియాలో పరిచయం లేదు. అందుకే కంట్రీ ఓవెన్ బేకరీ అప్పుడు ప్రధాన వార్తలకెక్కింది. ఇప్పుడైతే అడుగడుగునా హైటెక్ బేకరీలే. కానీ 1993లో హైదరాబాద్‌లో ఉన్న ఒకే ఒక్క హైటెక్ అండ్ హైజియన్ బేకరీ ఇదే. 1993లో ప్రారంభమైన 'కంట్రీ ఓవెన్' ఇప్పుడు అంచెలంచెలుగా అభివృద్ధి సాధిస్తూ అమెరికాలో మూడు బ్రాంచ్‌లు.. హైదరాబాద్‌లో 10 బ్రాంచ్‌లు.. వరంగల్‌లో మూడు బ్రాంచ్‌లుగా విస్తరించింది. కస్టమర్లకు తనపట్ల ఉన్న నమ్మకాన్ని.. నిజాయితీని నిలబెట్టుకుంటూ ముందుకెళ్తున్నది.



### రమాదేవి ఐడియా

కంట్రీ ఓవెన్ ఐడియా క్రెడిట్ సుధాకర్‌రావు భార్య రమాదేవిది. మెడికల్ కోర్సు చేసిన సుధాకర్‌రావు అబ్రాడ్‌లో డాక్టర్‌గా పనిచేశారు. ఆ సమయంలో రమాదేవి వివిధ దేశాల ప్రజల ఆహారపు అలవాట్లను.. జీవనశైలిని అధ్యయనం చేసేవారు. టెక్నాలజీని ఏ విధంగా వాడుకుంటున్నారో తెలుసుకున్నారు. ఈ ట్రెండ్‌ను ఇండియాలో అప్లికేట్ చేస్తే బాగుంటుందని అనుకున్నారు. ఇండియా వచ్చాక 'కంట్రీ ఓవెన్'కు శ్రీకారం చుట్టారు. 'ఈ-కామర్స్' సేవల్ని ఇండియా, అమెరికాలోకి కలిపి ఇప్పటివరకు 175 నగరాల్లో అందిస్తున్నారు. అమీర్‌పేట్, మాదాపూర్‌లో కంట్రీ ఓవెన్ ప్రొడక్ట్స్ తయారవుతాయి. రత్నదీప్, మోర్, విజేత, పీవీఆర్, సినీప్లానెట్ వంటి మాల్స్.. ఒరాకిల్, ఐఎస్‌బీ, హెక్సాగాన్, మోచిప్ వంటి ఎంఎన్‌సీ కంపెనీ బేకరీస్‌లో కంట్రీ ఓవెన్ ప్రొడక్ట్స్ అందుబాటులో ఉంటాయి. కంట్రీ ఓవెన్ సంవత్సరానికి మంచి లాభదాయకమైన ఆదాయమే సంపాదిస్తుందట.

### కస్టమర్ ఫ్రెండ్లీ

ఫుడ్ బిజినెస్‌లో ఒక్కో ఐటమ్‌కు కస్టమర్ల దృష్టిలో ఒక్కో స్థానం ఉంటుంది. దానిపట్ల ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. కంట్రీ ఓవెన్ కేకులు కావచ్చు.. బిస్కెట్లు కావచ్చు.. ఇతర బేకరీ ఐటమ్స్ కావచ్చు.. వీటి రుచి భిన్నంగా ఉంటుంది.. మొదట్నుంచి అదే కొనసాగుతున్నది. తెలంగాణ వంటకాలంటే ప్రజల్లో ఎలాంటి క్రేజ్ ఉందో.. కంట్రీ ఓవెన్ ఉత్పత్తులకూ అదే క్రేజ్ కొనసాగుతున్నది. ఒక తెలంగాణ వ్యక్తిగా సుధాకర్‌రావుకు మన టేస్ట్ ఏంటో తెలుసు కాబట్టి మనకు నచ్చే ఫ్లేవర్స్‌లో బేకరీ ప్రొడక్ట్స్ అందిస్తున్నారు.

### పిల్లలూ అదే బాటలో ..

సామాజిక కోణంలో అందరికీ నాణ్యమైన విద్య.. వైద్యం.. ఆహారం అందించాలనేది సుధాకర్‌రావు ఆలోచన. డాక్టర్ వెల్చాల కొండలరావు సలహాలు.. సూచనలతో 1983లో కరీంనగర్‌లో వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్‌ని ప్రారంభించారు. హైదరాబాద్ మినహాయించి సీబీఎస్‌ఈ సిలబస్ అందిస్తున్న తొలి స్కూల్ ఇదే కావడం విశేషం. 1989లో హైదరాబాద్‌లో సిస్టర్ నివేదిత స్కూల్ ప్రారంభించారు. సుధాకర్‌రావు.. రమాదేవికి ఒక కొడుకు.. కూతురు. ఇద్దరూ వ్యాపార వారసత్వాన్ని అందిపుచ్చుకొని సక్సెస్‌ఫుల్‌గా రాణిస్తున్నారు. అమెరికాలోని హాస్పిటల్స్‌లో మెడికల్ కోడింగ్ సర్వీసెస్, సోలార్ పవర్‌ప్లాంట్ ఏజెన్సీలను కొడుకు కార్తిక్ నిర్వహిస్తుండగా.. హెల్త్‌కేర్ పోర్టల్ 'మెడ్‌ఈజ్'ను కూతురు డాక్టర్ నిహారిక నిర్వహిస్తున్నారు. ప్రస్తుత బిజీ జీవితాలకు ఉపయోగపడే విధంగా అప్పటికప్పుడు అన్ని ఆహార పదార్థాలు తయారు చేసుకునేలా 'ఫుడ్‌ఈజ్' ప్లాంట్‌ను ప్రారంభించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. దీని బాధ్యతను కూడా నిహారిక చూసుకుంటున్నారు. కోడలు స్నేహ.. అల్లుడు డాక్టర్ నందు కూడా ఈ కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్నారు. వీటన్నింటినీ 'పొల్సానీ గ్రూప్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సుధాకర్‌రావు ఈ పొల్సానీ గ్రూప్స్ చైర్మన్. ఇతను హామ్ రేడియోకు గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ కూడా.

### స్వీట్ 2020

ఒకవైపు కంట్రీ ఓవెన్‌ను విజయవంతంగా నడిపిస్తూనే ఆ గొడుగు కింద ఇలాంటివెన్నో వ్యాపారాలు విజయవంతంగా నడిపిస్తున్నారు. నాణ్యతలో రాజీ లేకుండా మంచి రుచికరమైన ఫుడ్ ఐటమ్స్ అందిస్తున్నారు. తెలంగాణ వాళ్లు బేకరీ ఫీల్డ్‌లో ఉన్నారని ఎంతమందికి తెలుసు? మన నేటివిటీ.. మన ఇంట్లో చేసుకునే ఫ్లేవర్స్.. ఇంకేంది? మన ఇంట్లో కమ్మనైన కంట్రీ ఓవెన్ కేకులతో 2020లోకి అడుగుపెడదాం. ఇక్కడ దొరికే దొరికే ఫ్రెష్ అండ్ డిఫరెంట్ ఫ్లేవర్స్ క్రీమ్ కేక్స్, కుకీస్, చికెన్ లాలిపాప్స్, స్వీట్స్, చాక్‌లెట్ బోకెట్స్, మిల్లెట్ కేక్స్, షుగర్ ఫ్రీ కేక్స్, జాగెరీ కేక్స్, వేగన్ కేక్స్ వంటివి ఆర్డర్ చేసుకోవాలనుకుంటే www.countryoven.com ద్వారా కంట్రీ ఓవెన్‌ను సంప్రదించవచ్చు.

### బ్రాండ్ అంబాసిడర్

26 ఏండ్ల నుంచి తన బ్రాండ్‌ను చెక్కుచెదరకుండా కంట్రీ ఓవెన్ కాపాడుకుంటుంది అంటే ఎంత శ్రమ ఉండాలి? ఎంతటి నిబద్ధతగల యజమాన్యం ఉండాలి? యస్.. కంట్రీ ఓవెన్ యజమాని డాక్టర్ సుధాకర్‌రావు పొల్సాని అదే చేశారు. దీనిని ప్రారంభించేటప్పుడు ఎంత ఉత్సాహంగా ఉన్నారో ఇప్పటికీ అలాగే పనిచేస్తున్నారు. అదే ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. సంపాదన కంటే నాణ్యతకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు కాబట్టి ఆయన విజయవంతంగా రాణించగలుగుతున్నారు. 16 బ్రాంచ్‌లను నడిపిస్తున్నారు.
స్వతహాగా పిల్లల వైద్యుడు అయిన సుధాకర్‌రావు పిల్లల ఎదుగుదలకు.. వయోజనుల శారీరక.. మానసిక అభివృద్ధికి ఎలాంటి ఆహారం అవసరమో అలాంటి పోషకాలన్నింటినీ తమ ప్రొడక్టుల్లో ఉపయోగిస్తారు.
సుధాకర్‌రావు కరీంనగర్‌జిల్లా లింగాపూర్‌లో వ్యవసాయ ఆధారిత కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పటి నుంచే ఆయనకు సాహిత్యం పట్ల అభిరుచి. పాఠశాల స్థాయిలోనే ఎలాంటి టెక్నాలజీ అందుబాటులో లేని సమయంలో స్నేహితులతో కలిసి మ్యాగజైన్ రన్‌చేసి తనకు సాహిత్యం పట్ల ఎలాంటి అభిరుచి ఉందో నిరూపించుకున్నారు.
ఇప్పుడు మనకు ఫేస్‌బుక్ ఉంది కదా? కానీ ఆయన చిన్నతనంలోనే ఫేస్‌బుక్ లాంటి ఓ ఆఫ్‌లైన్ స్నేహ వారధి అయిన 'కలం స్నేహితుల సంఘం' ఏర్పాటుచేసి కొత్త చరిత్ర సృష్టించారు. అంతకుముందే 'విద్యార్థి జ్యోతి' అనే రిజిస్టర్డ్ మ్యాగజైన్‌ను నడిపారు.

... దాయి శ్రీశైలం
కోనేటి వెంకట్

## ఫ్రెష్‌గా పార్టీకి వెళ్లండి!



- పెరుగు, శనగపిండి, పసుపు, నిమ్మరసం వేసి కలుపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించాలి. పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే ముఖంపై పేరుకుపోయిన మృతకణాలు తొలిగిపోయి ముఖం కాంతివంతమవుతుంది.
- బొమ్మాయిగుజ్జులో నిమ్మరసం కలుపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసుకోవాలి. పది నిమిషాలయ్యాక శుభ్రం చేస్తే మురికి తొలగిపోతుంది.
- బొప్పాయిగుజ్జులో కీరదోస రసాన్ని కలుపుకోవాలి. అందులో తేనె, ముల్తానీమట్టి, గంధంపొడి వేసి కలుపాలి.దీన్ని ముఖానికి పూతలా వేసుకుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది.
- బొప్పాయిగుజ్జులో గుప్పెడు చక్కెరను కలిపి ముఖంపై మృదువుగా రుద్దితే మృతకణాలు తొలిగిపోతాయి. చర్మం నిగనిగలాడుతుంది.
- గుడ్డు తెల్లసొనలో నిమ్మరసం కలిపి గిలక్కొట్టాలి. ముఖం, మెడ భాగాల్లో ఆ మిశ్రమాన్ని రాసి పదిహేను నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై ముడతలు పోవడమే కాకుండా ముఖం చర్మం బిగుతుగా అవుతుంది.
- శనగపిండిలో చల్లటి పాలు కలిపి ముఖానికి రాసుకొని బాగా ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో నెమ్మదిగా రుద్దుతూ కడిగేస్తే చర్మంలోని మురికి వదిలిపోతుంది. బాగా పండిన టమాటాను చర్మంపై రుద్దుకున్నా నిగారింపు వస్తుంది.

## అనతికాలంలోనే సాధించింది



**చిన్నవయసులో గొప్ప ఆలోచనతో ముందుకు వచ్చింది. వ్యాపారవేత్తగా రాణించాలన్న ఆమె ఆకాంక్ష 7 వేల మందికి ఉపాధి కల్పించింది. తనదైన శైలిలో శ్రమించి అనతికాలంలోనే పది కంపెనీలకు యజమాని అయ్యింది.**

వ్యాపార కుటుంబం నుంచి వచ్చిన తేజల్ పింప్లీ 20 ఏండ్లకే సొంతగా బిజినెస్ మొదలు పెట్టింది. ఆమె తండ్రికి ముంబైలో పలు వ్యాపార సంస్థలున్నాయి. ఆమె చిన్నప్పటి నుంచి ఆయా వాతావరణంలో పెరగడం వల్ల వ్యాపారవేత్తగా రాణించాలన్న ఆకాంక్ష మొదలైంది. వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించడం ఆమె తన తండ్రిని చూసి నేర్చుకున్నది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఆతిథ్య రంగంలో ఉన్న కొరతను గమనించింది. వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా సరికొత్త సేవలు అందించడం మొదలు పెట్టింది. అలా ముంబైలోని అంధేరి ప్రాంతంలో 'మీటైమ్ కేఫ్'ను ప్రారంభించింది. అందులో అందుబాటు ధరలకే పసందైన రుచులు అందించింది. దీంతో ఆమె అందిస్తున్న మెనూకు ముంబై వాసులంతా ఫిదా అయ్యారు. మొదటి కేఫ్‌ను ప్రారంభించిన ఆరునెలల్లోనే ఆమెకు మరో రెండు చోట్ల కేఫ్‌లు ఏర్పాటు చేయాలన్న ఆలోచన కలిగింది. తండ్రి సహకారంతో వేర్వేరు ప్రాంతాల్లో రెండు కేఫ్‌లను ప్రారంభించింది తేజల్. అదే సమయంలో డ్యాన్స్ స్టూడియో ఏర్పాటు చేసింది. చిన్నారుల దగ్గర నుంచి వృద్ధుల దాకా అందరికీ డ్యాన్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు వీలుగా ఓ వేదికను ప్రారంభించింది. అందులో నిష్ణాతులైన డ్యాన్సర్లను నియమించింది. 'కొన్ని సంస్థలు ఆదాయం కోసం మాత్రమే పాకులాడుతాయి. నాణ్యమైన సేవలందిస్తే ఆతిథ్యరంగంలో ఎప్పటికీ ఆదరణ ఉంటుంది. అందుకోసమే మేము మా సిబ్బంది ఎక్కడా రాజీ పడకుండా సేవలందిస్తున్నాం' అని తేజల్ చెబుతున్నది. ఇప్పటి వరకూ తేజల్ తన పది కంపెనీల్లో 7 వేలమందికి ఉపాధి కల్పిస్తున్నది. మహిళలకు అవకాశాలు ఇవ్వకపోయిన , వాటిని సృష్టించుకుని మరింతగా ఎదుగుతారని' అందుకు తానే ఓ ఉదాహరణ' అని అంటున్నది తేజల్.

## కరివేపాకుతో లాభాలు



- వాంతులు అయినప్పుడు కానీ కడుపులో తిప్పినట్లు అనిపించినా కాస్త కర్వేపాకు రసంలో నిమ్మకాయ రసం, చక్కెర కలుపుకునిసే విస్తేఉ పశమనం లభిస్తుంది.
- విరేచనాల సమస్యను తగ్గించడంలో కర్వేపాకు చాలా బాగాపనిచే స్తుంది.
- సమస్యను తగ్గించుకోవాలంటే ఎండబెట్టి పొడిచేసిన కర్వేపాకుతోపాటు తేనె కలుపుకుని తాగితే వెంటనే ఫలితం కనిపిస్తుంది.
- కరివేపాలో కెరోటిన్ అధికంగా లభిస్తుంది. పలు రకాలైన విటమిన్లు,పోషక విలువలుఇ ందులో దొరుకుతాయి.
- ఇందులోని ఆయుర్వేద గుణాలు చర్మంపై ఉండేము డతలను అరికడుతుంది.
- కర్వేపాకు ప్రతి రోజూ తినడం వల్ల మూత్ర సంబంధ సమస్యలకు దూరంగా ఉండవచ్చు.
- మూత్రంవేళ మంట,కిడ్నీల్లో రాళ్లను సైతం కరిగించగలిగే గుణం కర్వేపాకుకు ఉన్నది.

## ఖర్చులెందుకు దండగా.. కాగితాలు ఉండగా..

**కొత్త సంవత్సరం వస్తున్నది. ఇంట్లో కాస్తా డెకరేటివ్‌గా ఏదైనా చేయాలని చాలా మంది అనుకుంటారు. బయటకెళ్తే ప్లాస్టిక్ అలంకార వస్తువులే.. పైగా అధిక ధరలు.. ఎందుకంత ఖర్చు.. కాబట్టి ఇంట్లోనే కాగితాలతో అందమైన పేపర్ క్రాఫ్టులను తయారు చేసుకోవచ్చు. పిల్లలూ, పెద్దలూ అందరూ వీటిని సులభంగా తయారు చేసుకోవచ్చు. అలాంటి వాటిలో కొన్ని ఇవి.. ప్రయత్నించండి.**

**1. పేపర్ లాంతర్లు:** గదిలో వేలాడుతూ అందంగా కనిపిస్తాయి పేపర్ లాంతర్లు. వీటిని కాగితాలతో సులభంగా తయారు చేసుకోవచ్చు. దీర్ఘచతురస్రాకారంలో ఉన్న కాగితాన్ని తీసుకోవాలి. దాన్ని మధ్యలోకి మడత పెట్టండి. రెండు సెంటీమీటర్ల దూరంతో నిలువుగా కత్తిరించండి. కాగితపు రెండు చివర్లను గమ్‌తో అతికించండి. రంధ్రం చేసి దారం కట్టి వేలాడదీసుకోవచ్చు.

**2. ఆకుల హారం :** రంగు రంగుల పేపర్ కార్డులు తీసుకోండి. దానిపై ఆకు చిత్రాలను గీయండి. వాటిని ఆదే ఆకారంలో కత్తిరించాలి. వాటిని ఓ దారానికి వైట్ స్టికర్‌తో అతికిస్తే చాలు.

**3. పేపర్ రోజ్ :** మీకు నచ్చిన రంగులో పేపర్ చార్ట్ తీసుకోండి. వృత్తాకారంలోకి దాన్ని మార్చండి. ఆ తర్వాత అదే వృత్తాకారంతో లోపలికి కత్తిరిస్తూ వెళ్లండి. కత్తిరించిన చార్టును చుట్టేయండి.

**4. హైసింత్ ఫ్లవర్స్ :** దీని కోసం కలర్ టిష్యూ పేపర్ కావాలి. చతురస్రాకారంలో దాన్ని కత్తిరించాలి. ఒక సెంటీమీటర్ దూరంలో నిలువుగా వేరు చేయాలి. దానిపై గమ్‌తో ఒక 'స్టిక్'కు చుడుతూ అతికించాలి. అంతే హైసింత్ ఫ్లవర్స్ రెడి!





చేతిలో పని..



## సిరిముగ్గు

16 చుక్కలు
2 వరుసలు
2 వచ్చేవరకు




**ముగ్గులు పంపాల్సిన మా చిరునామా:**
సిరి ముగ్గు, నమస్తే తెలంగాణ,
8-2-603/1/7,8,9,
కృష్ణాపురం, బంజారాహిల్స్,
రోడ్ నం-10, హైదరాబాద్
-500034.
zindagi.nt@gmail.com



శాంతి
సరూర్‌నగర్,
హైదరాబాద్



**మెదడులో ఏర్పడే కొన్ని మార్పులు చిన్నవైనా, పెద్దవైనా మన శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. కొన్ని మార్పులు కాళ్లు చేతుల కదలికలను ప్రభావితం చేస్తాయి. కాళ్లూ, చేతులు బిరుసుగా మారి ఫ్రీజ్ అయిపోతాయి. లేదా అతిగా స్పందించి, కదలికలు వేగం అవుతాయి. మెదడులోని విద్యుత్తులో వచ్చే మార్పులు ఫిట్స్ రావడానికి కారణమవుతాయి. ఇలాంటి సమస్యలన్నింటికీ ఇంతకుముందు ఉన్న పరిష్కారాల కన్నా మేలైన చికిత్సలు ఇప్పుడు వచ్చాయి. పార్కిన్‌సన్స్, మూర్ఛ లాంటి వ్యాధులకు కూడా ఇప్పుడు సర్జరీ అందుబాటులోకి వచ్చింది. అదేవిధంగా మెదడులోని కణుతులకు చేసే బ్రెయిన్ సర్జరీలో కూడా ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ అనే నూతన విధానం వచ్చింది.**

## పార్కిన్‌సన్స్, మూర్ఛ వ్యాధులకు డిబిఎన్ సర్జరీతో


# కొత్త జీవితం

“ శరీర కదలికలకు సంబంధించిన కొన్ని వ్యాధులు, ఫిట్స్ లాంటి వాటికి ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ సర్జరీ మంచి ఫలితాలను ఇస్తున్నది.

## డిస్టోనియా



మూవ్‌మెంట్ డిజార్డర్లలో పార్కిన్‌సన్స్ తరువాత ఎక్కువగా కనిపించే వ్యాధి డిస్టోనియా. ఈ జబ్బు ఉన్నప్పుడు చేతులు, కాళ్లు ఒకే పొజిషన్‌లో ట్విస్ట్ అవుతాయి. మెడ లేదా ఒక చేయి లేదా నడుము భాగాల్లో ఏదో ఒకటి స్టిఫ్ అవుతుంది. లేదా అన్నీ కూడా స్టిఫ్ కావొచ్చు. దీనికి కారణాలు జన్యుపరమైనవి. డివైటి జీన్ - డిస్టోనియా జన్యువు ఉంటే అది వంశపారంపర్యంగా సంక్రమించే అవకాశం ఉంటుంది. అంతేగాక మెనింజైటిస్, బ్రెయిన్ టిబి లాంటి సమస్యల వల్ల కూడా డిస్టోనియా రావొచ్చు. ఇది చాలా తక్కువ మందిలో కనిపిస్తుంది. ఈ వ్యాధి చిన్న వయసులోనే 20–30లలో కూడా కనిపించవచ్చు. కానీ నయం చేయలేము. జన్యుపరమైనది అయితే మాత్రం ఆపరేషన్ ద్వారా జబ్బు తగ్గించవచ్చు.




వంశపారంపర్యంగా సంక్రమించే జన్యుపరమైన డిస్టోనియాకు ట్రీట్‌మెంట్ ఉంది. అందుకే అది జన్యుపరమైన కారణాల వల్ల వచ్చిందా, ఇతర కారణాలా అని తెలుసుకోవడానికి పరీక్ష చేస్తారు. ఇందుకోసం రక్త పరీక్ష ద్వారా డివైటి జన్యు పరీక్ష చేస్తారు. జన్యుపరమైన డిస్టోనియా కాకపోతే (టిబి, మెనింజైటిస్, స్ట్రోక్ లాంటి కారణాలైతే) మందులతో ఉపశమనం కలిగించవచ్చు

**చికిత్స**

డిస్టోనియా ఉన్నవాళ్లలో బేసల్ గాంగ్లియా కణాలు ఎక్కువ పనిచేస్తాయి. దాంతో కాళ్లూ, చేతులు, మెడ వంటి భాగాలు స్టిఫ్‌గా మారి, బిగుసుకుపోతాయి. డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ సర్జరీతో డిస్టోనియా సమస్యను తగ్గించవచ్చు. డిస్టోనియా ఉన్నప్పుడు కూడా బ్రెయిన్ పేస్‌మేకర్ అమరుస్తారు. ఏ నరం ఎక్కువ పని చేస్తుందో దానికి వైర్ పెట్టి బ్యాటరీ నుంచి కరెంట్ పంపించవచ్చు. ఈ చికిత్స ద్వారా చాలా వరకు నార్మల్ అయిపోతారు.

## పార్కిన్‌సన్స్ డిసీజ్

మన శరీరం చేసే ప్రతి పనిని నియంత్రించే నరాలు మన మెదడులో ఒక్కో కేంద్రంలో ఉంటాయి. అదేవిధంగా మన కదిలికలను నియంత్రించడానికి కూడా కొన్ని కణాలుంటాయి. ఇవి కదలికలకు అవసరమయ్యే డోపమైన్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తాయి. ఈ కణాలు కొందరిలో డీజనరేట్ అవుతాయి. ఇవి నశించడం వల్ల అవి ఉత్పత్తి చేసే డోపమైన్ కూడా తగ్గిపోతుంది. దాంతో కదలికలు ప్రభావితమై సక్రమంగా కాళ్లూ, చేతులు కదల్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. కాళ్లూ చేతుల్లో వణుకు ఉంటుంది. దీన్నే పార్కిన్‌సన్స్ వ్యాధిగా పరిగణిస్తారు. సాధారణంగా పార్కిన్‌సన్స్ వ్యాధి మధ్యవయసువాళ్లలో 40–50 ఏళ్ల వాళ్లలో ఎక్కువగా కనిపిస్తుంది. దీనికి జన్యుకారణాలేమీ లేవు. ఇది వంశపారంపర్యంగా రాదు.




**ఎలా గుర్తిస్తారు?**

పార్కిన్‌సన్స్ వ్యాధి ప్రధాన లక్షణం కాళ్లు, చేతులు వణకడం. కండరాలు శక్తిని కోల్పోవు గానీ రిజిడిటీ ఉంటుంది. కదలిక ఫ్రీగా ఉండదు. అకేనేషియా అంటే కదల్చలేకపోతారు. మూవ్‌మెంట్ చాలా నెమ్మదిగా ఉంటుంది (బ్రాడి కైనేషియా). ముందు ఒక వైపు కాలు, చెయ్యి ప్రభావితం అయ్యాక రెండో వైపు భాగం ప్రభావితం అవుతుంది. అంటే ఒకవైపు కాళ్లూ, చేతులు వణకడం, కదల్చలేకపోవడం వంటి సమస్యలుంటాయన్నమాట. నడవడం, చేతులను కదిలించడం చేయలేరు. ముఖంలోని కండరాలను కూడా కదల్చలేము. దాంతో ముఖం భావోద్వేగాలను ఎక్స్‌ప్రెస్ చేయలేనిదిగా అవుతుంది. మాట నిదానం అవుతుంది. మాట శబ్దం తగ్గిపోతుంది. చిన్నగా, మెల్లగా మాట్లాడుతారు. మాట తడబడుతుంది. అయితే కాగ్నిటివ్ సామర్థ్యం మాత్రం బాగానే ఉంటుంది. అంటే ఆలోచనా శక్తి, నిర్ణయాత్మక శక్తి, ఏకాగ్రత, ప్రవర్తన మాత్రం బాగానే ఉంటాయి. కాగ్నిటివ్ సామర్థ్యాలు దెబ్బతినడానికి ఓ పదిహేనేళ్లు పట్టొచ్చు.



**డయాగ్నసిస్**

నెమ్మదిగా కదిలించడం, స్టిఫ్‌నెస్, వణకడం.. ఈ మూడు లక్షణాలూ ఒకవైపు మొదలై తరువాత రెండో వైపు రావడం పార్కిన్‌సన్స్ వ్యాధి నిర్దుష్ట లక్షణం. దీని ఆధారంగానే క్లినికల్ పరీక్షల ద్వారానే వ్యాధిని తెలుసుకుంటారు. ఎంఆర్ఐ లాంటివి అవసరం లేదు. అయితే ప్రోగ్రెసివ్ సుప్రా న్యూక్లియర్ పాల్సీ, మల్టీ సిస్టమ్ అట్రోపీ లాంటి ఇతర డీజనరేటివ్ వ్యాధులుంటే కూడా వీటిలో మూడింటిలో ఏదో ఒకటి లేదా రెండు లక్షణాలైనా రావొచ్చు. దీన్ని పార్కిన్‌సోనిజమ్ అంటారు. పార్కిన్‌సోనిజమ్ ఉన్నప్పుడు అంటే కేవలం నడవడంలో ఇబ్బంది లేదా వణకడం మాత్రమే ఉండి, కాగ్నిషన్ దెబ్బతినకుండా ఉంటే ఇతర డీజనరేటివ్ వ్యాధులున్నాయేమో పెట్ సిటి స్కాన్, ఎంఆర్ఐ లాంటి పరీక్షలు అవసరమవుతాయి.




**చికిత్స**

మెదడులో కదలికలకు సంబంధించిన నరాలు డీజనరేట్ అయినప్పుడు ఆ డీనజనరేటివ్ కణాలను కంట్రోల్ చేసే ఇతర నాడీకణాలు ఎక్కువ పనిచేస్తాయి. అందువల్ల వణకడం, స్టిఫ్‌నెస్ లాంటి ఇబ్బందులు వస్తాయి. అయితే డీజనరేటివ్ కణాలను కంట్రోల్ చేసే నాడీకణాలను చంపేస్తే తాత్కాలికంగా ఈ సమస్యలు తగ్గుతాయి. అందుకే ఈ పార్కిన్‌సన్స్ జబ్బు ఉన్నప్పుడు ఎక్కువగా పనిచేసే నరాలకు లోపల ఆల్కహాల్ ఇంజెక్షన్ ఇచ్చి ఆ నరాలను చనిపోయేలా చేసేవాళ్లు. దీన్ని లీషనింగ్ అంటారు. ఇందుకోసం రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ కూడా చేస్తారు. పుర్రె మీద చిన్న రంధ్రం చేసి, ఇంజెక్షన్ ద్వారా ఈ ట్రీట్‌మెంట్ చేసేవాళ్లు.

**సైడ్ ఎఫెక్టులిచ్చే మందులు**

ఆ తర్వాత మెడికల్ ట్రీట్‌మెంట్ అందుబాటులోకి వచ్చింది. ఈ చికిత్సలో భాగంగా తగ్గిపోయిన డోపమైన్ రసాయనాన్ని టాబ్లెట్ రూపంలో ఇవ్వడం మొదలైంది. కదలికలను కంట్రోల్ చేసే నరాలు పనిచేయడానికి ఈ డోపమైన్ కావాలి. అందువల్ల డోపమైన్ మందులు వేసుకుంటే ఉపశమనం కలుగుతుంది. అయితే ఈ టాబ్లెట్ల వల్ల అనేక సైడ్ ఎఫెక్టులుంటాయి. లక్షణాలు అప్పుడప్పుడే మొదలైన వాళ్లకు, అంటే కొత్తగా వ్యాధి మొదలైన వాళ్లకు డోపమైన్ ఇస్తే అది బాగానే పనిచేస్తుంది. కాని డీజనరేటివ్ ప్రాసెస్ ఆగదు. కదలికలను కంట్రోల్ చేసే నరాలు ఇంకా డీజనరేట్ అవుతూనే ఉంటాయి. ఎక్కువ కణాలు డీజనరేట్ అవుతున్న కొద్దీ ఎక్కువ డోపమైన్ డోస్ తీసుకోవాల్సి ఉంటుంది. దాంతో అదనపు డోపమైన్ మెదడు కణాలపై ప్రభావం చూపించి, కదలికలను కూడా వేగవంతం చేస్తుంది. అంతే ఈ ప్రభావం వల్ల కాళ్లూ చేతులను ఆపకుండా కదిలిస్తూనే ఉంటారు. ఒకరకంగా చెప్పాలంటే డ్యాన్స్ చేస్తున్నట్టు ఉంటారు. దీన్ని డిస్కైనీసియా అంటారు. టాబ్లెట్ వేసుకున్న కొన్ని గంటల వరకు ఇలా ఉంటుంది. మందు ప్రభావం తగ్గిన తరువాత మళ్లీ మామూలైపోతారు. కానీ ఆ తరువాత ఫ్రీజ్ అయిపోతారు. అన్నీ స్టిఫ్ అయిపోతాయి. అందువల్ల చాలామంది ఈ డిస్కైనీసియా స్టేట్‌లో ఉండడమే బెటర్ అనుకుంటారు. కాని ఇది పూర్తి ఉపశమనం కలిగించదు.

**మేలైన సర్జరీ డిబిఎస్**

మందుల వల్ల సమస్యలు ఎక్కువ కాబట్టి దీనికి ప్రత్యామ్నయంగా పార్కి న్సన్స్ వ్యాధికి కూడా సర్జరీ అందుబాటులోకి వచ్చింది. దీన్నే డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ సర్జరీ –డిబిఎస్ సర్జరీ అంటారు. ఈ విధానంలో ఆల్కహాల్ ఇంజెక్షన్ ఇవ్వడానికి బదులుగా కరెంట్ పంపిస్తారు. ఎక్కువ పని చేసే నరానికి ఈ కరెంట్ పంపిస్తారు. దాంతో లక్షణాలు తగ్గుముఖం పడతాయి. కరెంట్ ఆపితే మళ్లీ పనిచేస్తాయి.

గుండెకు పేస్‌మేకర్ లాగానే ఇది బ్రెయిన్ పేస్‌మేకర్. బ్యాటరీని కాలర్ బోన్ కింద చర్మం లోపల అమరుస్తారు. దీని కనెక్టింగ్ వైర్‌ని పుర్రెకు డ్రిల్ చేసి నరానికి స్టీరియోటాక్టిక్ టెక్నాలజీ ద్వారా పంపిస్తారు. రిమోట్ లాగా ఉండే ఒక యూనిట్‌తో కరెంట్‌ని ఆన్, లేదా ఆఫ్ చేయొచ్చు. ఇది పేషెంటు మెలకువతో ఉండగా చేసే అవేక్ ఆపరేషన్. అందువల్ల ఎప్పటికప్పుడు పేషెంట్ కోఆపరేషన్ కావాలి. లోకల్ అనెస్తీషియా ఇచ్చి, తలకు స్టీరియోటాక్టిక్ ఫ్రేమ్ అమరుస్తారు. ఫ్రేమ్ స్కానింగ్ చేస్తారు. తలలోని నరాన్ని స్కాన్ ద్వారా గుర్తించి సరిగ్గా దానికి కరెంట్ పంపిస్తారు. ఆపరేషన్ చేసేటప్పుడే ఇంప్రూవ్‌మెంట్ కనిపిస్తుంది.

ఈ సర్జరీ కూడా జబ్బును శాశ్వతంగా నయం చేయలేదు. అయితే లక్షణాలు ఉపశమిస్తాయి. మందుల అవసరం తగ్గుతుంది. వాకింగ్ మెరుగుపడుతుంది. వణకడం, స్లోనెస్ తగ్గుతాయి. డీజ



నరేటివ్ కణాలను కంట్రోల్ చేసే నరాలు ఇంకా ఎక్కువ పనిచేస్తే కరెంట్ డోస్ పెంచుతారు. దాంతో కాగ్నిటివ్ సామర్థ్యం దెబ్బతినకుండా ఆపవచ్చు. కొన్నేళ్ల తరువాత ఈ జబ్బు వల్ల కాగ్నిటివ్ సామర్థ్యం తగ్గేందుకు ఆస్కారం ఉంటుంది. అయితే ఈ సర్జరీ ద్వారా దాన్ని పోస్ట్‌పోన్ చేయొచ్చు. ఎంత త్వరగా సర్జరీ చేయించుకుంటే అంత ఎక్కువ కాలం పోస్ట్‌పోన్ చేయొచ్చు.

సాధారణంగా ఒకసారి బ్యాటరీ, వైరు అమర్చిన తరువాత కరెంట్ తీసేసే అవసరం ఉండదు. కాని వైర్‌ను సరైన స్థానంలో పెట్టకపోతే దగ్గర్లోని నరాలు స్టిమ్యులేట్ అవుతాయి. దాంతో దుష్ప్రభావం పడుతుంది. ఇలాంటప్పుడు బ్యాటరీని ఆఫ్ చేసి సరైన స్థానంలో పెట్టిన తరువాత ఆన్ చేస్తారు. రాత్రిపూట పడుకునేటప్పుడు కూడా బ్యాటరీ ఆఫ్ చేసుకోవచ్చు. సాధారణంగా ఈ బ్యాటరీ నాలుగైదేళ్లు వస్తుంది. రాత్రి ఆఫ్ చేస్తే మరింత కాలం వస్తుంది. ఇలా ఆన్, ఆఫ్ చేసుకోగలిగేది పర్మనెంట్ బ్యాటరీ. రీచార్జబుల్ బ్యాటరీ కొత్తగా వచ్చింది. దీన్ని వారానికోసారి లేదా రెండు వారాలకోసారి రీచార్జ్ చేసుకోవచ్చు. ఇది పదేళ్లు వస్తుంది.

జబ్బు నిర్ధారణ అయిన తరువాత కొన్నాళ్లు మందులు వాడి, దాంతో ఫలితం లేకపోయినా లేదా మందులతో సైడ్ ఎఫెక్టులు ఎక్కువ అవుతున్నా డిబిఎస్ ఆపరేషన్ అవసరం అవుతుంది.

## ఎపిలెప్సీ లేదా మూర్ఛ



మూర్ఛ వ్యాధి వస్తే ఒకప్పుడైతే అది ఏ చేతబడో, దుష్టశక్తి ప్రభావమో అని భయపడేవాళ్లు. చాలాకాలం వరకు దీనికి సరైన చికిత్సలే ఉండేవి కావు. కాని మూర్ఛ వ్యాధికి కూడా మంచి మందులు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు దీనికి కూడా డిబిఎస్ సర్జరీ అందుబాటులో ఉంది.

**ఫిట్స్ అంటే**

ఎపిలెప్సీ లేదా మూర్ఛ వ్యాధి ఉన్నవాళ్లలో మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. అంటే నిర్దుష్టమైన చోట నరాలు ఎక్కువగా పనిచేస్తాయి. కరెంట్ ఎక్కువగా రావడం వల్ల ఇలా జరుగుతుంది. నరాల ఓవర్ రియాక్టివ్ వల్ల కాళ్లూ, చేతులు ఫ్రీజ్ అవుతాయి. ఇవే ఫిట్స్ రూపంలో కనిపిస్తాయి. కదలికలు వేగంగా జరుగుతాయి. అంటే కాళ్లూ చేతులు కొట్టుకుంటుంటారు. నోట్లోంచి నురగ వస్తుంది. స్పృహలో ఉండరు. జెర్కీ మూవ్‌మెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ముఖయగా ముఖం, చేతులు, కాళ్లు ప్రభావితం అవుతాయి. సెన్సరీ, కాన్షియస్‌నెస్ నరాలపై ప్రభావం వల్ల ఇలా జరుగుతుంది. ఫిట్స్ లోకల్‌గా ఒకే కాలు, చేయికి కూడా రావొచ్చు.


**కారణాలు**

మూర్ఛ లేదా ఫిట్స్ వ్యాధి ఎప్పుడైనా రావొచ్చు. ఏ వయసువారికైనా రావొచ్చు. దీనికి కారణాలనేకం. కొన్నిసార్లు ఏ కారణమో తెలియకుండా కూడా రావొచ్చు. చిన్నపిల్లలకు జ్వరం వల్ల ఫిట్స్ రావొచ్చు. డెవలప్‌మెంటల్ సమస్య ఉన్నా, తలకు దెబ్బ తగిలినా, పక్షవాతం వల్ల, మెదడులో గడ్డ ఉంటే కూడా ఫిట్స్ లేదా మూర్ఛ రావొచ్చు.

**చికిత్స**

సాధారణంగా మందులతో ఫిట్స్ కంట్రోల్ అవుతాయి. ఆపరేషన్ ద్వారా ఫిట్స్ రావడానికి కారణమైన దాన్ని తీసేస్తారు. అంటే డిబిఎస్ ద్వారా పనిచేయని నరాలకు కరెంట్ పంపిస్తారు. ఎపిలెప్సీ ఉన్నవాళ్లలో సమస్య ఉన్న చోటి నుంచి వేర్వేరు చోట్ల ఉండే నరాలకు స్ప్రెడ్ అవుతుంది. ఇలా స్ప్రెడ్ అయ్యే అవకాశం ఉన్న నరాలకు వెళ్లకుండా ఆ దారిని కరెంట్ ఇవ్వడం ద్వారా బ్రేక్ చేస్తారు. రెండుమూడు చోట్ల సమస్య ఉన్నప్పుడు సరిగ్గా లోకలైజ్ చేయలేకపోతే అంటే ఎక్కడ సమస్య ఉందో సరిగ్గా తెలియకపోతే, ఒకచోటి కన్నా ఎక్కువ చోట్ల సమస్య ఉండి, ఆపరేషన్ సూట్‌గాని పేషెంట్లకు ఈ చికిత్స చేస్తారు.

మెదడుకు సంబంధించిన ఈ జబ్బులే కాకుండా సైకియాట్రిక్ సమస్యలకు కూడా డిబిఎస్ ద్వారా చికిత్స అందించవచ్చు. ఒసిడి, మేజర్ యాంగ్జయిటీ డిజార్డర్లకు కూడా ఈ చికిత్స చేయవచ్చు. అంతేగాక క్రానిక్ పెయిన్ సిండ్రోమ్‌ను కూడా డిబిఎస్ ద్వారా తగ్గించవచ్చు. క్యాన్సర్ వల్ల వచ్చిన నొప్పి గానీ లేదా నడుము నొప్పి, డీజనరేటివ్ పెయిన్ అయినా డిబిఎస్ ద్వారా తగ్గించవచ్చు.





## ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐతో సురక్షితంగా బ్రెయిన్ సర్జరీలు

ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ, ఎఎంపి, న్యూరో మానిటరింగ్ శస్త్రచికిత్స విధానాలతో అత్యంత క్లిష్టమైన మెదడు సర్జరీలు కూడా రోగులకు హాని జరుగకుండా సురక్షితంగా నిర్వహించవచ్చు. సాధారణ మెదడు కణజాలం దెబ్బతినకుండా సురక్షితంగా ట్యూమర్లను తొలగించవచ్చు. అత్యాధునిక ఐఓఎన్ఎం ప్రక్రియలో శస్త్రచికిత్స జరుగుతున్న సమయంలో తాము నాడీ వ్యవస్థను నిరంతరం పరిశీలిస్తూ ఎలాంటి హాని జరుగకుండా పర్యవేక్షిస్తుంటారు. అందువల్ల ముఖ్యమైన మాటలు, చూపు, కదలికలు, వినికిడి, రుచి, వాసన, కదలికలు, స్పర్శ వంటి ప్రధాన విధులు దెబ్బతినకుండా రోగికి సంపూర్ణ చికిత్స అందించవచ్చు. ఈ విధానంలో రోగి ఎలాంటి శాశ్వత వైకల్యానికి గురికాకుండా చూసుకోవచ్చు. ఈ విధానంలో నాడీ కణజాలం సర్క్యూట్లను ప్రేరేపిస్తూ వైద్యులు శస్త్రచికిత్స నిర్వహిస్తారు. బ్రెయిన్ సర్జరీలలో కొన్ని చాలా సంక్లిష్టంగా ఉంటాయి. మెదడులో మాటలు, చూపు, కదలికలు, వినికిడి, రుచి, స్పర్శ.. వంటి ముఖ్య జ్ఞానేంద్రియ సంబంధ భాగాలను ప్రభావితం చేసే ప్రాంతంలో కొన్ని ట్యూమర్లు తొలగించడం ఎంతో రిస్క్‌తో కూడుకుని ఉంటుంది. ఇంట్రా 3టి ఎంఆర్ఐతో కూడిన ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ (ఐఓఎన్ఓం) విధానం సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను సురక్షితంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ అత్యాధునిక పద్ధతులలో క్లిష్టమైన శస్త్రచికిత్సలను సైతం సురక్షితంగా నిర్వహించవచ్చు. ఇకపై బ్రెయిన్ సర్జరీలలో మళ్లీ మళ్లీ చేయాల్సిన రీ–డు ఆపరేషన్లు అవసరం లేదు. ఒక్కసారే ట్యూమర్‌ను సమగ్రంగా తొలగించవచ్చు.

**డాక్టర్ ఆనంద్ బాలసుబ్రమణియం**
సీనియర్ న్యూరోసర్జన్
యశోద హాస్పిటల్స్
సికింద్రాబాద్
8121022333



## నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం —


**న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్)లో స్టయిఫండరీ ట్రెయినీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

### టీఐఎఫ్ఆర్‌లో

**హైదరాబాద్‌లోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ (టీఐఎఫ్ఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టు:** ప్రాజెక్ట్ సైంటిఫిక్ ఆఫీసర్లు
- **మొత్తం ఖాళీలు:** 4
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎమ్మెస్సీ లేదా బీఈ/ బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ద్వారా
- **చివరితేదీ:** 2020, జనవరి 17
- **వెబ్‌సైట్:** https://www.tifrh.res.in

### ఎన్‌పీసీఐఎల్‌లో 185 పోస్టులు



- **మొత్తం ఖాళీలు:** 185
- **పోస్టులవారీగా ఖాళీలు:** స్టయిఫండరీ ట్రెయినీ (ఆపరేటర్)–70, స్టయిఫండరీ ట్రెయినీ (మెయింటెనర్)–105, డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్ కమ్ ఫైర్ మెన్–10 ఉన్నాయి.
- **అర్హతలు:** స్టయిఫండరీ ట్రెయినీ ఆపరేటర్ పోస్టులకు ఇంటర్ (సైన్స్, మ్యాథ్స్)లో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత. మెయింటెనర్ పోస్టులకు పదోతరగతిలో కనీసం 50 శాతం మార్కులతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణత. ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా చదవి ఉండాలి. డ్రైవర్ కమ్ ఫైర్‌మెన్ పోస్టులకు కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్, హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్ సర్టిఫికెట్ ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2020, జనవరి 21
- **వెబ్‌సైట్:** https://npcilcareers.co.in

### పీఎన్‌బీలో

**పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)లో మేనేజర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టు:** మేనేజర్ (సెక్యూరిటీ)
- **మొత్తం ఖాళీలు:** 12
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీతోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2020, జనవరి 17
- **వెబ్‌సైట్:** https://www.pnbindia.in

### యూపీఎస్సీ

**కేంద్రంలోని పలు శాఖల్లో కింది పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 29
- **పోస్టులవారీగా ఖాళీలు:** డాటా ప్రాసెసింగ్ అసిస్టెంట్–2, డిప్యూటీ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్–27 ఉన్నాయి.
- **అర్హత:** పోస్టుని అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్, బీఎస్సీ(ఇంజినీరింగ్) లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2020, జనవరి 16
- **వెబ్‌సైట్:** http://www.upsconline.nic.in

epaper.ntnews.com


# రేపిస్టుపై మూకుమ్మడి దాడి.. హత్య

కర్ణాటక ధార్వాడ్‌లోని నవల్‌గుండ్‌లో ఘటన

**బెంగళూరు:** ఓ పదకొండేండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన 52 ఏండ్ల వ్యక్తిని పట్టుకొని బాధితురాలి కుటుంబసభ్యులు, స్థానికులు మూకుమ్మడిగా దాడి చేసి కొట్టారు. దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం కనిపెట్టిన బాలిక సోదరుడు కత్తితో పొడువడంతో నిందితుడు మృతిచెందాడు. నవల్‌గుండ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధార్వాడ్ జిల్లాలోని నవల్‌గుండ్ ప్రాంతానికి చెందిన 52 ఏండ్ల ఫకీరుద్దీన్ నడాఫ్.. బసవేశ్వరనగర్‌లో ఇంట్లో ఉన్న బాలికకు మాయమాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. శనివారం బాలికను మళ్లీ తీసుకెళ్తుండగా అడ్డంగించిన బాలిక కుటుంబీకులు, స్థానికులు నడాఫ్‌ను చితకబాది నవల్‌గుండ్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు అతడిని ప్రభుత్వ దవాఖానలో చేర్చించి చికిత్స అందిస్తున్న విషయం తెలుసుకొన్న బాధితురాలి సోదరుడు ఆదివారం తెల్లవారుజామున నడాఫ్‌పై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. దాంతో ఆయనను హుబ్లీలోని కిమ్స్‌కు తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. అక్కడ చికిత్స పొందుతూ నడాఫ్ చనిపోయాడు. నిందితుడిపై కత్తితో దాడిచేసి చంపిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు ధార్వాడ్ ఎస్పీ వర్తికా కతియార్ తెలిపారు. నడాఫ్‌పై మూకుమ్మడి దాడి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఏమిటంటూ నెటిజన్లు మండిపడుతున్నారు.

# అంగుళం భూమి కూడా ఇవ్వం

- బెళగావి భూ వివాదంపై కర్ణాటక సీఎం యెడియూరప్ప
- ఆ జిల్లా ముమ్మాటికీ మహారాష్ట్రదే: సీఎం ఉద్ధవ్‌ఠాక్రే
- ఇరురాష్ట్రాల మధ్య ముదురుతున్న వివాదం


ఉద్ధవ్‌ఠాక్రే, యెడియూరప్ప

**బెంగళూరు:** కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య తాజా రాజకీయ వైరం దశాబ్దాల క్రితం నాటి బెళగావి భూ వివాదాన్ని మళ్లీ తెరపైకి వచ్చింది. సరిహద్దులోని బెళగావి జిల్లా తమదేనని మహారాష్ట్ర ఒకవైపు వెల్లడిస్తుండగా.. అంగుళం భూమిని కూడా ఇచ్చే ప్రసక్తేలేదని కర్ణాటక సీఎం యెడియూరప్ప స్పష్టంచేస్తుండటంతో ఇరురాష్ట్రాల మధ్య పాత వివాదం మొదటికొచ్చింది. మహారాష్ట్రలో బీజేపీతో తెగతెంపులు చేసుకొన్న శివసేన.. ఎన్సీపీ, కాంగ్రెస్‌తో కలిసి అధికారంలోకి వచ్చింది. దీంతో తమను కాదని వేరే పార్టీలతో అంటకాగడాన్ని జీర్ణించుకోని బీజేపీ.. బెళగావి జిల్లా వివాదాన్ని ముందుకుతెచ్చింది. శివసేన నేతృత్వంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెలగావి జిల్లాను మహారాష్ట్రలో కలుపాలన్న ఆందోళనలు మొదలయ్యాయి. మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్‌ఠాక్రే బెళగావి వివాదంపై దృష్టిసారించి.. ఆ జిల్లా ముమ్మాటికీ తమదేనని, దానిని సాధించి తీరుతామని స్పష్టంచేశారు. దాంతో సోమవారం కర్ణాటక ముఖ్యమంత్రి యెడియూరప్ప మీడియా సమావేశంలో కాస్తంత ఘాటుగానే స్పందించి.. 'బెళగావి కాదుకదా.. ఒక్క ఇంచు భూమిని కూడా వదులుకొనేందుకు సిద్ధంగా లేం. రాజకీయ లబ్ధి కోసమే మహారాష్ట్ర సీఎం ప్రజలను గందరగోళపరుస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందే వాటి గురించి మహాజన్ నివేదిక స్పష్టంచేసింది. మహారాష్ట్రకు భూమి ఇచ్చే ప్రశ్నే తలెత్తదు ' అని పేర్కొన్నారు.




మహారాష్ట్రలోని తన పూర్వీకుల గ్రామం వద్‌లో స్థానికులకు కుటుంబసభ్యులతో కలిసి అభివాదం చేస్తున్న ఐర్లాండ్ ప్రధాని లియో వరద్కర్

# మహారాష్ట్రలో ఐర్లాండ్ ప్రధాని

స్వగ్రామాన్ని సందర్శించిన లియో వద్కర్

**ముంబై:** భారత సంతతికి చెందిన ఐర్లాండ్ ప్రధాని లియో వరద్కర్ మహారాష్ట్ర.. సింధుదుర్గ్ జిల్లాలోని తన పూర్వీకుల గ్రామం వద్‌ను కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది తనకు ప్రత్యేకసమయమని అభివర్ణించారు. ప్రధాని అయిన తర్వాత వరద్కర్ తొలిసారి వరద్ గ్రామానికి వచ్చారు. వరద్ గ్రామం ముంబైకి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. వరద్కర్ తండ్రి అశోక్ వరద్కర్ వృత్తిరీత్యా డాక్టర్. ఆయన 1960లో బ్రిటన్‌కు వెళ్లి అక్కడ స్థిరపడ్డారు. కాగా వరద్కర్ తన కుటుంబంలోని మూడుతరాల వారితో సమావేశమయ్యారు. తన సొంత ఊరిలో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులతో గడపడం చాలా సంతోషంగా ఉన్నదని చెప్పారు. అనంతరం గ్రామంలోని ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనను సత్కరించారు. తాను వ్యక్తిగత పర్యటనలో భాగంగా ఇక్కడికి వచ్చానని.. మరోసారి అధికారికంగా పర్యటిస్తానని చెప్పారు. అనంతరం ఆయన న్యూఇయర్ వేడుకల్లో పాల్గొనేందుకు గోవా వెళ్లారు. ఆయన గోవాలోని ప్లష్ రిసార్ట్‌లో బస చేస్తున్నారని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. జనవరి 1 మధ్యాహ్నం తిరిగి తమ దేశానికి వెళ్లనున్నారు.

# ముగ్గురు చైనా శాస్త్రవేత్తలకు జైలు శిక్ష

- జన్యు ఎడిటింగ్‌తో హైచ్ఐవీ సోకని ముగ్గురు శిశువుల సృష్టి
- 2018 నవంబర్‌లో వెల్లడించిన హి జియాన్‌కుయి
- చైనాతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేసిన వైద్య శాస్త్రవేత్తలు
- అక్రమంగా వైద్య పరిశోధనలు నిర్వహించినట్లు గుర్తించి శిక్షించిన చైనా కోర్టు
- హికి మూడేండ్ల జైలు-భారీగా జరిమానా, మరో ఇద్దరికి రెండేండ్ల జైలు

**బీజింగ్, డిసెంబర్ 30:** ముగ్గురు చైనా వైద్య శాస్త్రవేత్తలకు ఆ దేశ కోర్టు జైలు శిక్ష విధించింది. హైచ్ఐవీ సోకని ముగ్గురు శిశువులను సృష్టించినట్లు హి జియాన్‌కుయి 2018 నవంబర్‌లో సంచలన ప్రకటన చేశారు. ప్రపంచంలోనే తొలిసారి చేపట్టిన జన్యు ఎడిటింగ్ ప్రక్రియతో వారు జన్మించినట్లు పేర్కొన్నారు. దీంతో చైనాతోపాటు ప్రపంచవ్యాప్తంగా వైద్య శాస్త్రవేత్తలు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్యువుల ఎడిటింగ్ విధానం బయటకు పొక్కితే మానవ జాతి ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో షెన్‌జెన్ ప్రావిన్స్‌లోని దక్షిణ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ ప్రొఫెసర్ అయిన హి పరిశోధనలపై చైనా అధికారులు దర్యాప్తు చేపట్టారు. అతడి బృందం ఎనిమిది మంది ఔత్సాహిక దంపతులను ఎంపిక చేసుకున్నదని, ఇందులోని మగవారు హెచ్ఐవీ సోకిన వారని అధికారులు పేర్కొన్నారు. వీరి నుంచి సేకరించిన వీర్యకణాలలోని డీఎన్ఏను మార్పిడి చేసి మహిళల పిండాలతో ఫలదీకరించి ఇద్దరి గర్భాశయంలో ప్రవేశపెట్టగా ముగ్గురు శిశువులకు జన్మనిచ్చినట్లు వివరించారు. గ్వాంగ్డాంగ్ ప్రావిన్స్‌లోని రెండు వైద్య సంస్థలకు చెందిన జాంగ్ రెన్‌లీ, క్విన్ జిన్‌జౌలకూ ఈ పరిశోధనలో పాత్ర ఉన్నట్లు గుర్తించారు.


హి జియాన్‌కుయి

ఈ ముగ్గురు నైతిక విలువలను వీడి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వైద్య పరిశోధనలను నిర్వహించినట్లు షెన్‌జెన్‌లోని నాన్షాన్ జిల్లా ప్రజాకోర్టు నిర్ధారించి దోషులుగా ప్రకటించింది. వ్యక్తిగత ప్రతిష్ఠ కోసం వైద్య నిబంధనలు అతిక్రమించిన హి జియాన్‌కుయికి మూడేండ్ల జైలు శిక్షతోపాటు 4,30,000 అమెరికా డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ.3 కోట్లు) జరిమానా విధించింది. జాంగ్ రెన్‌లీకి రెండేండ్ల జైలు, క్విన్ జిన్‌జౌకు 18 నెలల జైలు శిక్షతోపాటు వీరికి కూడా జరిమానాను విధించింది. కాగా తన పరిశోధన గురించి వెల్లడించిన నాటి నుంచి హి జియాన్‌కుయి కనిపించకపోవడంతో ఆయనను నిర్బంధించారన్న వదంతులు వ్యాపించాయి. మరోవైపు హికి సంబంధించిన సైన్స్ ప్రాజెక్టులను రద్దు చేయాలని చైనా శాస్త్ర, సాంకేతిక మంత్రి పరిశోధనా సంస్థలను ఆదేశించారు.

# టీఆర్ఎస్ ఎన్నారై కెనడా కమిటీ

ప్రకటించిన ఎన్నారై విభాగం కోఆర్డినేటర్ మహేశ్ బిగాల

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** టీఆర్ఎస్ ఎన్నారై కెనడాశాఖ పూర్తి కమిటీని పార్టీ ఎన్నారై విభాగం కోఆర్డినేటర్ మహేశ్ బిగాల ప్రకటించారు. ఎన్నారై విభాగం సలహాదారు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితతో చర్చించి కమిటీని ప్రకటించినట్టు తెలిపారు. కెనడా కమిటీతో పార్టీకి ప్రపంచవ్యాప్తంగా 40 శాఖలు పూర్తయ్యాయని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నారై శాఖలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కెనడా శాఖ అధ్యక్షుడిగా కృష్ణకుమార్ కోమండ్ల, ఉపాధ్యక్షుడిగా ప్రభాకర్ తూము, ప్రధాన కార్యదర్శిగా సాయిరామకృష్ణ కంటే, సంయుక్త కార్యదర్శిగా చేతన్ కారబోయిన, కోశాధికారిగా సతీశ్ వీరవెల్లిని ప్రకటించారు. వివిధ విభాగాలకు ఇంచార్జీలను ప్రకటించారు. సామాజిక మాధ్యమానికి లలిత్ ఆకుల , సభ్యత్వాలకు సుమంత్ గన్నమనేని, పీఆర్వో సాయిచరణ్ గడ్డం, క్రీడలు ఉదయ్ ఆకుల, సాంస్కృతికం రామచంద్ర తల్లాడ, సామాజిక సేవ మధుసూదన్ పోగుల, ఈవెంట్ వినీశ్ మేక, చారిటీ సందీప్ మండల, స్టేట్ వెల్ఫేర్ లోకేశ్ రేపాల, సలహాదారులుగా కరుణాకర్ పీచర, శ్రీనాథ్ కుండూరులను నియమించినట్టు మహేశ్ బిగాల ప్రకటించారు.

# వైఎస్సార్సీపీలోకి టీడీపీ ఎమ్మెల్యే!

రంగం సిద్ధంచేసుకున్న గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే

**అమరావతి:** టీడీపీకి మరో ఎమ్మెల్యే షాకిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి వైఎస్సార్సీపీలో చేరేందుకు రంగం సిద్ధంచేసుకున్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఆయన ముఖ్యమంత్రి జగన్‌ను కలిశారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆధ్వర్యంలో ఓ కార్యక్రమం నిర్వహించగా మద్దాలి గిరి గైర్హాజరయ్యారు. అమరావతి నుంచి రాజధాని తరలించడాన్ని టీడీపీ వ్యతిరేకిస్తున్నది. రాజధానికి భూములిచ్చిన రైతులతో కలిసి ఆందోళన నిర్వహిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో గుంటూరు జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యే ఆ పార్టీని వీడుతుండటం గమనార్హం. గుంటూరు జిల్లాలో మొత్తం 17 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, 15 స్థానాలను వైఎస్సార్సీపీ, రెండు చోట్ల టీడీపీ విజయం సాధించాయి. రేపల్లె నుంచి అనగాని సత్యప్రసాద్, గుంటూరు పశ్చిమ నుంచి మద్దాలి గిరి గెలుపొందారు. ఈ ఇద్దరిలో గిరి వైఎస్సార్సీపీలో చేరబోతుండటంతో గుంటూరు జిల్లా నుంచి ఆ పార్టీలో ఒకే ఒక ఎమ్మెల్యే ఉండనున్నారు.

# 'మహా' క్యాబినెట్‌లోకి అజిత్

**డిప్యూటీ సీఎంగా ప్రమాణం..**

- మంత్రివర్గంలోకి ఆదిత్యఠాక్రే, మాజీ సీఎం అశోక్‌చవాన్
- క్యాబినెట్‌ను విస్తరించిన మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే
- ఎన్సీపీ 14, శివసేన 12, కాంగ్రెస్ నుంచి 10 మంది ప్రమాణం
- సీఎంతో కలిసి 43కు చేరిన మహారాష్ట్ర మంత్రివర్గం


డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేస్తున్న అజిత్ పవార్.. మంత్రిగా ప్రమాణం చేస్తున్న ఆదిత్యఠాక్రే

**ముంబై, డిసెంబర్ 30:**

మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే సోమవారం తన క్యాబినెట్‌ను విస్తరించారు. డిప్యూటీ సీఎంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) సీనియర్ నేత అజిత్ పవార్‌తోపాటు మొత్తం 26 మంది క్యాబినెట్, 10 మంది సహాయ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఉద్ధవ్ తన క్యాబినెట్‌లో తనయుడు, తొలిసారి ఠాక్రే కుటుంబం నుంచి అసెంబ్లీకి ఎన్నికైన ఆదిత్య ఠాక్రేకు చోటు కల్పించారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సీఎం అశోక్ చవాన్ మంత్రిగా ప్రమాణం చేశారు. నూతన మంత్రులతో ముంబైలోని విధాన్ భవన్ (అసెంబ్లీ) ప్రాంగణంలో గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ ప్రమాణం చేయించారు. ఉద్ధవ్ సారథ్యంలోని మహారాష్ట్ర వికాస్ కూటమి (ఎంవీఏస్) ప్రభుత్వం కొలువుదీరిన నెల రోజుల తర్వాత క్యాబినెట్ విస్తరణ జరిగింది. ఎన్సీపీకి 10 క్యాబినెట్, నాలుగు సహాయ మంత్రులు, శివసేనకు ఎనిమిది క్యాబినెట్, నాలుగు సహాయ మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది క్యాబినెట్, రెండు సహాయ మంత్రి పదవులు లభించాయి. గత నెల 28న సీఎం ఉద్ధవ్‌తోపాటు మూడు పార్టీల నుంచి ఇద్దరు చొప్పున మంత్రులుగా ప్రమాణం చేశారు. సీఎం ఉద్ధవ్‌తో కలిసి మహారాష్ట్రలో మంత్రివర్గ సభ్యుల సంఖ్య 43కు చేరుకున్నది. 288 మంది ఎమ్మెల్యేలు గల మహారాష్ట్రలో మంత్రివర్గ సభ్యుల సంఖ్య 43కి మించరాదు. కాగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ సీఎం పృథ్వీరాజ్ చవాన్‌కు ఉద్ధవ్ క్యాబినెట్‌లో చోటు దక్కలేదు. గతంలో ఫడ్నవీస్ ప్రభుత్వంలో మంత్రులుగా పని చేసిన శివసేన సీనియర్ నేతలు రాందాస్ కదమ్, దివాకర్ రావ్తేలకు ఉద్ధవ్ తన క్యాబినెట్‌లో చోటివ్వలేదు. కూటమి భాగస్వామి- క్రాంతికారీ శేట్కారీ పక్ష పార్టీ సభ్యుడు శంకర్‌రావ్ గడఖ్, స్వతంత్ర ఎమ్మెల్యే రాజేంద్ర పాటిల్ యెడ్రావ్కర్‌లకు క్యాబినెట్ మంత్రులుగా, ప్రహర్ జనశక్తి పార్టీ నేత బచ్చు కడుకు సహాయ మంత్రి పదవి లభించింది. ఎన్సీపీ నేతలు నవాబ్ మాలిక్, అనిల్ దేశ్‌ముఖ్, మాజీ స్పీకర్ దిలీప్ వాల్సే పాటిల్, ధనుంజయ్ ముండే, విజయ్ వడేట్టివార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ తదితరులు హాజరయ్యారు.

**సంజయ్ రౌత్, బీజేపీ నేతల డుమ్మా**

అధికార శివసేన ఎంపీ సంజయ్ రౌత్‌తో పాటు బీజేపీ నేతలు మంత్రివర్గ విస్తరణకు గైర్హాజరయ్యారు. తన సోదరుడు సునిల్ రౌత్‌కు క్యాబినెట్‌లో చోటు దక్కనందు వల్లే విస్తరణకు సంజయ్ రౌత్ హాజరు కాలేదని తెలుస్తున్నది. బీజేపీ నేతలు స్పందిస్తూ మహారాష్ట్ర రైతుల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చనందున ఈ క్యాబినెట్ విస్తరణకు హాజరు కానవసరం లేదన్నారు.

## డిప్యూటీ సీఎంగా అజిత్ నాలుగోసారి

మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా అజిత్ పవార్ ప్రమాణం చేయడం ఇది నాలుగోసారి. నెల రోజుల్లో ఇది రెండోసారి. ఎన్సీపీకి వ్యతిరేకంగా నవంబర్ 23న తిరుగుబాటు చేసి.. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ క్యాబినెట్‌లో డిప్యూటీ సీఎంగా అజిత్ ప్రమాణం చేశారు. కానీ మూడు రోజులకే నవంబర్ 26న ఫడ్నవీస్ ప్రభుత్వం పతనమైన సంగతి తెలిసిందే. ఇంతకుముందు 1999-2014 మధ్య కాంగ్రెస్-ఎన్సీపీ ప్రభుత్వంలో రెండుసార్లు అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా పని చేశారు. తొలిసారి 1991లో సుధాకర్‌రావు నాయక్ క్యాబినెట్‌లో మంత్రిగా సేవలందించారు.

## ఇద్దరితో మళ్లీ ప్రమాణం

ఇద్దరు కాంగ్రెస్ నేతలు కేసీ పడ్వీ, వర్ష గైక్వాడ్‌లతో గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ రెండోసారి ప్రమాణం చేయించారు. ప్రమాణ పత్రానికి విరుద్ధంగా వారు ప్రమాణం చేశారు. ఓటర్లకు ధన్యవాదాలు చెప్పినందుకు పడ్వీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా ప్రమాణం చేసిన గైక్వాడ్‌తో రెండోసారి ప్రమాణం చేయించారు. పడ్వీ రెండోసారి ప్రమాణం చేశాక గవర్నర్‌కు క్షమాపణ చెప్పారు.

# 2020లో లక్ష టన్నుల ఉల్లి నిల్వలు

కొరత నివారణకు కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** అకాల వర్షాలతో పంటలు దెబ్బ తినడం వల్ల ఏర్పడిన ఉల్లిగడ్డల కొరత పునరావృతం కాకుండా చూడాలని కేంద్రం నిర్ణయించింది. వచ్చే ఏడాది అవసరాలకు ముందస్తుగా లక్ష టన్నుల ఉల్లిగడ్డలను నిల్వచేయాలని హోంమంత్రి అమిత్‌షా సారథ్యంలోని మంత్రుల బృందం (జీవోఎం) నిర్ణయించిందని ఓ సీనియర్ అధికారి సోమవారం తెలిపారు. కొరత నివారణకు ఈ ఏడాది 56 వేల టన్నుల ఉల్లిగడ్డలను ముందస్తు నిల్వలు చేసినా ప్రజల అవసరాలు తీరలేదు. ఫలితంగా దేశంలోని అత్యధిక నగరాల్లో కిలో ఉల్లిగడ్డ రూ. 100పైనే పలుకుతున్నది. దీంతో ప్రభుత్వరంగ ఎంఎంటీసీ ఆధ్వర్యంలో విదేశాల నుంచి ఉల్లిగడ్డలను దిగుమతి చేయాలని నిర్ణయించింది. నాఫెడ్ ఆధ్వర్యంలో ఈ ఉల్లి నిల్వలను



కొనసాగిస్తారు. యాసంగి సీజన్‌లో అంటే మార్చి- జూలై మధ్య వచ్చే పంటను నేరుగా రైతు నుంచి కొనుగోలు చేయాలని కేంద్రం నిర్ణయించిందని ఆ అధికారి తెలిపారు. ఈ ఏడాది కురిసిన అకాల వర్షాల వల్ల ప్రత్యేకించి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఉల్లిగడ్డల దిగుబడి 26 శాతం తగ్గడంతో వాటి ధరలు వేగంగా పెరిగాయి. ధరల నియంత్రణకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. విదేశాలకు ఉల్లిగడ్డల ఎగుమతిని నిషేధించడంతోపాటు వ్యాపారుల వద్ద నిల్వల పరిమితిని తగ్గించింది. ముందస్తు నిల్వలు, విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఉల్లిగడ్డలను సబ్సిడీ రేట్లపై మార్కెట్లోకి విడుదల చేసింది. టర్కీ, ఆఫ్ఘనిస్థాన్, ఈజిప్ట్ దేశాల నుంచి ఎంఎంటీసీ 45 వేల టన్నుల ఉల్లిగడ్డల దిగుమతికి ఆర్డర్లు ఇచ్చింది.

# గోదావరితో ప్రతి ఎకరాకు సాగునీరు

- సీతారామ ప్రాజెక్టు జిల్లాకు వరప్రదాయిని
- దుమ్ముగూడెం బరాజ్‌తో 40 టీఎంసీల నీటి నిల్వ
- రవాణాశాఖ మంత్రి పువ్వాడ


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజీ కొత్తూరులో సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మంత్రి అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎంపీ ఎం.కవిత తదితరులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** రాబోయే రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లాలోని సుమారు 9 లక్షల ఎకరాల ఆయకట్టులో ప్రతీ ఎకరాన్ని గోదావరి జలాలతో తడుపుతామని రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. మొదట పినపాక నియోజకవర్గంలోని సింగిరెడ్డిపల్లి గ్రామంలో గోదావరిపై రూ.19.05 కోట్లతో సుమారు 2054 ఎకరాలకు సాగునీరు అందించే సింగిరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం అశ్వాపురం మండలంలోని భీమునిగుండం కొత్తూరు (బీజీ కొత్తూరు) వద్ద నిర్మిస్తున్న సీతారామా ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్ నిర్మాణ పనులను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి పరిశీలించారు. భద్రాచలంకు తొలిసారిగా వచ్చిన మంత్రికి టీఆర్ఎస్ శ్రేణులు భారీ గజమాలను వేశారు. భద్రాచలం బస్టాండ్ సెంటర్ నుంచి ఓపెన్ టాప్ జీపులో భారీ ర్యాలీ నడుమ బాణసంచా కాల్చి అపూర్వస్వాగతం పలికారు. అనంతరం జరిగిన అభినందన సభలో మంత్రి మాట్లాడుతూ... కాళేశ్వరం నీళ్ల ద్వారా ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసిన సీఎం కేసీఆర్ అదే ఒరవడితో ముందుకు సాగుతూ సీతారామా ప్రాజెక్టును శరవేగంగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. సీతారామా ప్రాజెక్టుతో ఎగువ ప్రాంతాలైన పినపాక నియోజకవర్గానికి నీళ్లు వచ్చే పరిస్థితి లేనందున గోదావరిపై అనేక ఎత్తిపోతల పథకాలకు విప్ రేగా కాంతారావు ప్రతిపాదనలు పంపించారని, వాటి మంజూరుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పినపాక నియోజకవర్గం వైవిధ్యమైందని, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్), సింగరేణి, దుమ్ముగూడెం బరాజ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ నియోజకవర్గంలో జరుగుతున్నాయన్నారు. దుమ్ముగూడెం బరాజ్ నిర్మాణానికి ఇటీవల క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని, సుమారు రూ.4200 కోట్లతో సుమారు 40 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చన్నారు. ఆ నీటిని సీతారామా ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతీ ఎకరాకు తీసుకుపోనున్నట్లు ఆయన వెల్లడించారు. సీఎం కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడని, రైతును ఆర్థికంగా పరిపుష్టి చేసేందుకు రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రూ.300 కోట్లతో ఏజెన్సీ ప్రాంతాలకు త్రీ ఫేస్ కరెంటు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానన్నారు. అనంతరం భద్రాద్రిలో శ్రీసీతారామ చంద్రస్వామిని దర్శించుకున్న మంత్రి పువ్వాడ ముక్కోటి ఏకాదశి సందర్భంగా జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ముక్కోటి ఏకాదశి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, టీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి తెల్లం వెంకట్రావ్, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20 నుంచి ఏపీ ఎంసెట్

- 27న ఐసెట్, 30న ఈసెట్
- ఏపీ సెట్స్ షెడ్యూల్ విడుదల

**అమరావతి:** ఏపీలో వృత్తివిద్యాకోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్షల (ఏపీ సెట్స్) షెడ్యూల్‌ను విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ సోమవారం తాడేపల్లిలో విడుదలచేశారు. ఏప్రిల్ 20 నుంచి 24 వరకు ఎంసెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ప్రవేశపరీక్షలను నిర్వహించనున్నారు. ఏప్రిల్ 27న ఐసెట్, 30న ఈసెట్, మే 2,3,4 తేదీల్లో పీజీ ఈసెట్, మే 8న లాసెట్, 9న ఎడ్‌సెట్ నిర్వహించనున్నారు. ఏపీబీ ఆర్కిటెక్చర్ కోర్సుల కోసం నేరుగా అడ్మిషన్లు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లుచేశామని మంత్రి వెల్లడించారు.


వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ వీసీ అశోక్‌కుమార్

# అంతఃప్రజ్ఞ వెబ్ పోర్టల్ ఆవిష్కరణ

**బాసర:** బాసర ట్రిపుల్ ఐటీలో ఏటా నిర్వహించే టెక్ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించే అంతఃప్రజ్ఞ కార్యక్రమం ఈ ఏడాది జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో నిర్వహించనున్నట్టు వీసీ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వెబ్ పోర్టల్‌తోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్లను సోమవారం వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రిపుల్‌ఐటీ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల్లో చాలా ప్రతిభ ఉందన్నారు. వారిలో ఉన్న సృజనాత్మకతమైన ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు బాసర నిలయంగా మారుతుందన్నారు. విజ్ఞానంతోపాటు వినోదాన్ని అందించే కార్యక్రమాలు సైతం నిర్వహిస్తామని వెల్లడించారు. చదువుతో పాటు కళలను ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలను ప్రదర్శించడానికి విద్యార్థులు సన్నద్ధమయ్యారని తెలిపారు.


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బీటీపీఎస్-3లో బాయిలర్ లైటప్‌ను ప్రారంభిస్తున్న టీఎస్ జెన్కో డైరెక్టర్ (ప్రాజెక్టు) సచ్చితానందం

## భద్రాద్రి విద్యుత్ కేంద్రం యూనిట్-3లో

# లైటప్ విజయవంతం

**మణుగూరు, నమస్తే తెలంగాణ:** జనవరి నుంచి భద్రాద్రి కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)లో రెండు యూనిట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీఎస్ జెన్కో డైరెక్టర్ (ప్రాజెక్టు) సచ్చితానందం పేర్కొన్నారు. సోమవారం బీటీపీఎస్ పరిధిలోని యూనిట్-3లో లైటప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. యూనిట్-3లో నిర్వహించిన బాయిలర్ లైటప్ విజయవంతమైందని, మార్చిలో 3వ యూనిట్, జూన్‌లోపు 4వ యూనిట్ పూర్తి చేస్తామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం పనులు వేగవంతంగా నడుస్తున్నాయన్నారు. టీఎస్ జెన్కో అండ్ ట్రాన్స్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు ఆదేశానుసారం పనులు పూర్తి చేస్తామన్నారు. ఆయన వెంట బీటీపీఎస్ సీఈ పిల్లి బాలరాజు, సీఈ (టీపీసీ)పీవీ శ్రీనివాస్, ఎస్ఈ(టీపీసీ) వై రాజేంద్రప్రసాద్, బీహెచ్ఈఎల్ జనరల్ మేనేజర్ అగర్వాల్, జెన్కో ఎస్ఈలు కే మహేందర్‌రావు, వై నాగేశ్వరరావు, జీ వీరేశం, డీఈలు రవీందర్, శ్రీనివాస్, శ్రీధర్, బీహెచ్ఈఎల్ అధికారులు వినయ్ కుయికర్, రంజిత్‌పాల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యావిధానంపై సర్వే

- 'సెస్' అధికారులతో త్వరలో ఒప్పందం
- ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్, అంతర్జాతీయ స్కూళ్ల పనితీరు పరిశీలన
- ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో మెరుగైన పాఠశాల విద్యా విధానం అమలు చేయడం కోసం సమగ్ర సర్వే చేయడానికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, గురుకుల, పాక్షిక గురుకుల విద్యాలయాల్లో ఎలాంటి విధానం కొనసాగుతున్నది.. ఇంటర్నేషనల్ బోర్డు, ఐసీఎస్సీ, సీబీఎస్ఈ, కేంబ్రిడ్జి వంటి వాటి సిలబస్‌తో కొనసాగుతున్న స్కూళ్ల విద్యావిధానంపై సర్వే ద్వారా అధ్యయనం చేస్తామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి తెలిపారు. పాఠశాలల విధానంలో ఉన్న లోపాలు ఏమిటి? ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగే గురుకుల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లలో ఎందుకు మంచి ఫలితాలు వస్తున్నాయి? సెమి గురుకుల విద్యాలయాల్లోనూ మెరుగైన ఫలితాలు ఎలా సాధిస్తున్నారనే విషయాలను ఈ సర్వే ద్వారా తెలుసుకోనున్నారు. అధిక ఫీజులు చెల్లించి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు ఎందుకు చేర్పిస్తున్నారు? సంపన్న వర్గాలు ఇంటర్నేషనల్ స్కూళ్లలో ఎందుకు చేరుస్తున్నారు? పేదలు సైతం ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లకు ఎందుకు ప్రాధాన్యం ఇన్నారని తెలుసుకోనున్నట్టు పాపిరెడ్డి తెలిపారు. గ్రామీణప్రాంత విద్యార్థులు 20 కిలోమీటర్లు బస్సులో వెళ్లి ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్నారు. అదే ప్రభుత్వ పాఠశాలకు నాలుగు కిలోమీటర్లు వెళ్లడానికి ఎందుకు శ్రద్ధ వహించడం లేదన్నది తేల్చే క్రమంలో అన్నిరకాల పాఠశాలలపై సమగ్ర సర్వే నిర్వహించే అంశంపై సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన చెప్పారు. త్వరలో సర్వేకు అవగాహన ఒప్పందం చేసుకుంటామని, అందుకు మార్గదర్శకాలు రూపొందించడానికి నిపుణుల కమిటీని నియమిస్తామని చెప్పారు. ఈ సర్వే గతంలోవాటికన్నా భిన్నంగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు.



రితేష్ రానా, చెర్రి, శ్రీసింహా, ప్రభాస్, కాలభైరవ, రవిశంకర్ తదితరులు

ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్ కీరవాణి తనయుడు శ్రీసింహా కథానాయకుడిగా, మరో తనయుడు కాలభైరవ సంగీత దర్శకుడిగా పరిచయమైన చిత్రం 'మత్తు వదలరా'. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల అభినందనలతో విజయపథంలో పయనిస్తోంది. కాగా ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా వీక్షించిన కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని అభినందించారు. షూటింగ్‌తో ఎంతో బిజీగా వున్నప్పటికి సినిమాపై వున్న ఆసక్తితో ఈ చిత్రాన్ని చూసిన ప్రభాస్ చిత్ర యూనిట్ అందరికి తన శుభాకాంక్షలు అందజేశాడు.

# నా కలనే రవేరింది!



సుడిగాలి సుధీర్

'వెండితెర మీద రెండు గంటల పాటు కనిపించే పాత్ర చేస్తాననిక లలో కూడా ఊహించలేదు. అది ఈ సిని మాతోనె రవేరింది'అ న్నారుసు డిగాలి సుధీర్. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'సాఫ్ట్‌వేర్ సుధీర్'. రాజశేఖర్‌రెడ్డిపులిచ ర్ల దర్శకుడు. ధన్య బాలకృష్ణ కథానాయిక. ఇటీవలే ఈ చిత్రం ప్రేక్షకులముందుకొచ్చింది. సోమవారం ఏర్పాటుచే సినసకె్సస్‌మీట్‌లోసు డిగాలి సుధీర్ మాట్లాడుతూ ' సినిమాకు అంతటా పాజిటివ్‌టా క్‌వినిపి స్తున్నది. ఈ చిత్రం ద్వారా నా కల నిజమైంది. ఆదరిస్తున్న వారందరికిజీ వితాంతం రుణపడిఉ ంటాను' అన్నారు.

# సందేశంతో 'రాజా నరసింహా'



సాధుశేఖర్

మమ్ముట్టి కథానాయకుడిగా నటించిన మల యాళ చిత్రం 'మధుర రాజా' తెలుగులో 'రాజా నరసింహా'గా అనువాదమవుతున్నది. వైశాక్ దర్శకుడు. జగపతిబాబు ప్రతినాయకుడిగా నటించారు. నిర్మాత సాధుశేఖర్ తెలుగు ప్రేక్షకు లకు అందిస్తున్నారు. జనవరి 1న ప్రేక్షకులముం దుకురానుంది. నిర్మాత సాధుశేఖర్ చిత్ర మాట్లాడుతూ 'ఎన్నో విజయవంతమైన సిని మాల్ని పంపిణీ చేశాం. నిర్మాతగా తొలి ప్రయ త్నంగా 'రాజ నరసింహా' చిత్రాన్ని అందిస్తున్నాం. ఓ అటవీ ప్రాంతంలో కల్తీ సారా వ్యాపారంతో అమాయకుల్ని మోసం చేస్తున్న ఓ వ్యక్తికి ఆ ప్రాంతానికి అండగా నిలిచే రాజా ఎలా బుద్ధి చెప్పాడన్నదే సినిమా ఇతి వృత్తం. యాక్షన్ ప్రధానంగా సాగే సందేశాత్మక చిత్రమిది' అన్నారు.











